మ్యాజిక్ గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

5-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 304 పేజీలు: 10+4 వెల: 6.50



గురువారం సాయంత్రం ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం పలికిన ప్రధాని మోడీ

# ఢిల్లీలో పుతిన్

- రష్యా అధ్యక్షునికి పాలం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ
- సాదర ఆలింగనంతో తన గౌరవాన్ని ప్రకటించిన ప్రధాని
- ప్రత్యేక వాహనంలో కలిసి ప్రయాణించిన ఇద్దరు అధినేతలు
- రాత్రి పుతిన్‌కు అపూర్వరీతిలో విందు ఇచ్చిన మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ఏడుదశాబ్దాలుగా రెండుదేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య, రక్షణ సంబంధాలు ధృఢంగా ఉన్న క్రమంలో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. గురువారం సాయంత్రం 6.35 గంటలకు పుతిన్ ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ ఎదురేగి ఎయిర్‌పోర్టులో పుతిన్‌ను ఆలింగనం చేసుకుని ప్రత్యేక వాహనం వద్దకు తోడ్కొని వచ్చారు. అనంతరం ఇరువురు అగ్రనేతలు ఒకే కారులో అక్కడినుంచి బయలుదేరారు. ప్రధాని సొంతకారులోనే పుతిన్ రావడం ఆశ్చర్యంకలిగించింది. గత ఏడాది జులైలో ప్రధానిమోడీ రష్యా పర్యటన సందర్భంగా పుతిన్ చూపిన గౌరవాభిమానాలకు ధీటుగా భారత్‌లో మోడీ పుతిన్‌కు సాదర స్వాగతం పలికారు. రాత్రి ప్రధానిమోడీ రష్యా అధ్యక్షుడికి ప్రైవేటు విందును ఏర్పాటుచేసారు. శుక్రవారం రాష్ట్రపతి >>2

ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో
## నేడు పుతిన్, మోడీ చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** 2 రోజుల పర్యటన కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలోని పాలం ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ ఘన స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు శుక్రవారం భారత్ రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో పాల్గొంటారు. ఈ సమావేశానికి హైదరాబాద్ హౌస్ వేదిక కానున్నది. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఈ భవనంలో ప్రపంచ నేతలు, రాయబారులు సమావేశవుతుంటారు. ఈ భవనం ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన హైదరాబాద్ చివరినవాబ్ మీర్‌ఉస్మాన్ అలీఖాన్‌కు చెందింది. ఈ భవనాన్ని నిజాం రాజు ఎంతో ఇష్టంగా కట్టించుకున్నారు. చరిత్రలోకి >>2

# 6 కంపెనీలకు ఎస్ఐపిబి ఆమోదం

**విశాఖ పరిధిలో రూ. 1.69 లక్షల కోట్లు, అమరావతిలో రూ. 87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ. 73వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలు**

**సిఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు**


గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎస్ఐపిబి సమావేశం దృశ్యం

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించే దిశలో రాయితీలు ప్రోత్సాహకలు అధికంగా ఇవ్వాలని సిఎం చంద్రబాబు తెలిపారు. జాతీయ,అంతర్జాతీయంగా అత్యంత భారీగా పెట్టుబడుకు అనుకూల రాష్ట్రం ఎపి అన్నారు. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సిఐఐ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 50 శాతానికిపైగా ఆమోద ప్రక్రియలోకివచ్చాయని, 45 రోజుల్లోగా వీటికి శంకుస్థాపన జరిగేలా చూడాలని సిఎం చంద్రబాబు అధికారులనుఆదేశించారు. సిఎం అధ్యక్షతన గురువారం సచివాలయంలో >>2

## అమరావతికి త్వరలోనే అధికారిక గుర్తింపు

**చట్ట సవరణకు చకచకా అడుగులు**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఇక అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు అఫీషియల్ రాజధాని కానున్నది. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాజధాని ఉండాలని అమరావతికి శంఖుస్థాపన చేశారు. ప్రపంచ స్థాయి రాజధానిగా చేయాలని.. అమరావతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ అధికారికంగా ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అని ఎపి పునర్వవస్థీకరణ చట్టంలోలేదు. ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణచట్టంలో సవరణచేయడానికి ఇప్పటికే కేంద్రం న్యాయ శాఖ అమోదం >>2

**అఖండ-2 వాయిదా** 2లో


గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి చెరువుల్లా మారిన రోడ్లు, నీటమునిగిన వాహనాలు

# నెల్లూరు జిల్లాలో కుండపోత

**జలదిగ్బంధంలో నగరం**

**దిత్వా ప్రభావంతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**

**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** గురువారం ఉదయం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు వచ్చి ఉరుములు మెరుపులతో భారీ నుంచి అతి భారీ వర్షం పడింది. దీంతో ఎటుచూసినా నగరం మొత్తం జలమయం అయిపోయింది. ఇప్పటికే 2 రోజులు నుండి కురుస్తున్న వర్షాలకే లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవ్వగా గురువారం ఉదయం పడిన వర్షానికి వాగులు మొత్తం పొంగిపోయాయి. ప్రాణనష్టంలేకుండా ఉండేందుకు ప్రజలకు >>2





గురువారం రాత్రి ప్రధాని మోడీ తన అధికార నివాసంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయిన దృశ్యం

# నేడు పుతిన్, మోడీ చర్చలు

>> వెళ్లే.. బ్రిటీష్ పాలకులు తమ రాజధానిని కోల్‌కతా నుంచి ఢిల్లీకి తరలించారు.ఆ సమయంలో పలువురు రాజులు తమకు కొత్త రాజధానిలో భవనాలు ఉండాలని భావించారు. ఇందు కోసం అలీఖాన్ ప్రస్తుత రాష్ట్రపతి భవన్ పక్క ఉన్న ప్రిన్సెస్ పార్క్ ప్రాంతంలో స్థలం కావాలని బ్రిటీష్ పాలకులను కోరారు. అయితే, ఈ అభ్యర్థనను అంగీకరించిన బ్రిటీష్ ప్రభుత్వం.. కింగ్స్ వే (రాజపథ్) చివరలో కింగ్ జార్జ్ వి విగ్రహం చుట్టూ హైదరాబాద్, బరోడా, పాటియాలా, జైపూర్, బికనీర్ పాలకులకు భూమిని కేటాయించింది.

నిజాం రాజు, బరోడా రాజు తమ ప్యాలెస్‌ల నిర్మాణ బాధ్యతలను అప్పటి ప్రఖ్యాత ఆర్కిటెక్ట్‌గా పేరుపొందిన ఎడ్విన్ లుటియెన్స్‌కు అప్పగించారు. దాంతో ఆయన 8.2 ఎకరాల స్థలంలో హైదరాబాద్ హౌస్‌ను సీతాకోకచిలుక ఆకృతిలో నిర్మించారు. రెక్కలు పక్క రోడ్లతో కలిసిపోయేలా తీర్చిదిద్దారు. ఈ భవనం దేశ రాజధాని నగరంలో అత్యంత గొప్ప కట్టడాల్లో ఒకటిగా నిలిచింది. 1920లోనే సుమారు 2లక్షల పౌండ్ల వ్యయంతో నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం విలువ రూ.170 కోట్లు. ఈ భవనంలో తన వైభవానికి తగ్గకుండా నిజాం నవాబు కట్టించారు.

ఈ భవనంలో 36 గదులు, ఆరు టైల్డ్ బాత్‌రూంలు, ప్రాంగణాలు, తోరణాలు, అద్భుతమైన మెట్ల మార్గాలు, ఫౌంటెన్స్‌తో లుటియెన్స్ నిర్మించారు.ఈ భవనంలో వైస్రాయ్ హౌస్ నుంచి కేవలం మధ్యలో ఒక గోపురం డిజైన్‌ను తీసుకున్నారు. ఈ ప్యాలెస్‌లో మహిళల కోసం ప్రత్యేక గదులతో కూడిన ఒక అంతఃపురం సైతం ఉండేది. 1947లో భారత్‌కు స్వాతంత్య్రం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం 1948లో భారత్‌లో విలీనమైంది. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం నవాబు ఎంతో ఇష్టంగా కట్టించుకున్న ఈ భవనం ప్రభుత్వ స్వాధీనం చేసుకుంది.

1974లో విదేశాంగ శాఖ స్వాధీనం చేసుకొని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అశోక్ రోడ్‌లో ఉన్న ఈ భవనం ఆ తర్వాత ప్రధానమంత్రి అతిథి గృహంగా మారగా.. ఈ భవనం అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, యూకే ప్రధాని గోర్డాన్ బ్రౌన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. తాజాగా ఈ హైదరాబాద్ హౌస్ మరోసారి విశేషంగా మారింది. రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య శుక్రవారం చర్చలు జరుగనున్నాయి.

# ఢిల్లీలో పుతిన్

>> ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలుసుకున్న తర్వాత సదస్సు ప్రారంభం అవుతుంది. భారత్ నిర్వహించే అత్యున్నతస్థాయి సదస్సులు ద్వైపాక్షిక భేటీలకు వేదికగా ఉన్న హైదరాబాద్ హౌస్‌లోనే పుతిన్, మోడీల భేటీజరుగుతున్నది. ఉదయాన్నే రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించిన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక భేటీ జరుగుతుంది. 27 గంటలపాటు కొనసాగే పుతిన్ పర్యటనకు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లుచేసిన సంగతి తెలిసిందే. సదస్సు నుంచే రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ ఛానల్ రష్యా ప్రభుత్వ టివి ఆర్‌టీవీ భారత ప్రసారాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. సదస్సు, ఇతర ముఖ్య కార్యక్రమాల తర్వాత పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో పుతిన్ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు పుతిన్ హాజరవుతారు. పుతిన్ సుదీర్ఘకాలం తర్వాత రావడంతో ఆయన వెంట అతిపెద్ద బిజినెస్ ట్రైబ్యూన్ గ్రూప్‌ను కూడా తీసుకొచ్చారు. రష్యాతో జరుగుతున్న వాణిజ్యంలో గత కొంతకాలంగా ఉన్న లోటు భర్తీ అయ్యేందుకు ప్రస్తుత పుతిన్ పర్యటన ఎంతోదోహదపడుతుందని ఆర్థిక నిపుణులు చెపుతున్నారు. రక్షణ, ఇంధన, వాణిజ్యరంగాల్లోనే ఉన్న కీలక సమస్యలు, సవాళ్లపై ఈ భేటీలో చర్చిస్తారు. అలాగే లెక్కకు మించిన సంఖ్యలో ఎంఒయులు కూడా జరుగుతాయని అంచనా. షిప్పింగ్ రంగంలోనే ఒప్పందాలు అత్యధికంగా ఉంటాయని తెలుస్తోంది. పుతిన్‌వెంట వచ్చిన రక్షణమంత్రి ఆండ్రీ బెలూసోవ్ భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌యుద్ధం కారణంగా రష్యాతో జరిగిన ఎస్-400 డీల్‌లో సరఫరా జాప్యం కావడంపై చర్చలు జరుపుతారు. ఐదు వందల కోట్ల డాలర్ల డీల్‌ను 2018లోనే సంతకంచేసారు. ఆపరేషన్ సింధూర్‌లో ఈ ఆయుధాలే కీలకపాత్రపోషించాయి. భారత్‌కు తమ దేశం ఎస్‌యు-57 ఐదోతరం యుద్ధవిమానాలు సరఫరాకు ఒప్పందం జరుగుతుందని క్రెమ్లిన్‌ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. పాశ్చాత్యదేశాల యుద్ధవిమానాలకు ధీటుగా వీటిని రూపొందించారు. రాఫెల్, ఎఫ్-21, ఎఫ్/ఎ-18, యూరోఫైటర్ టైఫూన్ వంటి వాటికంటే శక్తివంతంగా రూపొందించారు. అలాగే అమెరికా ఆంక్షల కారణంగా రష్యా ముడిచమురు కొనుగోళ్లు తగ్గడంపైనా భేటీలో చర్చకు వస్తుందని అంచనా. అమెరికా తన ఆంక్షలతో రష్యా ముడిచమురు కొనుగోలుచేసినందుకు 50శాతం అదనపు సుంకాలు విధించిన క్రమంలో అప్పుడు పుతిన్ పర్యటన అత్యంత విజయవంతంగా ఈవర్గాల ప్రస్థావనకు వస్తుందని విదేశాంగనిపుణులు చెపుతున్నారు. ఢిల్లీపోలీసులు పుతిన్ పర్యటన సందర్భంగా ఐదువేల మందితోబందోబస్తు ఏర్పాటుచేసారు. సెంట్రల్,న్యూఢిల్లీ జిల్లాల్లో మోహరించారు. ఐదు అంచెల భద్రతా వ్యవస్థను స్వాట్ టీమ్స్, యాంటి టెర్రర్ స్క్వాడ్‌త, స్నిఫర్స్, క్విక్ రియాక్షన్ టీమ్‌లు, యాంటీడ్రోన్ మెకానిజమ్, హైడెఫినిషన్ సిసిటివి గ్రిడ్‌లు, టెక్నికల్ సర్విలెన్స్ వ్యవస్థలతో మొత్తం పుతిన్ పర్యటనలో ఎలాంటి చిన్న సంఘటన కూడా జరగకుండా ఏర్పాట్లుచేసారు.

## ముందే పోలవరం సిద్ధం: మంత్రి నిమ్మల

**ఏలూరు/పోలవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును ముందుగా నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ 1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ 2 లో డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు, గడువు ఆధారంగా జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ డయాఫ్రంవాల్ నేటికి 950 మీటర్లు నిర్మాణం జరిగి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 20142019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని నేటికి పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.



గురువారం నెల్లూరులో కురిసిన భారీ వర్షానికి నీటమునిగిన కాలనీలు

# నెల్లూరు జిల్లాలో కుండపోత

>> ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న అధికారులు ఇప్పటికే కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉన్నారు. గత రెండు రోజులు నుండి ఎడతెరపి లేకుండా నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేటు, రామలింగాపురం, మాగుంట లేఔట్ నందు నిలిచిన వర్షపు నీరును ఎప్పటికీ అప్పుడు యుద్ధప్రాతిపదికన మోటార్ల సహాయంతో వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించి వాహన చోదకులకు, ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో నెల్లూరు, జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు నగరం, గ్రామీణంలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం పడుతోంది. దీంతో నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలోని వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో చెరువులు నిండి జాతీయ రహదారిపైకి వరద ప్రవాహం చేరింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నెల్లూరులోని పేరారెడ్డిపల్లి, బీసీ కాలనీల్లోని ఇళ్లలోకి వరద చేరింది. దీంతో వాళ్లని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. ఇలాగే మరో రెండు రోజులు వర్షం పడితే జిల్లాకు తీవ్ర నష్టం చేకూరే అవకాశం ఉంది. ఇప్పటికే అధికారులు అప్రమత్తం అవ్వడంతో నెల్లూరులో కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు జిల్లా అధికార బృందంతో పర్యటిస్తూ ఎక్కడ నీళ్లు నిల్వ ఉండకుండా వెంటనే చర్యలు తీసుకుంటున్నారు.

# అధికారిక గుర్తింపు

>> తెలిపింది. ఈ సవరణ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమా వేశంలో ఆమోదం పొంది.. ఈ నెల లోనే పార్లమెంటు శీతకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. పార్లమెంటు ఆమోదం పొందిన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. కాగా దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురావడానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అధికారికంగా చట్టబద్ధత కల్పించేందుకు ఎపి పునర్విభజన చట్టం2014లోని సెక్షన్ 5(2)ను సవరించాలి. ఈ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. న్యాయ శాఖ ఆమోదం పొంది.. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి బిల్లు సిద్ధంగా ఉంది. కాగా, 2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం రాజధానుల బిల్లు తీసుకొచ్చింది. అయితే దీన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసి.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక, ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. ఈ విషయమై సిఎం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీతో పలుమార్లు చర్చించారు. దీంతో అమరావతి చట్టబద్ధత ప్రక్రియలో వేగం పుంజుకుంది. కాగా, ఎపిలో ప్రభుత్వం మారితే రాజధాని అమరావతి ఉంటుందా లేదా అమరావతి రైతులను ఇన్ని రోజులు వెంటాడింది. రాష్ట్ర ప్రజల్లో కూడా ఇదే సందేహం ఉంది. ఎట్టకేలకు రాజధాని చట్టబద్ధతకు అడుగులు పడుతున్న వేళ అమరావతి రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ఇటీవల సిఎం చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది.

# అత్యంత విలక్షణంగా రాజధాని భవన నిర్మాణాలు

## రాజధానిలో గవర్నర్ నివాసం లోక్ భవన్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం

**విజయవాడ డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని ఓ క్రియేటివ్ సిటీగా తీర్చిదిద్దనున్నట్టు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించే ప్రతీ భవనం విలక్షణంగా ఉండాలని ఆయన సూచించారు. నిర్మించే ప్రతీ భవనం ప్రస్ఫుటంగా కన్పించే విధంగా, పచ్చదనంతో అలరారేలా నిర్మించాలని పేర్కొన్నారు. రాజధాని నగరంలో భవనాల డిజైన్ల కోసమే గతంలో విస్తృతంగా అధ్యయనం నిర్వహించామని సిఎం స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 55వ సీఆర్డీఏ అథారిటీ సమావేశమైంది. సీఆర్డీఏ, ఎడిసి ప్రతిపాదించిన కొన్ని అంశాలకు ఆమోదాన్ని తెలియచేసింది. అమరావతిలోని గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో గవర్నర్ నివాస సముదాయం లోక్‌భవన్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. రూ.169 కోట్ల వ్యయంతో లోక్ భవన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రూ. 165 కోట్ల వ్యయంతో ఎపి జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అలాగే 2024-25 వార్షిక గణాంకాల నివేదికలకు ఆమోదంతెలిపింది. అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు నాబార్డునుంచి రూ.7,380 కోట్ల రుణాన్ని తీసుకునేందుకు సిఎం అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ అంగీకారాన్ని తెలిపింది. ఇ3 సీడ్ యాక్సెస్ రహదారిని ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారితో అనుసంధానించేందుకు రూ.532 కోట్లతో టెండర్లను పిలిచేందుకు కూడా అథారిటి ఆమోదాన్ని తెలియచేసింది.

**తెలుగు ప్రజల ప్రాజెక్టుగా ఎన్టీఆర్ విగ్రహం..**

రెండో విడత భూసమీకరణకు సంబంధించిన నోటిఫికేషన్, ఎల్పీఎస్ ప్రణాళికలకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుతం రాజధాని పరిధిలో చేపట్టిన నిర్మాణాల్లో 85 పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వ భవనాలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అఖిల భారత సర్వీసు అధికారులు, జడ్జిలు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలతో పాటు రహదారులు, విద్యుత్, నీటి సరఫరా, ఎల్పీఎస్ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన లాంటి వేర్వేరు పనులు వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యతపై ఎక్కడా రాజీ వద్దని తేల్చిచెప్పారు.

# అఖండ 2 విడుదల వాయిదా: ప్రకటించిన నిర్మాణ సంస్థ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 వాయిదా పడింది. ఈ సినిమా విడుదలపై కొన్ని గంటలుగా సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం సమస్యల్లో చిక్కుకున్నట్లు సమాచారం. గురువారం రాత్రి ప్లాన్ చేసిన ప్రీమియర్ షోలను చిత్ర బృందం రద్దు చేయడంతో బాలయ్య అభిమానులు భారీ షాక్‌కు గురయ్యారు. ఈ చిత్రం విడుదలను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. కాగా, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఈ సినిమా ప్రీమియర్లతోపాటు టికెట్ ధరల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అఖండ 2 సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జిఎస్‌టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 (జిఎస్‌టీతో కలిపి) ధర పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. డిసెంబరు 4న రాత్రి 8 గంటల షోకు కూడా అనుమతి ఇచ్చింది. ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా (జిఎస్‌టీతో కలిపి) నిర్ణయించారు. అయితే, పెంచిన ధరలు కేవలం మూడు రోజులే అమల్లో ఉంటాయి. కాగా, పెంచిన ధరల ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు వెళ్లనుంది. చిత్ర పరిశ్రమలో సినీ కార్మికుల సంక్షేమం కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. ఫిల్మ్ డెవలమెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) ఇందుకోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచింది. ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఖాతాను లేబర్‌కమిషనర్ పర్యవేక్షించనున్నారు.

# 6 కంపెనీలకు ఎస్ఐపిబి ఆమోదం

>> 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం జరిగింది.ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద 6 కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపిబి) ఆమోదం తెలిపింది. రూ.20,444 కోట్ల విలువైన పెట్టుబడులకు 13వ ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. దీంతో 56,278 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. అలాగే విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలపై సిఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు మాట్లా డుతూ... 'ఎపి ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని చూసే ప్రముఖసంస్థలు పెద్దఎత్తున ఎపికివస్తున్నాయి. కంపెనీలు స్థాపించడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా కంపెనీలకు అవసరమైన నీరు, విద్యుత్, భూమి వంటి సౌకర్యాలను కల్పిస్తున్నాం. వాటి విషయంలో పారదర్శకత పాటిస్తుండడం వల్లనే ప్రాజెక్టులు ఎపికి వస్తున్నాయి. గత పాలకులు సింగపూర్ లాంటి దేశాన్నే ఇబ్బందులు పెట్టారు. ఆ దేశ కంపెనీలను ఇబ్బంది పెట్టారు. అలాంటి పరిస్థితులుంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావు. అంతర్జాతీయ స్థాయిలో చెడ్డ పేరువస్తుంది. మనం ఆ బ్యాడ్ ఇమేజ్ ని చెరిపేస ఎపికి బ్రాండ్‌ఇమేజ్ తీసుకువచ్చాం. అందుకే ఇటీవల మనం నిర్వహించిన పెట్టుబడులసదస్సుకు మంచి స్పందన వచ్చింది" అని సిఎం అభిప్రాయపడ్డారు.

**ప్రభుత్వ యంత్రాంగం కూడా నైపుణ్యాలు పెంచుకోవాలి..**

ఆమోదం పొందిన యూనిట్లు, పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా ఏర్పాటు చేయాల్సిందే. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలి. వివిధ రంగాల్లో ఏపీని అభివృద్ధి చేయాలని చూస్తున్నాం. అలాగే రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం కూడా పూర్తిగా టెక్నాలజీపై గ్రిప్ పెంచుకోవాలి. లేకుంటే మనం వెనుకబడిపోతాం. ఇదే కాకుండా... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని యువతను సిద్ధం చేయాలి. ఈ మేరకు వివిధ రంగాల్లో వారిని నైపుణ్యాలు అందించేలా చూడాలి. లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, గ్రీన్ ఎనర్జీ యూనివర్సిటీ వంటివి ఏర్పాటు చేయాలి. క్వాంటం వ్యాలీకి అడ్వైజరీ బాడీని నియమించండి. మెంటరింగ్, మోనిటరింగ్, వెంచర్ క్యాపిటల్ కోసం ఇది పనిచేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనేది స్టార్టప్‌లకు ఓ మెంటార్ గా వ్యవహరిస్తుంది. క్వాంటం వ్యాలీలో నిర్మించే 6 క్వాంటం టవర్లలో రెండు టవర్లను క్వాంటం అల్గారిథం డెవలప్మెంట్ కోసం... మరో రెండుటవర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెవలప్మెంట్ కోసం కేటాయించండి. పర్యాటక కేంద్రాలకు ప్రచారం కల్పించండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆతిథ్య రంగంలోనూ, పర్యాటక రంగంలోనూ రావాలి. విశాఖ కాపులుప్పాడలో హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ల కోసం 50 ఎకరాలు కేటాయించండి. దీనికి అవసరమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ప్రాజెక్టు స్థాయిని బట్టే ప్రోత్సాహకాలు అందాలి. లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా వర్గీకరించాలి. మనం ఇచ్చే ప్రోత్సాహకాలు ఎస్క్రో ఖాతాకు జమ చేసే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలి."అని సిఎం సూచించారు.

**సావరిన్ ఫండ్ ఏర్పాటు చేద్దాం..**

'ప్రభుత్వ రంగ సంస్థలే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. యూఎఇ, దుబాయ్, సహా మరికొన్ని దేశాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు లక్షల కోట్ల రూపాయలతో సావరిన్ ఫండ్ ఏర్పాటు చేసుకున్నాయి. దీంతో ప్రభుత్వ కంపెనీలతోనే వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఎపి కూడా ఆ స్థాయికి రావాలి. రూ.500 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం సావరిన్ ఫండ్ ఏర్పాటు చేయాలి. లైవ్ స్టాక్ పరిశ్రమ రూ. 8 లక్షల కోట్లకు చేరాలన్నదే మన లక్ష్యం. ఆ దిశగా మార్గదర్శకాలు రూపొందించండి. హార్టికల్చర్ ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా రైల్, రోడ్, ఎయిర్, వాటర్ కనెక్టివిటీ కూడా పెరగాలి."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పరిశీలన తర్వాతే అనుమతులు: మంత్రి నారా లోకేష్..**

ఎస్ఐపిబి సమావేశంసందర్భంగా మంత్రి నారా లోకేష్‌మాట్లాడుతూ... 'పెట్టుబడులుపెట్టే ప్రతి కంపెనీని పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతివ్వాలని మంత్రి చెప్పారు. ఇదే సమయంలో పరిశ్రమ ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని మంత్రి లోకేష్ సూచించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని.. ప్రభుత్వ సమయం, కంపెనీల సమయం వృధా కాకుండా పెట్టుబడులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు టిజి భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, అనగానిసత్యప్రసాద్ హాజరయ్యారు. మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, అచ్చెన్నా యుడు వర్చువల్‌గా హాజరయ్యారు. సిఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

05-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి రా.12.58
రోహిణి ఉ.11.47, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : సా.4.29-5.53
దు.ఉ.8.27-9.22,
2) మ.12.21-1.06
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** పరిస్థితులు అనుకూలించవు. దురభ్యాసాల వైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు వహించండి.క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం:** స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే పరోక్ష లాభంగా పరిణమిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాల పరంగా ఉపయుక్తం లేని బాధ్యతలు పెరుగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**కర్కాటకం :** నిర్మాణాత్మకమైన నిర్ణయాలను అమలు చేయుటకు తగిన వ్యక్తులు కలుస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం:** బరువైన కొన్ని బాధ్యతలను దించుకుంటారు. వెనువెంటనే కాకపోయినా మీ నిజాయితీకి గుర్తింపు వస్తాయి.

**కన్య:** వ్యాపారపరముగా చెప్పుకోదగిన లాభాలు రాకపోయినా నష్టాలు ఉండవు. ఉద్యోగములో స్థానము పదిలము.

**తుల :** ఆర్థిక సర్దుబాటులలో మీ వ్యూహాలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మెరుగ్గా ఉంటాయి. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యములు ప్రతిభ, ఆకస్మికముగా చాలామందికి గుర్తుకు వస్తాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** మంచి అవకాశమును గురించి గతములో చేసిన ప్రయత్నములు ఇప్పుడు అక్కరకు వస్తాయి. వాహన సౌఖ్యం కలదు.

**మకరం:** కోర్టు వ్యవహారములు రాజకీయ వ్యవహారములకు అనుకూలము. దూర ప్రాంతములలో వారికి సాయం చేస్తారు.

**కుంభం:** గృహ నిర్మాణ సంబంధమైన విషయములు స్వల్పమార్పులకు చోటు చేసుకుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మీనం :** కుటుంబములోని వారి ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధఖర్చులు సూచించు చున్నది. వస్తువులు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గ్రామ స్వరాజ్య స్థాపనకు కూటమి ప్రభుత్వం అడుగులు

### సంస్కరణలతో 10 వేల మందికి పదోన్నతులు: డిసిఎం పవన్

**చిత్తూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం రాష్ట్రంలోని ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని డిప్యూటీ సిఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ అన్నారు. చిత్తూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పాల్గొని చిత్తూరులో నిర్మించిన డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయంను ప్రారంభించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో రాష్ట్రానికి సహాయ సహకారాలు అందుతున్నాయని, సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖకు చెందిన డిడిఓ, డిఎల్‌పిఓ, ఏపిడి, డ్వామా ఇతర అధికారులు సేవలు అందించనున్నారన్నారు. జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ విభాగాలను ఏకీకృతం చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిని డిప్యుటీ డైరెక్టర్‌గా మార్చడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటి వింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ విఆర్ కృష్ణతేజ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా జిఓఎంఎస్‌నెం.57, 58లను తీసుకురావడం జరిగిందన్నారు. మండల స్థాయిలో అభివృద్ధి శాఖకు ఎంపిడిఓలు, రెవెన్యూ శాఖకు తహసిల్దారు, పోలీసు శాఖకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు వుంటారన్నారు. వీరికి సంబంధించి రెవెన్యూ, పోలీసు శాఖలకు మాత్రమే డివిజనల్ కార్యాలయాలు వుంటాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఇకపై పంచాయతీరాజ్ శాఖకు సైతం ఒక డివిజనల్ స్థాయి అధికారి వుంటారన్నారు.

# అన్ని వర్గాలను మోసగిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం : జగన్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి పేరిట ఏపీ చంద్రబాబు ప్రభుత్వం అన్ని వర్గాలను దారుణంగా మోసగిస్తుందని వైసిపి అధినేత వైఎస్.జగన్ అన్నారు.రాష్ట్రంలో చంద్రబాబు చేసానని చెబుతున్న అభివృద్ధి ఎక్కడా కన్పించదన్నారు.రాష్ట్రంలో అవాస్తవాలు,వాస్తవాలు ఏలా ఉన్నాయో ప్రజలకు వివరించాల్సి అత్యవశ్యకత ఉందన్నారు. నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది " అని . గురువారం ఉదయం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో' సేవ్ ఆంధ్రా' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో జగన్ మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం గురించి చాలా విషయాలు తెలియాల్సి ఉందన్నారు.

నాణేనికి రెండో వైపు ఎలా ఉందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం మొత్తం దేశం వైపు చూడాలని కోరారు. వైసిపి హయాంలో పండుగలా వ్యవసాయం ఉందని చెప్పారు. 62 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. చంద్రబాబు హయాంలో వ్యవసాయం దండుగగా మారిందన్నారు. మొంథా తుపానును చంద్రబాబు, లోకేష్, పవన్‌లే ఆపినట్లు బిల్డప్ ఇచ్చారని విమర్శించారు. తుపాను తర్వాత కూడా రైతులకు న్యాయం చేయలేదు అని చెప్పారు. నష్టపోయిన రైతులకు పైసా సాయం అందించలేదని, పైగా పంట నష్టాన్ని దారుణంగా తగ్గించారని ఆరోపించారు.

# చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే నలుగురు మృతి

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), డిసెంబరు 4. ప్రభాతవార్త:** గుంటూరు నుంచి ఒంగోలు వెళుతున్న కారు చిలకలూరిపేట బైపాస్ వద్ద ట్రాలీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరణించిన వారిని భౌతికకాయాలను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించి నివాళులర్పించారు .రూరల్ సీఐ సుబ్బనాయుడు ఆధ్వర్యంలో మరణించిన వారి వివరాలు తెలుసుకుంటున్నారు .సంఘటన జరిగిన వెంకటనే సంఘటన స్థలానికి రూరల్ సీఐ సుబ్బరాయుడు రూరల్ ఎస్సై అనిల్ కుమార్ నాదెండ్ల ఎస్సై పుల్లారావు వెళ్లి ట్రాలీ నుంచి కారును బయటకు తీశారు. ఇద్దరు అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నారు. వారిద్దరు చనిపోయిన వారిలో ఉన్నారు.

# కోర్టు అనుమతితో గ్లోబల్ ఆస్పత్రి సీజ్: డిఎస్పీ మహేంద్ర

**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 4 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ దందా కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మదనపల్లె కేంద్రంగా గ్లోబల్ ఆస్పత్రిలో నిర్వహించిన కిడ్నీ రాకెట్ కేసులో ఇప్పటికే అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు, డయాలసిస్ టెక్నీషియన్స్ మెహరాజ్, బాలరంగడు లను, వైజాగ్ కు చెందిన పిల్లి పద్మ, సత్య, సూరిబాబు, కడప కు చెందిన ఓటి అసిస్టంట్లు కొండయ్య, సుమన్ లను పోలీసులు అరెస్ట్ చేశారు.

కిడ్నీ రాకెట్ దందాకు కేంద్రం గా నిలిచిన గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేసేందుకు పోలీసులు కోర్టు అనుమతి కోరారు. కోర్టు నుంచి అనుమతి రావడంతో గురువారం డిఎస్పీ మహేంద్ర, సీఐ లు మహ్మద్ రఫి, రాజారెడ్డి, ఎస్ఐ రహీమ్, టీబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ లు వెళ్లి గ్లోబల్ ఆస్పత్రిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్లోబల్ ఆస్పత్రిలో చట్ట విరుద్ధంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరగడంతో వైజాగ్ కు చెందిన యమున అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు. ఈ కేసులో ఇప్పటికీ 8 మందిని అరెస్ట్ చేశామని, సర్జరీ చేసిన బెంగుళూరు కు చెందిన డాక్టర్ అనంద్ పార్థసారథి పరారీలో ఉండడంతో గాలింపు చేపట్టామన్నారు.

# పెద్ద ఎత్తున ముందుకు వస్తున్న ఇన్వెస్టర్లు

**ఎస్ఐపిబి సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

**13 సమావేశాల్లో రూ.8.20 లక్షల కోట్ల పెట్టుబడులు**

**ప్రత్యక్షంగా 7,62,148 మందికి ఉద్యోగాలు**



మంత్రులు కందుల దుర్గేష్, టిజి భరత్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాత వార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సీబీఎన్ బ్రాండ్ తో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లు ముందుకు రాగా 18 నెలల్లోనే 20 లక్షల కోట్ల వరకూ పెట్టుబడులు సాధించగలిగామని మంత్రులు కందుల దుర్గేష్, భరత్ వెల్ల డించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్ విభాగంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ జరిగిన 13వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. మొత్తం 26 సంస్థలకు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 56,278 మందికి ఉద్యోగాలు దక్కుతాయని స్పష్టం చేశారు. ఇవే కాకుండా ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాల కింద మరో ఆరు కంపెనీలకు కూడా ఆమోదం తెలిపామని వెల్లడించారు. ఇటీవల విశాఖ సీఐఐ సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకున్న 6 కంపెనీలకు కూడా ఇవాళ ఆమోదం తెలిపామన్నారు. అదే విధంగా విశాఖ పెట్టుబడుల సదస్సు లో కుదుర్చుకున్న ఎంఓయూల పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ చేశారని దీని కోసం ఓ పోర్టల్ ను కూడా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎంఓయూలు సాకారమై ప్రాజెక్టులు గ్రౌండింగ్ చేసేందుకు నేరుగా ముఖ్యమంత్రి, సీఎస్, మంత్రివర్గ ఉపసంఘం, ఆయా శాఖలకు చెందిన మంత్రులు కూడా నిరంతరం పర్యవేక్షి స్తారని పేర్కొన్నారు. దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో పాల్గోనేందుకు వెళ్ళేలోగా వీలైనన్ని ఎంఓయూలు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని సీఎం నిర్దేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. మొత్తం కుదుర్చుకున్న ఎంఓయూల్లో 50 శాతం మేర పెట్టుబడులకు ప్రాసెస్ ప్రారంభమైపోయిందని అన్నారు. ఇప్పటి వరకూ పెట్టుబడుల సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాల్లో రూ.7.69 లక్షల కోట్ల మేర పెట్టుబడులు, ఆయా కంపెనీలకు సంబంధించిన ప్రాసెస్ కూడా ప్రారంభమైందని తెలిపారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో రూ.1.69 లక్షల కోట్లు, అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు రూ.87 వేల కోట్లు, తిరుపతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో సుమారు.73 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

ఇప్పటి వరకూ 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామన్నారు. తద్వారా 7,62,148 మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా లభించనున్నాయన్నారు.

20 లక్షల ఉద్యోగాల కల్పిస్తామనే హామీని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఘంటాపథంగా తెలిపారు. ఇప్పటి వరకూ వచ్చిన కంపెనీల్లో ప్రపంచ ఐటీ దిగ్గజం గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఆర్సెలార్ మిట్టల్, రేమాండ్స్, రిలయన్స్ లాంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, టూరిజం, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్, ఆటోమొబైల్, ఏరో స్పేస్, డిఫెన్స్ తదితర రంగాల్లో పెట్టుబడులు తాము ఆకర్షిస్తున్నామన్నారు.

# తిరుమల సమాచారం

## విద్యతోబాటు సనాతనధర్మం నైతికవిలువలపై బోధన చేయాలి :టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానాల ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతోబాటు హిందూ సనాతనధర్మం, నైతికవిలువలు, భక్తిభావం, వ్యక్తిత్వవికాసం, నైపుణ్యాభివృద్ధి అంశాలపై బోధన చేయాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కోరారు. దీనివల్ల ఆదర్శవంతమైన పౌరులుగా తయారవుతారన్నారు. విద్యాబోధనతోబాటు విద్యార్థులను తరచుగా క్షేత్రస్థాయి పరిశీలనకు తీసుకెళ్తే వారిలో మరింత విజ్ఞానం పెరుగుతుందన్నారు. శ్రీవేంకటేశ్వర సర్వశ్రేయస్ట్రస్ట్, విద్యాదానం ట్రస్ట్, ప్రాణదానట్రస్ట్‌లపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒవీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్, సిఎంఒ డాక్టర్ కుసుమకుమారి, పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, డిఇఒ వెంకటసునీల్,సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవితో కలసి గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఇఒ సింఘాల్ సమీక్షించారు.

టిటిడి విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సృజనాత్మక ఆలోచనల్లో లోపాలను సరిచేసేలా ప్రయోగశాలల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధికి నిపుణులతో శిక్షణ,అవసరమౌన మౌళిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. టిటిడి ఆస్పత్రుల్లో రోగులకు ఆస్పత్రుల వారీగా మందుల కొరత ఉన్న విషయాలను ,అవసరమైన మందులు సరఫరాచేసుకుని అందుబాటులో వుంచాలన్నారు. తిరుమలలోని వేంకటాద్రి వసతిసముదాయం(పిఎసి-5)లోఅవసరమైన వైద్యసేవలందించేందుకు సిబ్బందిని నియమించాలన్నారు.

## హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలి

**- శ్రీవారిసేవా గ్రూప్‌ట్రైనర్లశిక్షణలో టిటిడి ఇఒ సింఘాల్**



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా శ్రీవారిసేవకులు జనాల్లోకి తీసుకెళ్ళాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచిం చారు. 2000వసంవత్సరంలో 200మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17లక్షలుమందికి చేరుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్‌వైజర్లకు ట్రైన్ ది ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. తిరుమలలోని శ్రీవారిసేవాసదన్ 2లో గ్రూప్ సూపర్‌వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ,ఐఐఎం అహమ్మదాబాద్, ఏపి ప్రణాళిక విభాగం నిపుణులతో కలసి ఇఒ ఎకె సింఘాల్ పాల్గోని కీలకమైన విషయాలు తెలిపారు.ఈ శిక్షణలో తరగతి శిక్షణ ,క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అధ్యయనం చేసిన అంశాలను గ్రూప్ సూపర్‌వైజర్లు తమ ప్రాంతాల్లోని శ్రీవారిసేవకులకు నేర్పించి వారిని ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఇఒ తెలిపారు.

## పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలని సిఎం కృషి :మంత్రి బాలవీరాంజనేయస్వామి




**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదప్రజలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో సిఎం చంద్ర బాబు నాయుడు పి4 ప్రాజెక్ట్ అమలు చేస్తున్నారని రాష్ట్రమంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఇప్పటికే పరిశ్రమలు తీసుకువచ్చేందుకు విశాఖపట్నం లో చేపట్టిన కార్యక్రమం విజయవంతమైం దన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు చంద్ర బాబునాయుడు కృషికి తోడు దేవునిశక్తినివ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో అంకితభావంతో, సేవానిరతితో కోట్లాదిమంది భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యతచూపింది. ఇందులో భాగంగా టిటిడిలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులకు పెద్ద మొత్తంలో బీమా సదుపాయం కల్పించేందుకు కసరత్తుచేపట్టింది. ఈ బీమా కోసం ప్రధాన బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ ముందుకు వచ్చింది. టిటిడిలో దాదాపు 6,300మంది వరకు వివిధ హోదాల్లో శాశ్వత ఉద్యోగులు తిరుమల శ్రీవారి ఆలయం, వసతి కల్పన విభాగం, పరకామణి, అన్నప్రసాదం, ఉద్యానవనవిభాగం,ఆర్థికవిభాగం, దర్శన టిక్కెట్లు ,ఆర్జితం కార్యాలయం వంటి అనేక కీలక విభాగాలతోబాటు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం, తిరుచానూరు, తిరుపతి, శ్రీనివాసమంగాపురం, అప్పలాయగుంటతోబాటు స్థానిక ఆలయాల్లోనూ, దేశంలోని అనేక ప్రాంతాల్లో టిటిడి కల్యాణమండపాలు, సమాచార కేంద్రాలు, శ్రీవారి ఆలయాల్లో వివిధ చోట్ల క్రిందిస్థాయి ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ ఇఒ స్థాయి వరకు అధికారులు పనిచేస్తున్నారు. వీరందరికీ ఎస్‌బిఐతో టిటిడి బోర్డు, ఉన్నతాధికారులు కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు కోటిరూపాయలు ఉచిత ప్రమాద బీమా, 50లక్షలు రూపాయల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ టాప్ అప్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఇహెచ్ఎస్ పథకం క్రింద ఐదులక్షలు రూపాయల వరకు ఉచిత వైద్యసదుపాయాలు కల్పించాలనేది ఉద్యోగుల సంఘాల నేతల డిమాండ్. ఇప్పుడు టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆధ్వర్యంలో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారిలో మరింతగా అంకితభావ సేవలందించేందుకు దోహదపడుతుందని టిటిడి వర్గాల అభిప్రాయం.

## భగవంతుని ఆశీస్సులందుకున్నాం :శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందు కున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పరకామణి చోరీ, కల్తీనెయ్యి కేసులపై మాజీ సిఎం వ్యాఖ్యల దుమారం!

**- న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా వివాదం**

**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీ కాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించిన కానుకలను పరకామణి భవనం నుండి చోరీ చేసిన రవికుమార్ కేసు విషయంలో, గత వైసిపి ప్రభుత్వ హయాంలో లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కేసులు న్యాయస్థానాల్లో విచారణలో ఉండగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. బాధ్యత గల ఓ రాజకీయపార్టీ అధినేతగా ఉంటూ ఆయన విమర్శలు గుప్పించడం వివాదాస్పదమతోంది. మాజీ సిఎం జగన్ ఏడాదిన్నర తరువాత నోరుమెదపడం వెనుక ఆంతర్యమేమిటనేది కొందరు మేధావులు,నిపుణులు ప్రశ్నిస్తున్నారు. సంచలనంగా మారిన ఆ రెండు కేసుల్లో ప్రస్తుతం దర్యాప్తు,విచారణ వివరాలు మొత్తం అటు సుప్రీంకోర్టులో ఇటు హైకోర్టులో ఉండగా ఆయన గురువారం విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఛైర్మన్‌లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు కొందరు మాజీ అధికారులను కీలకంగా ప్రశ్నించింది. 2023వ సంవత్సరం ఏప్రిల్‌లో తిరుమల పరకామణి భవనంలో గుమస్తా సివి రవికుమార్ 920 అమెరికన్ డాలర్లు చోరీ చేశాడని,దానివిలువ 72వేల రూపాయలు విలువమాత్రమేనని అప్పటి టిటిడి పెద్దలు వెల్లడించారు. దొంగతనం జరిగిన రోజే విధుల్లో ఉన్న అప్పటి ఏవిఎస్ఒ వై.సతీశ్‌కుమార్ సిసికెమెరాలద్వారా గుర్తించి అతనిని పట్టుకున్నాడు. పై అధికారుల ఆదేశాలతో తిరుమల వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తదనంతరం తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు తిరుపతిలోని రెండవ అదనపు న్యాయస్థానంకు చేరింది. ఆ తరువాత అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ మెగా లోక్‌అదాలత్‌లో కేసు రాజీచేసుకునే స్థాయికి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్‌పై ఒత్తిడి చేశారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం సమగ్ర విచారణకు సిఐడి డిజిని ఆదేశించింది. సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ తమ సిబ్బందితో తిరుమల,తిరుపతికి చేరుకుని చోరీ జరిగిన ఘటనకు సంబంధించి ఆధారాలు, సాక్ష్యాలను, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు నిందితుడు సివిరవికుమార్ తో బాటు ఆయన భార్యను మరో 35మందిని క్షేత్రస్థాయిలో విచారణ చేసి అనేక వివరాలు రాబట్టారు. అతని ఆస్తులు , కేసురాజీ వెనుక ఉన్న పెద్దల వివరాలు రాబట్టి సీల్డుకవర్‌లో హైకోర్టుకు సమర్పించారు. ఈ కేసుపై నేడు(శుక్రవారం)న్యాయమూర్తి విచారణ చేసి తదుపరి సిఐడికి ఆదేశాలివ్వనున్న సమయంలో గురువారం మాజీ సిఎం జగన్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. పరకామణి వివాదం ఆశ్చర్యం కలిగించే కేసు అని, ఈ కేసులో దొరికింది 9డాలర్లుమాత్రమేనని , ప్రాయశ్చిత్తంగా 14కోట్ల రూపాయలు ఆస్తులను టిటిడికి ఇచ్చారని ఆయన చెప్పడం ఎక్కడకు దారితీస్తుందనేది ఇప్పుడు ఆసక్తికర పరిణామం. ఇక కల్తీనెయ్యి వ్యవహారంలో సిబిఐ సిట్ అధికారులు లోతుగా దర్యాప్తుచేపట్టి కీలకమైన పాత్రధారులను డెయిరీ నిపుణులను, టిటిడి మాజీ మార్కెటింగ్‌జిఎం సుబ్రమణ్యంను, మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్నను,రసాయనాలు సరఫరా చేసిన కాంట్రాక్టర్ అజయ్‌కుమార్‌ను అరెస్ట్‌చేసి జైల్లో పెట్టింది.

# పాఠశాల రికార్డుల సవరణకు మార్చి 31 వరకు అవకాశం

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** పాఠశాలల్లోని రికార్డులను సవరించే అధికారాన్ని మండల,డిప్యూటీ విద్యాధికారులు, ప్రధానో పాధ్యాయులు, గ్రేడ్ 2లకు కల్పిస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ అవకాశం కల్పించింది. అపార్ ఐడీల కోసం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రికార్డుల్లో మార్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇంటి పేరు,విద్యార్థులు,తల్లిదండ్రుల పేర్లు,ఇతర వివరాలు ఆధార్‌తో సరిపోలకపోవడంతో అపార్ ఐడీ కేటాయింపులో ఇబ్బందులు ఎదురవు తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాల రికార్డులను సవరించేందుకు ఎంఈఓ,డిప్యూటీ ఈఓ,హెచ్ఎంలకు పాఠశాల విద్యాశాఖ అధికారం కల్పించింది. ప్రభుత్వ ఎయిడెడ్,ప్రైవేటు ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంఈఓ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు, ఎయిడెడ్, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు డిప్యూటీ విద్యాధికారికి ఈ అధికారాలు కల్పించింది.

# సుప్రీం కోర్టు ఉత్తర్వులు బేఖాతర్, 42 ఇళ్లు కూల్చివేత!

**న్యాయం చేయాలంటూ సిఎం చంద్రబాబు నివాసం వద్ద బాధితుల ఆందోళన**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేసిన తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది.ఈ ఘటనపై బాధితులు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద బాధిత ప్రజలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులు,వెనుక ఉన్న ప్రజాప్రతినిధులపై చర్యలను తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.తక్షణం తమకు పునారావాసం కల్పించడంతో పాటుగా అదే స్థలాల్లో ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు.సుప్రీంకోర్టు స్టే విధించినప్పటికీ..ఆ ఉత్తర్వులు వచ్చేలోగానే ఆఘమేఘాల మీద అధికార యంత్రాంగం ఇళ్లను కూల్చివేసింది.ఎ. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..విజయవాడలోని భవానీపురం జోజినగర్ కరెంట్ ఆఫీసు రోడ్డులోని 42 ఇళ్లను అధికారులు కూల్చివేశారు. శ్రీ లక్ష్మీ ృ రామ కోఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ సొసైటీ స్థలదారులకు అనుకూలంగా కోర్టు తీర్పు రావడంతో బుధవారం ఉదయం సుమారు 200 మంది పోలీసుల బలగాల నడుమ భవనాలను నేలమట్టం చేశారు. 2001లో అబ్దుల్ మజీద్ అనే వ్యక్తి 2.17 ఎకరాల స్థలాన్ని విక్రయించారు. పలువురు ఆ స్థలాన్ని కొనుగోలు చేసి అందులో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంటిపన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్లులు సైతం చెల్లిస్తూ వచ్చారు. మరికొందరు ఆ స్థలం ద్వారా బ్యాంకులో రుణాన్ని సైతం పొందారు. 2017లో శ్రీ లక్ష్మీ ృ రామ కో - ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పేరిట 42 ఇళ్ల యజమానులకు విజయవాడ కోర్టు నుంచి నోటీసులు అందాయి. స్థలం ఖాళీ చేయాలని నోటీసులో పేర్కొనడంతో బాధితులందరూ కోర్టును ఆశ్రయించారు. వాదనల అనంతరం శ్రీ లక్ష్మీ ృ రామ కోఆపరేటివ్ బిల్డింగ్స్ సొసైటీకి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నిన్న ఉదయం సుప్రీంకోర్టు స్టే విధించినా బలవంతంగా ఇళ్లను కూల్చివేశారు. దీంతో బాధితులకు పోలీసులకు మధ్య తోపులాట, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ ఘటనలో ఇద్దరు అస్వస్థతకు గురికాగా, వారి పరిస్థితి విషమించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ ఇద్దరి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల కూల్చివేతతో ప్లాట్ల యజమానుల్లో కూడా భయం ఏర్పడింది.

## మూలపేట పోర్టు నిర్మాణ పనులకు గడువు పెంపు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా మూలపేట దగ్గర నిర్మాణంలో ఉన్న పోర్టును పూర్తి చేసేందుకు 2026 నవంబరు వరకు గడువు పొడిగించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన కాలానికి ఎలాంటి అదనపు ఖచ్చును క్లెయిమ్ చేసేందుకు గుత్తేదారు సంస్థకు అవకాశం లేదని పేర్కొంది. రూ.2,949.70 కోట్ల అంచనాలతో పోర్టు నిర్మాణ పనులు చేపేట్టందాఉకు ప్రభుత్వంతో విశ్వ సముద్ర పోర్ట్స్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. నిర్మాణాన్ని ప్రారంబించినప్పటి నుండి 30 నెలల్లో పనులు పూర్తి చేయాలి.

# 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ

**మంత్రి నారాయణ**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభా తవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక రాజధాని నిర్మాణం ఆలస్యమైందని ఏపీ నగర,వట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. కాంట్రాక్టర్లుకు బకాయిలు చెల్లించి పనులు ప్రారంభించేనాటికి వర్షాలు ముంచెత్తాయి. అంతర్జాతీయ రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయించారని వివరించారు.పల్నాడు జిల్లాలో రైతులు ఇచ్చిన భూమిలో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేస్తాం. గతంలో భూ సమీకరణ సమయంలో విధానాలే ఇక్కడా అమలు చేస్తాం. ట్రంకురోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. నాలుగు, ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాం. ఇక్కడ కూడా ఏడాదిలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసు కుంటున్నాం ?అమరావతి మండలం యండ్రాయిలో రెండో విడత భూసమీకరణలో తీసుకుంటున్న 7 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రెండో భూసమీకరణ చేపడుతున్న ప్రాంత రైతులతో పల్నాడు జిల్లా యండ్రాయిలో మంత్రి నారాయణ సమావేశం అయ్యారు. యండ్రాయి, వైకుంఠపురం, పెద్దమద్దూరు, కర్లపూడి రైతులతో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశంలో పాల్గొన్నారు. భూసమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. భూసమీకరణపై రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదిలోపు స్పోర్ట్స్ సిటీ నిర్మాణం.

# ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ర్యాంకింగులో రాష్ట్రానికి తొలి స్థానం!

**వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్**



**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** హెచ్ఐవీ నియంత్రణ, బాధితులకు వైద్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, దేశంలోనే తొలిసారి ప్రథమ ర్యాంకు సాధించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరుతో పోలిస్తే రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ న్యాకో నిర్దేశించిన ఇండికేటర్లలో అద్భుతమైన పనితీరు కనబరిచి, మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకటించారు. 33 ఇండికేటర్ల (పనితీరు సూచికలు)కు కేటాయించిన 138కి 105 మార్కులను ఏపీ సాధించిందని చెప్పారు. న్యాక్ (నేషనల్ కంట్రోల్ ఆర్గనైజేషన్) విడుదల చేసిన అర్థ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొన్న ర్యాంకింగ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ పేరు ముందుందని వెల్లడించారు. ఇదే ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు పనితీరు ప్రతిపాదికన న్యాక్ విడుదల చేసిన త్రైమాసిక నివేదికలో ఏపీ రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. దీనిని అధిగమిస్తూ తొలి స్థానంలో నిలిచేలా పనితీరు కనబరిచిన ఎయిడ్స్ నియంత్రణ సంస అధికారులు, ఉద్యోగులను మంత్రి సత్యకుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో అభినందించారు.

# తెలుగు చదువుకుంటేనే ఉద్యోగాలు ఇస్తామనాలి : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ,డిసెంబరు 4,పభాతవార్త ప్రతినిధి:** తెలుగు చదువుకుంటేనే ఏపీ,తెలంగాణాలో ఉద్యోగం ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మచిలీపట్నం లోని కృష్ణా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న కృష్ణా తరంగ్ 2025' ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. 'ఇటీవల రామోజీరావు జయంతి సందర్భంగా తెలుగు భాషలోనే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయాలని ఈ రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులను కోరాను. దీనికి వారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉంటే...అదే రామోజీరావుకు ఘన నివాళి. భారతీయ భాషలను కాపాడాలని ప్రధాని మోడీ ఆలోచన చేస్తున్నారు. ఆంగ్లేయులు వారి భాషను అధికార భాషగా చేసుకొని పాలన చేశారు. మనం తెలుగు వాళ్ళం కాబట్టి తెలుగును పరిపాలన భాషగా చేయాలి. మెడికల్,ఇంజనీరింగ్ భోధన మాతృభాషలో జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన వాళ్ళు ఇంగ్లీష్ మాట్లాడటం రాకపోయినా పేపర్ మీద రాసుకుని మాట్లాడతారు. ఆంగ్లంలో మాట్లాడితేనే గొప్ప అని భావిస్తున్నారు. ముందాఉ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. తర్వాత సోదర భాషలు నేర్చుకోవాలి'అని వెంకయ్యనాయుడు అన్నారు.

# నకిలీ మద్యం వ్యవహారంపై 6న కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం వ్యవహారంపై సిట్, ఎక్సైజ్ అధికారులు ఈ వారంలో ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలుకు సన్నద్ధమవుతుంది,ఈ వారంలోనే చార్జీషీట్‌ను కోర్టులో దాఖలు చేసేందుకు అవసరమైన ముందస్తు రంగాన్ని సిద్ధం చేసుకుంటుంది. చట్ట ప్రకారం పదేళ్లలోపు శిక్ష పడే కేసులకు 60 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్‌ను కోర్టులో ఫైల్ చేయాల్సి ఉంది. దీంతో డిసెంబరు 6వ తేదీలోగా అభియోగపత్రం దాఖలు చేయాలన్న ఆలోచనలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. ములకలచెరువు కేసులో ఉన్న పలువురు నిందితులను కస్టడీకి తీసుకుని విచారించాల్సి ఉంది. ఇంకా కొందరు అరెస్టు కావాల్సి ఉంది. తొలుత ప్రాథమిక ఛార్జిషీట్ వేసి, ఆ తర్వాత అనుబంధ పత్రాలు దాఖలు చేయాలని తలపోస్తున్నారు. అక్టోబరు 6న భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇప్పటివరకు సాగిన దర్యాప్తు ఆధారంగా ఎక్సైజ్ కోర్టులో అభియోగపత్రం వేయనున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. మూతలు సరఫరా చేసిన మనోజ్‌కుమార్, ధారబోయిన ప్రసాద్, సీసాలు సమకూర్చిన సెంథిల్ తదితరులు అరెస్టు కావాల్సి ఉంది.ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు తమ ఫోన్లలో చెరిపేసిన ఆధారాలను ఫోరెన్సిక్ నిపుణులు తిరిగి రాబట్టారు. నిందితుల మధ్య సాగిన యూపీఐ చెల్లింపులు, వాటి తాలూకూ స్క్రీన్‌షాట్లు, పలు ఫోటోలు బయటపడ్డాయి.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు : ప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రము ఖులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
No. 15/2025-26/EE(AM)VJA/DEE/Eluru Dist., తేది: 03.12.2025
ఏలూరు జిల్లాలోని చెందులూరు కమిటీలో లక్ష్మీపురం మార్కెట్ యార్డ్ యొక్క OHSR & నీటి సౌకర్యం యొక్క బ్యాలెన్స్ పని (1 పని) రూ.7.81 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరాలను www.eprocurement.gov.in లో తేది: 04.12.2025, మ.1.00 గం.ల నుండి చూడవచ్చును. ఫోన్ నెం.0866-2974950, 9182361199.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగ్, విజయవాడ
DIPR.No.18267/CL/Advt/1/1/2022-23, తేది: 04.12.2025

వార్త


మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.

-జేన్ పోర్టర్

# ఉచిత 'తంత్రం'పై ఆలోచించాలి..

అధికారంలో లేనప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచితతంత్రాన్ని మొదలెట్టడం చూస్తూనే ఉన్నాం. ఎవరికి వారే ఆపద్ధర్మ మంత్రం పాటిస్తుంటారు. ఆపద్ధర్మానికి అయినా ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని సమకూర్చడం అంత మర్యాద కాదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని, అలాంటి తంత్రాలు వారిలో సోమరితనాన్ని పెంచుతుందని విమర్శలు చాలానే వచ్చాయి. అయినా ఎవరూ లక్ష్య పెట్టిన దాఖలాలు లేవు. రాజకీయాల్లో వాగ్దానాలు చేయడం పరిపాటి. అది ఆయా పార్టీల ఆలోచనా విధానాన్ని ప్రజలకు తెలియచేసే ఉద్దేశ్యమే కనుక దానిని ఎవరూ తప్పు పట్టరు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటికప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. తాజాగా బీహార్‌లో ఏం జరిగిందో ఓటర్లకందరికీ ఎరుకే. తక్షణ ప్రయోజనం వచ్చే వ్యూహాన్ని వెలుగులోకి తెచ్చారు. అధికార పార్టీ లబ్ధి పొందిన విషయం విదితమే.అప్పటికప్పుడు ఖర్చయ్యే తాత్కాలిక లబ్ది పేదవారికి ఎంతకాలం అక్కరకు వస్తాయో తెలియనిది కాదు. అంచనా వేసుకోవచ్చు. ముందు గుప్పించిన ధర్మ పన్నాలను పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. మళ్ళీ అప్పులకు దేబిరించడంమామూలే. ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికది చాలునన్నట్లు వ్యవహరించడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికనుఎవరూ పట్టించుకున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యానించారని కాదు కానీ ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు.ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి.ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మర్యాద కాదు.లక్షల కోట్ల అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలుతున్నాయి. జీతాలు కూడా చెల్లించలేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. అంటే ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం, లేదా అప్పుడు వాటి చర్చల్లోకి దిగడం ఏ మాత్రం పద్ధతిగా లేదు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్, ఉచితంగా రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకానొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమా నాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 2022జూలైలో యూపీలో బుందేల్ అండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడావ్యతిరేకించాయి. మోడీకిసంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లాక్షీ మోహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ.3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. గెలిచి బయటపడ్డారు.నిన్న మొన్నటి బీహారు ఎన్నికల్లో కూడా ఇదే జరిగింది. ఎన్నికల ముందే పంచి పెట్టేశారు. పైగాప్రభుత్వపరంగా ముందే తాయిలాలు విసిరేశారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతే చేసింది.దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయానుకూలంగా వాటిని అనుమతించగలరని అర్థం చేసుకోవచ్చు. దాని మహత్యం అలాంటిది. నగదు బదిలీల వల్ల ప్రజల విని యోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది.అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి.అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. రెండు రోజులక్రితం రాజకీయాల్లో ఉచితాల సంస్కృతిని మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తప్పు పట్టారు. అవి భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని అన్నారు. తక్షణం వాటిని నివారించాలని ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వానికి ధైర్యం ఉండదు. ఇలాంటి పరిస్థితులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించుకుని నిర్దిష్ట ప్రయోజనాలు మేరకే వాటిని కొనసాగిస్తే దేశానికి మేలు జరుగుతుంది.

మహామేధస్సు అనేదేదీ లేదు. మహా మేధస్సు అంటే శ్రమ, నైపుణ్యాల సమాహారమే.



లియో టాల్‌స్టాయ్

మిడిమిడి జ్ఞానం ఉన్నవారు ప్రతి విషయాన్ని వివరిస్తారు. వాళ్లుదేన్నీ చూసీ ఆశ్చర్యపోరు.



బైరన్

# ప్రజావాక్కు



## గిడ్డంగులు ఏర్పాటు చేయాలి

దేశంలో రైతుపండించిన ధాన్యానికిఉత్పత్తులకు మార్కెట్‌లోకి వెళ్లేవరకు సంశయంగా ఉంటున్నది. అకాల వర్షాలు మన దేశ రైతుకు ఒకశాపంగా మారుతున్నవి. పండించిన ధాన్యాన్ని సురక్షితంగా భద్రంగా నిలువ చేయుటకు సరియైన గిడ్డంగులు ఏర్పాటు చేయడంలేదు.ఫలితంగా రైతు బ్రతుకు గాలిలో దీపంగా మారుతున్నది.లక్షలు పెట్టి పండించిన పంటలఫలితం అందకపోవడంవలన రైతు బ్రతుకు చిద్రంగా మారుతున్నది. దేశానికి అన్నం పెడుతున్న రైతుకు సరైన వసతులు కల్పించకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. అన్నిరాజకీయ పార్టీ నాయకులు అధికారులురైతుల గురించిఎన్నెన్నో కట్టుకథలు చెబుతుంటారు. కానీ ఆచరణలో శూన్యం. క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వవలసిందే అత్యంత ఆధునిక స్టేడియాలు ఇతరత్రా వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

- దండంరాజ రాంచందర్ రావు, హైదరాబాద్

## ఓవర్ బ్రిడ్జి తిప్పలు

గత నెలలో గుంటూరు మార్కెట్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్‌ను కలిపే ఓవర్‌బ్రిడ్జిని శిధిలావస్థకి చేరిందని కూల్చేశారు.అధికారులు ఏవో కొన్నిప్రత్యామ్నాయ మార్గాలు చూపినా విద్యా, వైద్యం వంటి అత్యవసర పనులపై వెళ్ళే వారికి చాలా సమయంపడుతుంది. ఇది గుంటూరులో ముఖ్య కూడలి. మరో వైపు కొత్త బ్రిడ్జి నిర్మాణానికి సంవత్సరం పడుతుందో రెండు సంవత్సరాలు పడతాయోతెలియదు.ఈమధ్య ఆధునికటెక్నాలజీ సాయంతో వారం, తేలికపాటి ఇళ్లని నిర్మిస్తున్నట్లు తెలిసింది. అదే టెక్నాలజీతో ద్విచక్రవాహనాలు,ఆటోల వంటి తేలికపాటి వాహనాలు వెళ్ళే విధంగా ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## ఉచిత న్యాయ సేవలు అందించాలి

వికలాంగులకు ఉచిత న్యాయ సేవలు అందించవలసిన అవసరం ఉంది. వికలాంగులకు సంబంధించిన భూమి సమస్యలు. అప్పుకాగితాల సమస్యలు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న వికలాంగుల పెండింగ్‌దరఖాస్తులు. వికలాంగులకు సంబంధించిన కుటుంబసమస్యల పరిష్కారం కోసంఉచిత న్యాయసహాయం అవసరం. తెలంగాణా రాష్ట్రంలో40లక్షలకు పైగావికలాంగులున్నారు.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## సంచార్ సాథీ తోడు గానా? నీడ గానా?

కేంద్రప్రభుత్వం సంచార్ సాథీయాప్‌ని అన్నిఫోన్లలో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ అయి ఉండేలా తయారీదారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ యాప్‌తో ఫోన్ ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించడంతోబాటు, సకాలంలో అడ్డుకొనే అవకాశం ఉంటుందని చెప్తోంది.కొన్న ఫోన్ అసలా,నకిలీయా తెలుసుకోవడం,పోతే బ్లాక్‌చెయ్యడం సులువని,అందుకొనే ఫోన్ కాల్స్ మోసపూరితం అని గుర్తించి హెచ్చరించే వీలుంటుందని చెప్తోంది. ఆ యాప్ ద్వారాఏడు లక్షలఫోన్ల ఉనికి తెలిసిందని, లక్షలాది తప్పుడు కనెక్షన్లను రద్దు చేయడం జరిగిందని, కనుక ఆ యాప్‌ని రానున్న కాలంలో అన్ని ఫోన్లలో తప్పనిసరి చేస్తే మేలు జరుగుతుందని చెప్తోంది. ఈ ప్రకటన వినగానే ప్రతిపక్షాలు,కొన్నిసాంకేతిక పరిజ్ఞానం ఉన్నసంస్థలు ఆందోళన వెలిబుచ్చాయి. ఇలా ఒక యాప్‌ని ఫోన్‌లో తప్పనిసరి చేయడంలో ప్రభుత్వానికి వేరే ఉద్దేశాలున్నాయని అంటున్నాయి.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## స్టడీ అవర్స్ పెట్టాలి

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విద్యాశాఖలో పని చేస్తున్న మంచి ఉపాధ్యాయులను అభినందించడం వారి సంస్కారాన్ని తెలియజేస్తున్నది.వారిని ప్రోత్సహిస్తూ ఉన్నారు. పదవ తరగతి విద్యార్థుల పరీక్షలనుదృష్టిలో పెట్టుకొని సెలవు దినాలలో ముఖ్యంగా ఆదివారాలలో స్టడీ అవర్స్ పేరుతో రోజుకు రెండు సబ్జెక్టులు చొప్పున విద్యార్థిని విద్యార్థులను చక్కటి పర్యవేక్షణలో చదివించాలని చూడటం చాలా మంచి నిర్ణయమే కానీ పదవ తరగతి వంద రోజుల ప్రణాళికలో ఉదయం ఎనిమిది నుండి సాయంత్రం ఐదు వరకువిద్యార్థులకు స్టడీ అవర్స్‌తో రోజుకు నాలుగు సబ్జెక్టులు నిర్వహించమంటూ విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్ణయం చేసే ఉన్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## అతివలకు ఆర్థిక చేయూత

సమాజంలో మహిళల స్థానం మరింత బలపడాలంటే ఆర్థిక రంగంలోవారికి దృఢమైన చేయూత అవసరం.ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే కాదు,వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలుఉపాధి,స్వయంఉపాధి అవకాశాలు పొందుతున్న తీరు పరిశీలిస్తే ఆర్థిక ఆత్మనిర్భరతకు ఇది ముఖ్యమైన అడుగు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

మన వివి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నైపుణ్య యువతే దేశానికి భవిత!

*ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పని చేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద సవాలు! మన కార్మిక శక్తిలో 92 శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధిబాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షిణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయవచ్చు.*

కోడూరు సాల్మన్ రాజు

ఏ దేశానికైనా నైపుణ్యాలతో కూడిన యువత ప్రధాన బలం. ప్రపంచంలో అత్యధిక యువజనాభా గల దేశం మనదే. ప్రపంచ యువ జనాభా 180 కోట్లుగా ఉంటే 28 శాతం వాటా మనదే. మరి మన యువతలో ఉండాల్సినంత ఉత్తేజం. ఉత్సాహం ఉన్నాయా? అంటే డౌటే. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పమున్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా నా యువతపైనే అని స్వామి వివేకానంద చెప్పిన మాటలు ముమ్మాటికీ అక్షర సత్యాలు. ప్రశ్న ఆయుధం కావాలి. ఏ ఉద్యమం విజయవంతం కావాలన్నా, ఏ ప్రాజెక్టు పట్టాలెక్కాలన్నా యువత క్రియాశీల భాగస్వామ్యం అవసరం. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా యువతలో పెరుగుతోన్న అసంతృప్తి అంశం మీద సర్వే చేసిన ఒక అంతర్జాతీయమీడియా సంస్థ తన నివేదికను వెల్లడించింది. రాబోయే రోజుల్లో వచ్చే తిరుగుబాట్లలో చురుగ్గా పాల్గొంటారా..? అనే ప్రశ్నను 35 దేశాల్లోని 18-34 ఏళ్ల మధ్య వయసున్న 5.8 లక్షలమందిని అడగగా వారిలో సగానికి పైగా అవుననటం ప్రపంచ యువత అసంతృప్తికి నిదర్శనం. అందరికీ మెరుగైన విద్య, ఉపాధి, సమాజంలో సమాన అవకాశాలు లేకపోవటమే ఈ దుస్థితికి కారణమని ఆ నివేదిక వాపోయింది. మన చుట్టూ జరుగుతోన్న వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో ఏమాత్రం ఏమరుపాటు వహించినా ఒక తరంఅభివృద్ధి ప్రమాదంలో పడుతుంది. యువశక్తి దేశాభ్యుదయానికి జీవనాడి. ఆ తరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉంది.ఇక మనదేశంలో 15-29 ఏళ్ల మధ్య వయస్కులను యువతగా పరిగణిస్తున్నాం. స్థూల దేశీ యోత్పత్తిలో వీరి వాటా 34శాతంగా ఉంది. యువ జనాభాపరంగా భారత్‌ను మరే దేశమూ అందుకోలేదనే మాటలు.. ఒకవైపు సంతోషాన్ని, మరోవైపు బాధనీ కలగజేస్తున్నాయి. పనిచేయగల వయసులో ఉన్న యువత ఉండటం సంతోషానికి కారణమైతే మనదేశంలోని యువతకు తగిన నైపుణ్యాలు లేవనే వాస్తవం బాధ పెడుతోంది. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్నవారిలో 36.2శాతం, సంప్రదాయ వృత్తి విద్యా కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని చిన్నాచితకా కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! మహిళలకు అనువైన ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాల వైఫల్యం, పురుషాధిక్య భావజాలం, మెరుగైనరవాణా సదుపాయాలు లేకపోవటం, పిల్లల బాధ్యత తల్లిదేననే ధోరణి దేశంలో మహిళాశక్తికి సమానావకాశాలను దూరంచేస్తున్నాయి. ఏటా దాదాపు 1.1 కోట్ల దేశీయ యువత కొత్తగా ఉద్యోగాల వెతుకులాట మొదలుపెడుతుండగా, వారిలోసగం మంది తగిన నైపుణ్యాలు లేనేలేవు. మరోవైపు తమ సంస్థలలో పనిచేయటానికి మెరుగైన మానవ వనరులు దొరకటం లేదంటూ ప్రముఖ సంస్థలు వాపోతున్నాయి. ఈ అగాధాన్ని పూడ్చడమే ఇప్పుడు దేశం ముందున్న అతిపెద్ద



సవాలు! మన కార్మిక శక్తిలో 92శాతానికిపైగా అసంఘటిత రంగంలో ఉండగా, 8 శాతం మంది మాత్రమే సంఘటిత రంగంలో సేవలందిస్తున్నారు. ఈ రెండు వ్యవస్థల అవసరాలు పూర్తిగా భిన్నమైనవే అయినా, యువతకు నైపుణ్యాలను అందించి, వారిని నిలకడగల ఉపాధి బాట పట్టించటం అవసరం. మనదేశంలో బెంగాల్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఏపీలలో యువ జనాభా తగ్గుతుండగా, రాజస్థాన్, బీహార్, యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో యువ జనాభా ఎక్కువగాఉంది. అయితే ఉత్తరాది యువత సాంకేతిక విద్యలేక సంప్రదాయ వృత్తుల్లో ఉండిపోతుండగా, దక్షిణాది వారు టెక్ నైపుణ్యాలను అందిపుచ్చుకుని విదేశీ అవకాశాలను పొందే దిశగా అడుగులువేస్తున్నారు.ఈ లోపాన్ని సరిదిద్దితే కాస్త ఆలస్యంగానైనా ఈ తేడాను సరిచేయవచ్చు. దేశంలో 2022 నాటికి 40కోట్ల యువతకునైపుణ్య శిక్షణనిచ్చి, భిన్న రంగాల్లో వారిని తిరుగులేని మానవ వనరులుగా మలచే లక్ష్యంతో 2015లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'నైపుణ్య భారత్' ప్రోగ్రాం ఆశించిన ప్రయోజనాలను సాధించలేకపోయింది. 2016లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' అత్యధిక సంఖ్యలో అంకుర సంస్థలున్న మూడో దేశంగా భారత్‌ను మార్చినా స్టార్టప్లకు కావలసిన సదుపాయాలను, అనువైన వాతావరణాన్ని కల్పించలేకపోయింది. 94 శాతానికి పైగా స్టార్టప్ల నిధుల కొరతతో ఆరంభమైన ఏడాదిలోపే మూతబడుతున్నాయి. మరోవైపు ప్రతిభావంతులైన సాఫ్ట్వేర్లు విదేశీ ఉద్యోగాలకు పోవటం వల్ల ఏటా దేశానికి భారీగా నష్టం కలుగుతోంది. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని, నిరుద్యోగ యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి నడుం బిగించారు. రాష్ట్రంలోని యువత సాంకేతిక నైపుణ్యాలు పెంచుకుని ప్రపంచంతో పోటీ పడాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలనే లక్ష్యంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేశారు. గాంధీ స్ఫూర్తితో ఈ వర్సిటీ ఏర్పాటు చేశామని లక్షల మంది యువతకు నైపుణ్యాలను అందించి వారికి కొలువులు కల్పించటమే దీని లక్ష్యమని ప్రకటించారు. ఈ వర్సిటీలో 17 కోర్సులుంటా యని, ఈ ఏడాది అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఆస్కి)లో ఆరు కోర్సులలో 2 వేల మందికి నైపుణ్య శిక్షణనిచ్చేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. అవసరమైతే ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ పిల్లలకు బోధన రుసుం రీయింబర్స్ చేయటం, ట్రైనింగ్ పూర్తయిన వారికి కొలువులిచ్చేందుకు కొన్ని కంపెనీలున్నాయన్నారు. దేశంలో డిగ్రీ చదివిన వారిలో 35.2శాతం, పీజీ పట్టా పుచ్చుకున్న వారిలో 36.2శాతం, సంప్రదాయ కోర్సులను అభ్యసించినవారిలో 33 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోవటం లేదా తమ చదువుకు తగని కొలువులతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక పురుషులతో పోల్చితే యువతుల్లో చాలా ఎక్కువగా ఉంది. దేశ జనాభాలో 48శాతం వాటా మహిళలదే అయినా కార్మిక శక్తిలో వారి భాగస్వామ్యం 20 శాతమే! తెలంగాణ యానిమేషన్ అసోసియేషన్ ముందుకు రావటం విశేషం. ముచ్చర్ల సమీపంలో వర్సిటీ మెయిన్ క్యాంపస్ ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని 6 ప్రాంతాల్లో దీనికి అను బంధంగా క్యాంపస్‌ల ఏర్పాటుకు సర్కారు రెడీ అవుతోంది. ఇంత పెద్ద దేశంలో కేవలం ఢిల్లీ, హర్యానా, తెలంగాణ తప్ప మరో రాష్ట్రంలో స్కిల్ వర్సిటీలు లేకపోవటందురదృష్టకరం. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వ చొరవను ప్రశంసించాలి. ప్రభుత్వం చేపట్టిన ఈ స్కిల్ యూనివర్సిటీ రాబోయే రోజులలో నైపుణ్యాల శిక్షణలో దేశానికే దిశానిర్దేశం చేయాలని అందరం ఆకాంక్షిద్దాం. ●

# సంస్కృతి, సంప్రదాయాలే భారతీయ హృదయం

డా. చిటికెన కిరణ్ కుమార్

భారతదేశం అనేది ఒక గాన సమూహంలా ఉంటుంది ప్రతి రాష్ట్రం, ప్రతి సంస్కృతి తన స్వరం జోడిస్తుంది. తమిళనాడులో భరతనాట్యం, పంజాబ్‌లో భాంగ్రా, ఒడిశాలో ఒడిసి, ఆంధ్రలో కూచిపూడి ఇవన్నీ భారత హృదయంలో మిళితమైన నాట్య నాదాలు. మన సంస్కృతులు భిన్నమైనా, ఆత్మ మాత్రం ఒక్కటే.మనసుకు ఆనందం పంచే భారతీయత. భారతదేశం పేరు వినగానే మనసులో ఒక చిలిపి వెలుగు జ్వలిస్తుంది. ఈ నేలపై అడుగు పెట్టిన ప్రతివాడికి ఏదో ఒక కోణంలో మనసు ముడుచుకునే శాంతి తాకిడి కలుగుతుంది. ఎందుకంటే ఇక్కడి మట్టిలో సాంస్కృతిక సుగంధం నిండి ఉంది. ప్రతి గాలి తాకిడిలోనూ, ప్రతి జాతరలోనూ, ప్రతి పండుగలోనూ మనిషి మనసు అద్దంలా ప్రతిబింబించే జీవన రంగులు దాగిఉన్నాయి.భారతదేశం ఒక దేశం మాత్రమే కాదు, అది జీవన విధానాల కలయిక. ఉత్తరంలో హిమాలయాల మేడల నుంచి దక్షిణంలో సముద్రపు అలల వరకు ప్రతిప్రాంతం తనదైన సంస్కృతి,భాష, ఆచారాలను మోస్తూ సాగుతుంది. ఇక్కడి ప్రతి భాష ఒక సంగీతం లాంటిది, ప్రతి ఆచారం ఒక కవిత్వం లాంటిది. ఇక్కడ మనిషి ప్రకృతితో మమేకమై జీవిస్తాడు. పండగలలో పూలు, పళ్ళు, ఆకులు ఉపయోగించడం కూడా ప్రకృతిని గౌరవించే మనసుకే సంకేతం. సూర్యుడిని ప్రార్థించడం, గంగానది వద్ద దీపాలు వెలిగించడం, చిగురుటాకులా పచ్చని జీవన విలువలు ఇవన్నీ మన మట్టిలోనే పుట్టినవే.ప్రతి రాష్ట్రం ఒక రంగురంగుల చిత్రపటం లాంటిది. తమిళనాడులోని భరతనాట్యం, కేరళలో కతకళి, పంజాబ్‌లో భాంగ్రా, అస్సాంలో బిహు ఇవన్నీ మన భారతాత్మకు రూపాలు. తెలుగు నేలలో ఉగాది పచ్చడి తినే ఆనందం ఎంత, అదే ఆనందం ఉత్తరంలో హోలీ రంగులు చల్లే ఉత్సాహంలో కనిపిస్తుంది. ప్రతి సంప్రదాయమూ, ప్రతి ఆచారమూ మనిషి ఒకటే, రూపాలు మారినా భావం ఒక్కటే అని చెబుతుంది. ఈదేశం సాంస్కృతికంగా విభిన్నమైనా, మనసులుగా ఏకమైనది. పండగలు వేరు అయినా ఆనందం మాత్రం ఒకటే. దుస్తులు వేరు అయినా మనసు మాత్రం మనదే. ఈ అందమే భారతదేశాన్ని ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెడుతోంది. కాలం మారినా భారత సంస్కృతి మారలేదు. మారినది రూపం మాత్రమే. ఆధునికత రాగంలోనూ సంప్రదాయం తాళాన్ని కోల్పోలేదు. ఈ రెండు కలిసిపోయి నేటి భారత జీవన గీతాన్ని పాడుతున్నాయి.యువత కొత్త మార్గాలు వెతుకుతున్నా, తమ మూలాలను మరవడం లేదు. ఇదే ఈ దేశ బలం మార్పును ఆహ్వానిస్తూ, మూలాలను మర్చిపోని సంస్కారం. ఈ నేల మనకు చెప్పే పాఠం ఒక్కటే విభిన్నత్వంలో ఏకత్వమే నిజమైన భారతీయత. మనం భిన్నంగా కనిపించినా, మన హృదయ స్పందన ఒకటే. ఈ బంధమే మనల్ని ఒకటిగా ఉంచుతుంది. ఈ స్నేహమేమన సంస్కృతికి స్ఫూర్తి. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది అనుభూతుల అల్లిక. ప్రతి రాష్ట్రం ఒక రాగం, ప్రతి పద్ధతి ఒక తాళం. ఈ దేశం మొత్తం ఒక సంగీత సమ్మేళనం లాంటిది. విభిన్న భాషలు, వర్ణాలు, దుస్తులు, వంటకాలు ఉన్నప్పటికీ వాటన్నింటి వెనుక ఒకే తాత్పర్యం ఉంది. మానవత్వం, సఖ్యత, పరస్పర గౌరవం. తూర్పున సూర్యుడు మొదట ఉదయిస్తే,పశ్చిమం సాయంత్రపు రంగులతో చిగురుస్తుంది. ఈ భిన్నతలు మన దేశానికే అందం. తెలంగాణలోని బతుకమ్మ పూలవేడుకలలో కనిపించేమహిళా సౌందర్యం, కేరళలోని ఓనం పండుగలో కనిపించే కుటుంబ సఖ్యత, గుజరాత్‌లో గర్బా నృత్యాలలో కనిపించే ఉత్సాహం ఇవన్నీ ఒకదానితో ఒకటి మమేకమై భారతీయతను నింపుతున్నాయి. ఒక రాష్ట్రపు ఆచారం మరొక రాష్ట్రంలో కొత్త రూపంలో పుట్టి సజీవమవుతుంది. భారతదేశం అనేది కేవలం భూభాగం కాదు, అది మనసుల తంతి. ఈ నేలపై పుట్టిన ప్రతి ఆచారం మనిషి హృదయంలోని మంచితనానికి ప్రతిరూపం. ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సాంప్రదాయం చేరినప్పుడు అది రూపం మార్చుకున్నా, భావం మాత్రం అదే ఉంటుంది.పరస్పర గౌరవం, పరస్పర ప్రేమ.అదే ఈ నేలగొప్పతనం. ప్రతి రాష్ట్రం ఒక పాఠశాల, ప్రతి పద్ధతి ఒక గురువు. పసిడి మట్టిలో పండే పంటలోనూ, పండగ వెలుగుల్లోనూ మనిషి శ్రమకు గౌరవం కనిపిస్తుంది. మన దేశ సంస్కృతి నేను అనే భావాన్ని కాకుండా మనం అనే జీవన పంథాను నేర్పింది. ఈ మనస్తత్వమే భారతీయతకు మూలాధారం. కాలం మారినప్పటికీ మన ఆచారాలు నిలకడగా నిలిచాయి. అవి బంధాలను కాపాడే తాడు లాంటివి. ప్రతి పండుగ వెనుక ఉన్నది ఒక కరుణ భావం. ప్రతి నృత్యం వెనుక ఉన్నది ఒక భక్తి నిబద్ధత. ఇవన్నీ కలిసి మన దేశాన్ని జీవించిచే హృదయమై ఉన్నాయి. భారత సాంస్కృతిక సంపదలో కొత్త తరం అడుగులు వేస్తోంది. సాంకేతికత వచ్చి దానిని దూరం చేయలేదు, మరింత దగ్గర చేసింది. పాత పద్ధతులలో కొత్త ప్రాణం నింపిన యువత, ఈ సంస్కృతిని కాలాతీతంగా మార్చింది. మన సంస్కృతి ఇప్పుడు కేవలం జ్ఞాపకం కాదు. అది ప్రతీ రోజు మన ఊపిరిలోనూ, మన కర్మల్లోనూ జీవిస్తోంది. మనసు కలవడానికి మతం అవసరం లేదు, మమకారం చాలు. ఒకరి పండుగలో మరొకరు పాలు పంచుకోవడం, ఒకరి భాషను మరొకరు గౌరవించడం, ఒకరి ఆనందంలో మరొకరు పాల్గొనడం ఇవే మన భారతం అసలైన రూపం. భారతీయత అనేది మాటల్లో చెప్పే గర్వం కాదు, మనలో నాటుకుపోయిన జీవన విలువ. ●

# నాణ్యమైన నేలలే ఆర్థిక వ్యవస్థకు మూలాధారం

డి జయరాం

ప్రపంచ ఆహార భద్రతపై ప్రతి సంవత్సరం అంతర్జాతీయ నివేదికలు హెచ్చరిస్తున్నా, మన వ్యవసాయ నేల ఆరోగ్యంపై మనం తీసుకుంటున్న చర్యలు సరిపోవడం లేదు. 2050 నాటికి ఆహార ఉత్పత్తిని 60 శాతం పెంచాల్సిన అనివార్యత మన ముందు ఉంది. అయితే, నేటికీ మనం తినే ఆహారంలో 95 శాతానికి మూలమైన భూమిని కేవలం ఒక వనరుగా చూడటంలో విఫలమవుతున్నాం. సుస్థిర భూసార నిర్వహణ ద్వారా మనం ఇంతకంటే ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయగలం అన్నది కేవలం ఒక గణాంకం కాదు, మనందరిపై ఉన్న సామాజిక బాధ్యత. నేల అంటే కేవలం మట్టి కాదు, ఒక జీవ వ్యవస్థ. వ్యవసాయ నేలను కేవలం పంటలు పండించే పైపొర మట్టిగా మనం భావించడం ఆపాలి. ఇది మొక్కలకు ఆధారాన్ని ఇచ్చే ఒక గట్టి పునాది మాత్రమే కాదు. వానపాములు, కోట్లాది సూక్ష్మజీవులు నివసించే ఒక సజీవ పర్యావరణ వ్యవస్థ. ఈ జీవరాశులే చనిపోయిన సేంద్రియ పదార్థాలను కుళ్లబెట్టి, నేలకు సారవంతాన్ని పెంచుతాయి. మనమందరం తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే, ఒక ఆరోగ్యకరమైన నేల లేకపోతే మంచి పంట దిగుబడి అసాధ్యం. మొక్కలకు అవసరమైన 15 రకాల పోషకాలను అందించే ఈ తల్లి లాంటి భూమిని మనం నిస్సత్తువగా మారనివ్వడం నిజంగా మన దురదృష్టం. ఆరోగ్యకరమైన నేలలు లేకపోతే, సుస్థిర ఆహార వ్యవస్థల నిర్మాణం కేవలం కలగానే మిగిలిపోతుంది. ప్రపంచ బ్యాంకు నివేదికలు ఏం చెబుతున్నా, మన దేశంలో సాగుకు అనువైన భూమి 51.8 శాతం అనేది ఎక్కువగా ఉన్నప్పటికీ, పెరుగుతున్న జనాభా కారణంగా తలసరి సాగు భూమి విస్తీర్ణం తగ్గుతుండటం ఆందోళన కలిగిస్తుంది. అత్యంత సారవంతమైన ఒండ్రు నేలలు మన వ్యవసాయానికి పట్టుకొమ్మలు. కానీ, నేడు మన దేశ నేలల్లో నత్రజని, భాస్వరం, జింక్ వంటి ముఖ్యమైన పోషకాల లోపం తాండవిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఏంటంటే, రైతులు అసమతుల్య ఎరువుల వాడకం, కేవలం దిగుబడిపై దృష్టి సారించడం. ఈ అశ్రద్ధ నేల ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. 1990లలో పొటాషియం లోపం, 2000లో సల్ఫర్ లోపం వంటి సమస్యలు ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయంటే, నేల ఆరోగ్యంపై విధాన నిర్ణేతలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో అర్థమవుతోంది. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ చెప్పినట్లుగా, హెక్టారుకు 15.35 టన్నుల పోషకాలు కోల్పోతున్నామంటే, మనం ప్రతి సంవత్సరం మన భవిష్యత్తును కోల్పోతున్నట్లే. అడవుల నరికివేత, అస్తవ్యస్తమైన సేద్యపు



పద్ధతుల కారణంగా సారవంతమైన పైపొర గాలికి, నీటికి కొట్టుకుపోతోంది. అతిగా పశువులను మేపడం, వాతావరణ మార్పుల వలన సారవంతమైన నేల ఉత్పాదకత కోల్పోయి ఎడారీకరణ జరుగుతోంది. దీనిని కేవలం ప్రకృతి వైపరీత్యంగా భావించడం సరికాదు, ఇది మన మానవ తప్పిదం. నేలకు బలం ఇచ్చే సేంద్రియ కార్బన్ ప్రమాదకర స్థాయిలో తగ్గడం మన నేలల గుండె బలాన్ని కోల్పోవడమే. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను ఇష్టం వచ్చినట్లుగా వాడటం వలన నేలలు కలుషితమై పోషకాల సమతుల్యత దెబ్బతింటోంది. అతిగా నీటిపారుదల చేయడం వలన నేలలు ఉప్పగా, క్షారంగా మారి పంటలు పండించడానికి కష్టంగా మారుతున్నాయి. నీటి పారుదల సరిగా లేనిచోట నీరు నిలిచిపోయి, మొక్కల వేర్లు చనిపోవడం చూస్తుంటే, మన నీటి యాజమాన్యం ఎంత నాసిరకంగా ఉందో అర్థమవుతోంది. చిన్న కమతాల రైతులు సాంకేతికతను అందుకోలేకపోవడం, నేల పరీక్షలు చేయించుకోకపోవడం,పంట అవశేషాలను తగులబెట్టడం వంటి పద్ధతులపై అవగాహన లేకపోవడం సామాజిక వైఫల్యం. కేవలం రెండు లేదా మూడు సెంటీమీటర్ల మట్టిని ఉత్పత్తిచేయడానికి వేల సంవత్సరాలు పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.ఈ వాస్తవం మనందరినీ ఆత్మపరిశీలన చేసుకునేలా చేయాలి. ఈ సవాళ్లను అధిగమించడానికి, మనం కేవలం సాంకేతికతపై ఆధారపడకుండా, మనసు పెట్టి సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. నేల కోత సమస్యను తగ్గించడానికి అడవులను పెంచడం, గట్ల నిర్మాణం వంటి పద్ధతులను మనం జాతీయ ఉద్యమంలా చేపట్టాలి. సేంద్రియ కార్బన్ కొరతను తీర్చడానికి పంట అవశేషాలను తగులబెట్టకుండా నేలలోనే కలిపేయాలి. పశువుల ఎరువు, జీవామృతంవంటి సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి. ప్రభుత్వం ఇచ్చే నేల ఆరోగ్య కార్డులను తప్పనిసరి చేసి, దాని ఆధారంగానే రైతులు ఎరువులు వాడేలా కఠిన నిబంధనలు పెట్టాలి. అప్పుడే పోషకాల అసమతుల్యత తగ్గుతుంది. నీటి యాజమాన్య సమస్యల పరిష్కారానికి బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి నీటిని ఆదా చేసే పద్ధతులను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలి. చిన్న రైతులను సంఘాలుగా ఏకం చేసి, వారికి నిరంతరంగా శిక్షణ ఇవ్వడం ద్వారానే మార్పు సాధ్యమవుతుంది. మన వ్యవసాయ రంగ సుదీర్ఘ విజయం, దేశ ఆహార భద్రత పూర్తిగా నేల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతులు, ముఖ్యంగా ప్రతి పౌరుడు సమష్టిగా ఈ సాంకేతిక, విధాన పరమైన పరిష్కారాలను అమలు చేసినప్పుడే మన వ్యవసాయ నేల దీర్ఘకాలికంగా సారవంతంగా ఉంటుంది.నాణ్యమైన నేలనే ఆరోగ్యకరమైన పంటలకు, పౌష్టికాహారానికి, సుస్థిర ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. నేల సంరక్షణ అనేది కేవలం రైతు బాధ్యత మాత్రమే కాదు. ఇది మనందరి భవిష్యత్తు కోసం మనం చేపట్టాల్సిన జాతీయ కర్తవ్యం!. ●



ఢిల్లీలో పేరుకుపోయిన పొగమంచు మధ్య చిక్కుకున్న వాహనాలు

# వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు

## ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకి క్షీణిస్తుంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. వాయుకాలుష్యం అరికట్టేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యంపై గురువారం ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనలు తెలిపాయి. మాస్కులు ధరించి ప్రధాని ప్రకటనలు చేయడం ఆపి, చర్యలు చేపట్టడంపై దృష్టి పెట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సమస్యపై పార్లమెంటులో చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఇందులో సోనియాగాంధీతో పాటు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. అనంతరం సోనియా విలేకరులతో మాట్లాడుతూ వాయు కాలుష్యంతో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు అవస్థలు పడుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ డిమాండ్ చేశారు. ఎలాంటి వాతావరణాన్ని ఆస్వాదించాలి. బయట కాలుష్య పరిస్థితులు చూడండి. సోనియాగాంధీ చెప్పినట్లు పిల్లలు ఊపిరి పీల్చుకోలేకపోతున్నారు. అనేకమంది వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. ఏటా ఈ పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ ప్రభుత్వం ప్రకటనలు చేయడం తప్ప, చర్యలు తీసుకోవడంలేదు. దీనిపై తక్షణం చర్యలు తీసుకోవాలి. ఇది రాజకీయ సమస్య కాదు. ప్రజలు ఇబ్బందిపడుతున్నారు అని అన్నారు. పార్లమెంట్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతున్న తరుణంలో వాయుకాలుష్యంపై చర్చ జరపాలంటూ కాంగ్రెస్ ఎంపిలు కొందరు నోటీసులు జారీ చేశారు. ఇందులో పార్టీ ఎంపి మాణికం ఠాగూర్ మాట్లాడుతూ వాయు కాలుష్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా సలహాలు ఇస్తోందని మండిపడ్డారు. కాలుష్యం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై విమర్శలు గుప్పించారు.

# మోడీజీ! ఇదేం సంప్రదాయం

## - విదేశీ ప్రతినిధులను ప్రతిపక్ష నేతలు కలవకూడదా? : లోక్‌సభలో విపక్ష నేత రాహుల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** విదేశీ ప్రతినిధులు భారత పర్యటనకొచ్చినప్పుడు ఇక్కడి ప్రతిపక్ష నేతలతో సమావేశం కావడం సంప్రదాయంగా వస్తోంది. కానీ మోడీ ప్రధాని అయ్యాక సరికొత్త సంప్రదాయానికి తెరతీశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. విదేశీ ప్రతినిధులు భారత్‌కు వచ్చినప్పుడు ప్రతిపక్ష నేతతో సమావేశం కాకుండా కేంద్రం అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశ పర్యటనకు కొన్ని గంటల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్లమెంట్ వెలుపల రాహుల్‌గాంధీ మీడియాతో... గతంలో విదేశీ ప్రతినిధులు దేశానికి వస్తే ప్రతిపక్ష నాయకుడితో సమావేశమవడం ఒక సంప్రదాయంగా ఉండేదని గుర్తుచేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ఈ పద్ధతి కొనసాగిందని తెలిపారు. అయితే, ప్రస్తుత మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ సంప్రదాయాన్ని పక్కనపెట్టిందని ఆరోపించారు. "విదేశీ ప్రతినిధు లతో మమ్మల్ని కలవకుండా ప్రభుత్వం అడ్డుకుంటోంది. ప్రతిపక్ష నేతతో మాట్లాడొద్దని వారికి సూచిస్తోంది. ప్రభుత్వం తన అభద్రతాభావం కారణంగానే ఇలా చేస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఈ దేశానికి కేవలం ప్రభుత్వమే కాదని, ప్రతిపక్షం కూడా ప్రజల గొంతుక అని ఆయన అన్నారు. జాతీయ అంశాలపై ప్రతిపక్షాల అభిప్రాయాలకు కూడా విలువ ఇవ్వాలని సూచించారు. ప్రధాని మోడీ, విదేశాంగ శాఖ దీనికి అనుమతించడం లేదని ఆయన స్పష్టం చేశారు.

**మోడీ విధానాలతో రూపాయి పతనం : ఖర్గే**

**- మోడీ సమాధానమివ్వాలి: ప్రియాంకగాంధీ**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే రూపాయి విలువ పతనమవుతోంది. ప్రపంచంలోనే మన కరెన్సీకి విలువ లేకుండా పోయిందని ఎఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు ప్రభుత్వ ఆర్థిక విధానాలే కారణమని ఆరోపించారు. గురువారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ "మోడీ ప్రభుత్వ విధానాల వల్లే రూపాయి బలహీనమవుతోంది. ఆ విధానాలు సరైనవి అయితే, రూపాయి పడిపోయేది కాదు. ఇది మన ఆర్థిక పరిస్థితి బాగోలేదని చూపిస్తోంది. మనం ఏది కావాలంటే అది చెప్పుకోవచ్చు, ఎంతైనా పొగడవచ్చు. కానీ రూపాయి పతనం దేశ నిజమైన ఆర్థిక పరిస్థితిని వెల్లడిస్తుంది. ప్రపంచంలో మా కరెన్సీకి విలువ లేదని ఇది స్పష్టం చేస్తోంది. 2014కు ముందు రూపాయి విలువ ఎందుకు పడిపోయిందో సమాధానాలు చెప్పాలని మోడీ ప్రశ్నించారు. ఈ రోజు మేం కూడా ప్రధాని మోడీని అదే ప్రశ్నిస్తున్నాం. ఆయన దీనికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది" అని ఖర్గే అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపాయి పడిపోయినప్పుడు బీజేపీ చేసిన విమర్శలను గుర్తుచేశారు. "అప్పుడు విమర్శించారు కదా ఇప్పుడు వారి సమాధానం ఏమిటి?" అని ప్రియాంక గట్టిగా ప్రశ్నించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కేంద్రం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఐఎంఎఫ్ ఒత్తిడితో అమ్మకానికి పాక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్



**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఒత్తిడితో తమ జాతీయ విమానయాన సంస్థ పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ ప్రైవేటీకరించేందుకు సిద్ధమైంది. ఈ విమానయాన సంస్థలో 51 శాతం నుంచి 100 శాతం వాటాల అమ్మకానికి ఈ నెల 23న బిడ్డింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రక్రియను మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. ఐఎంఎఫ్ నుంచి 7 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీ పొందేందుకు పీఐఏ ప్రైవేటీకరణ అనేది ఒక ప్రధాన షరతు. గత రెండు దశాబ్దాల్లో పాకిస్థాన్‌లో జరుగుతున్న అతిపెద్ద ప్రైవేటీకరణ ప్రక్రియ ఇదే కావడం గమనార్హం. ఈ బిడ్డింగ్ కోసం నాలుగు కంపెనీలు అర్హత సాధించాయి. వాటిలో లక్కీ సిమెంట్ కన్సార్షియం, ఆరిఫ్ హబీబ్ కార్పొరేషన్ కన్సార్షియం, ఎయిర్ బ్లూ లిమిటెడ్‌తో పాటు పాక్ సైన్యం నియంత్రణలో ఉండే ఫౌజీ ఫౌండేషన్‌కు చెందిన ఫౌజీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్ కూడా ఉండటం చర్చనీయాంశమైంది. సంవత్సరాలుగా ఆర్థిక దుర్వినియోగం, అవినీతి, రాజకీయ నియామకాలతో పీఐఏ భారీ నష్టాల్లో మునిగిపోయింది. 2020లో 30 శాతం మంది పైలట్లు నకిలీ లైసెన్సులతో విమానాలు నడుపుతున్నారనే కుంభకోణం బయటపడటంతో సంస్థ ప్రతిష్ఠ పూర్తిగా దెబ్బతింది. ఈ కారణంగా యూరప్, అమెరికా, యూకే వంటి దేశాలు పీఐఏ విమానాలపై నిషేధం విధించాయి. దీంతో సంస్థ ఆర్థికంగా మరింత కుదేలైంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టేందుకే మళ్లీ అప్పులు చేయాల్సిన దుస్థితిలో ఉన్న పాకిస్థాన్, ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గి తన జాతీయ విమానయాన సంస్థను అమ్మకానికి పెట్టింది.

# హెచ్-1బి వీసాదారులకు 'వెట్టింగ్' కష్టాలు

## ఆ సెట్టింగ్‌ను 'పబ్లిక్'లో ఉంచాల్సిందే!




**వాషింగ్టన్, డిసెంబరు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి హెచ్1-బి వీసా జారీపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నెలల క్రితం హెచ్-1బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచిన ట్రంప్ యంత్రాంగం.. తాజాగా వెట్టింగ్ నిబంధనలు మరింత కఠినతరం చేసింది. ఆ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి లింక్డిన్ పేజీలు, రెజ్యూమోలను సమీక్షించాలని దౌత్యవేత్తలకు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలు ఇచ్చింది. వాక్ స్వాతంత్ర్యం అణచివేసేలా సెన్సార్‌షిప్‌ను అమలు చేసేందుకు గతంలో పనిచేసినట్లు తేలినా వారి వీసాలను తిరస్కరించవచ్చని స్టేట్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన మెమో వెల్లడి చేస్తోంది. ఈ నెల 2న అన్ని అమెరికా దౌత్య కార్యాలయాలకు వెట్టింగ్ ఆదేశాలు వెళ్లాయి. వాటి ప్రకారం.. హెచ్-1బితోపాటు హెచ్-4 వీసాదారులు రెజ్యూమో, లింక్డిన్ ప్రొఫైళ్లను సమీక్షించాలి. వారు అసత్య ప్రచారం, కంటెంట్ నియంత్రణ, ఫ్యాక్ట్ చెకింగ్, ఆన్‌లైన్ సేఫ్టీ వంటి విభాగాల్లో పనిచేశారు..? అని గమనిస్తారు. ఈ నెల 15 నుంచి ఈ సమీక్ష జరగనుంది. విద్యార్థులు, ఎక్స్‌ఛేంజ్ విజిటర్ల పైగా ఈ పరిశీలన ఉండనుంది. ఈ వీసాలకు దరఖాస్తు చేసుకున్న వారు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రైవసీ సెట్టింగ్‌లను పబ్లిక్ చేయాలని యుఎస్ యంత్రాంగం ఆదేశించింది. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక అర్హత అని, అదొక హక్కు కాదని.. దేశ భద్రతకు ముప్పు కలిగించే దరఖాస్తుదారుల్ని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని స్క్రీనింగ్ చేస్తామని వెల్లడించింది. ఇది జాతీయ భద్రతా నియమని పేర్కొంది. యుఎస్ కంపెనీలు నిపుణులైన కార్మికులను నియమించుకునేందుకు హెచ్-1బి ప్రోగ్రామ్ అనుమతిస్తుంది. ఈ వీసాల ద్వారా అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న వారిలో ఎక్కువ భారత్, చైనాకు చెందినవారే. సోషల్ మీడియా వెట్టింగ్.. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేస్తారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఇదిలా ఉంటే.. హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బి వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ స్పష్టతనిచ్చింది. అలాగే అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బి వీసాకు దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది.

# యాసిడ్ దాడి కేసు విచారణ 16యేళ్లు!

## దేశానికే సిగ్గుచేటు.. పెండింగ్ కేసుల వివరాలివ్వండి

## హైకోర్టులకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** యాసిడ్ దాడి కేసు విచారణ 16ఏళ్లుగా కొనసాగుతుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఇది న్యాయ వ్యవస్థను అపహాస్యం చేయడమేనని పేర్కొంది. యాసిడ్ దాడి కేసులలో జాప్యం తగదు అని వ్యాఖ్యానించింది. దేశంలోని అన్ని హైకోర్టులలో పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల విచారణలపై నాలుగు వారాల్లోగా సమాచారం అందించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. ఢిల్లీలో రోహిణి కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఓ యాసిడ్ దాడి కేసును సుప్రీం విచారిస్తూ చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయమాలా బాగ్చితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. 2009 నుంచి ఆ కేసు రోహిణి కోర్టులో ఉందని, ఇది న్యాయ వ్యవస్థను పరిహాసం చేయడమే అవుతుందని ధర్మాసనం చెప్పింది. ఇది చాలా సిగ్గుచేటు అంశమని, దేశ రాజధానిలో ఓ కేసు ఇంత కాలం పెండింగ్‌లో ఉంటే, మరి ఎవరు దీన్ని పరిష్కరిస్తారని, దేశానికే సిగ్గుచేటు అని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రభుత్వ పథకాలను పొందేందుకు యాసిడ్ బాధితులను దివ్యాంగులుగా గుర్తించాలని మాలిక్ చేసిన అభ్యర్థనను కేంద్రం పరిశీలించాలన్నారు.

# ఉక్రెయిన్‌లోని రష్యా ధాన్యాగారంపై బాంబుదాడి

క్యీవ్, డిసెంబరు 4: రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. తాజాగా ఉక్రెయిన్‌లోని వోవ్‌చాన్స్క్‌లో రష్యాకు చెందిన కీలకమైన డ్రోన్ కంట్రోల్ మరియు కమ్యూనికేషన్ కేంద్రాన్ని ఉక్రెయిన్ వైమానిక దళం విజయవంతంగా ధ్వంసం చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒక ధాన్యాగారం పై అంతస్తులలో మాటువేసిన రష్యన్ డ్రోన్ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్‌కు చెందిన సుఖోయ్27 ఫైటర్ జెట్ ఆకాశం నుంచి బాంబును జారవిడిచింది. అది నేరుగా లక్ష్యాన్ని ఛేదించడంతో భారీ పేలుడు సంభవించి, దట్టమైన పొగ, శిథిలాలు గాల్లోకి ఎగిరిపడ్డాయి. ఈ దాడిలో సుమారు 226 కిలోల (500 పౌండ్లు) బరువున్న జీబీయూ62 జేడీఏఎంఈఆర్ ప్రెసిషన్ గ్లైడ్ బాంబును ఉపయోగించినట్లు నిపుణులు గుర్తించారు. ఈ బాంబు జీపీఎస్ సాయంతో తనంతట తానే లక్ష్యాన్ని గుర్తించి ఛేదించగలదు. గ్లైడ్ కిట్ ఉండటం వల్ల, ఫైటర్ జెట్ లక్ష్యానికి చాలా దూరం నుంచే దీనిని ప్రయోగించే వీలుంటుంది. ఉక్రెయిన్ వద్ద ఉన్న పాత సోవియట్ కాలం నాటి మిగ్29 జెట్‌లలో కూడా పనిచేసేలా ఈ బాంబులను మార్పులు చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది.

ఇదిలా ఉండగా, రష్యా దళాలు చుట్టుముట్టిన మిర్నోగ్రాడ్ పట్టణం తీవ్రంగా ధ్వంసమైనట్లు అసోసియేటెడ్ ప్రెస్ విడుదల చేసిన డ్రోన్ ఫుటేజీలో స్పష్టంగా కనిపించింది. ఆ పట్టణాన్ని భూమిపై నుంచి పూర్తిగా తుడిచిపెట్టేందుకు రష్యా ప్రయత్నిస్తోందని ఉక్రెయిన్ సైనికాధికారి ఒలెక్సీ హోడ్జెంకో ఆరోపించారు. అక్కడి సైనికులకు ఆహారం, నీరు అందించేందుకు ఉక్రెయిన్ గ్రౌండ్‌రోబోట్ డ్రోన్‌లను ఉపయోగిస్తోంది.

# సంక్షిప్తంగా..

## సౌదీ లాటరీలో కేరళ వ్యక్తికి రూ.61.37 కోట్లు

**దుబాయి, డిసెంబరు 4:** సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారతీయుడిని అదృష్టం వరించింది. కేరళకు చెందిన పీవీ రాజన్, అబుదాబిలో నిర్వహించిన బిగ్ టికెట్ లక్కీ డ్రాలో 25 మిలియన్ దిర్హామ్‌లు (భారత కరెన్సీలో సుమారు రూ.61.37 కోట్లు) గెలుచుకున్నారు. 15 సంవత్సరాలుగా లాటరీ టికెట్లు కొనుగోలు చేస్తున్న ఆయనకు ఎట్టకేలకు ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. వివరాల్లోకి వెళ్తే, పీవీ రాజన్ 282824 నంబర్‌తో లాటరీ టికెట్‌ను కొనుగోలు చేశారు. తాజాగా నిర్వహించిన సిరీస్ 281 డ్రాలో ఆయన టికెట్‌కే మొదటి బహుమతి లభించింది. లాటరీ నిర్వాహకులు ఫోన్ చేసి ఈ శుభవార్తను అందించగా రాజన్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తనకు చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రైజ్ మనీని తాను ఒక్కడినే వుంచుకోనని, తన 15 మంది సహోద్యోగులతో సమానంగా పంచుకుంటానని ఆయన ఉదారంగా ప్రకటించారు.



## ఇండిగో విమానానికి బాంబు బెదరింపు




**అహ్మదాబాద్, డిసెంబరు 4:** సౌదీ అరేబియా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో, దానిని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కూడిన 6ఈ58 విమానం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానం గాల్లో ఉండగానే ఇండిగోకు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. అహ్మదాబాద్ సమీప విమానాశ్రయం కావడంతో, ముందు జాగ్రత్త చర్యగా అధికారులు విమానాన్ని అక్కడికి మళ్లించారు. ల్యాండింగ్ అనంతరం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) సిబ్బంది, స్థానిక పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.

## సుష్మాస్వరాజ్ భర్త కన్నుమూత!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 4:** మిజోరం మాజీ గవర్నర్, బిజెపి దివంగత నేత సుష్మా స్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ (73) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమార్తె బన్సూరీ స్వరాజ్ వెల్లడించారు. 1952 జులై 12న హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్‌లో జన్మించిన స్వరాజ్ కౌశల్ 37 ఏళ్ల వయసులోనే మిజోరం గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయన భార్య సుష్మాస్వరాజ్ ఢిల్లీ ముఖ్య మంత్రిగా, విదేశాంగమంత్రిగా సేవ లందించారు. 2019 ఆగస్టు 6న ఆమె మరణించారు.

## అమెరికాలో పాక్ ఉగ్రసానుభూతిపరుడి అరెస్ట్



**డెలావేర్;(యుఎస్),డిసెంబరు 4:** యూనివర్సిటీ ఆఫ్ డెలావేర్‌లో చదువుతున్న లుఖ్‌మాన్ ఖాన్‌ను గతనెల 24న అమెరికా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక పార్కులో పికప్ ట్రక్కులో అనుమానాస్పదంగా కనిపించడంతో అధికారులు వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ సమయంలో వాహనంలో ఒక గ్లాక్ హ్యాండ్‌గన్, దానికి అమర్చిన 27 రౌండ్ల మ్యాగజైన్, సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌గా మార్చే కన్వర్షన్ కిట్, అదనంగా మరో మూడు లోడెడ్ మ్యాగజైన్లు, బుల్లెట్ ప్రూఫ్ ప్లేట్, చేతిరాతతో ఉన్న ఒక నోట్‌బుక్‌ను గుర్తించారు. అందులో ఆయుధాల వివరాలు, ఎలా ఉపయోగించాలి, ఎలా తప్పించుకోవాలి రాసి ఉన్నాయి.

## మళ్లీ విజృంభిస్తున్న మలేరియా

**జెనీవా, డిసెంబరు 4:** ప్రపంచదేశాల్లో మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. 2024లో దాదాపు 28.2 కోట్ల మంది మలేరియా బారిన పడగా, 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. గురువారం విడుదల చేసిన ఈ నివేదిక, మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు డ్రగ్ రెసిస్టెన్స్ (మందులకు లొంగని తత్వం) పెద్ద ముప్పుగా పరిణమించిందని హెచ్చరించింది. గతేడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 90 లక్షలు పెరిగింది.

# బిఎల్‌ఒలపై ఒత్తిడి వద్దు

## అదనపు సిబ్బందిని నియమించండి: రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** "ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బూత్ లెవల్ అధికారుల(బిఎల్‌ఒ)పై ఒత్తిడి సరికాదు. బిఎల్‌ఒల పనిగంటలను తగ్గించేందుకు అదనపు సిబ్బందిని నియమించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. తక్షణమే ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి" అని సుప్రీంకోర్టు ఆదేశించింది. బిఎల్‌ఒలపై పనిభారం తగ్గించేందుకు అదనంగా సిబ్బందిని నియమించాలని ఆదేశించింది. ఎన్నికల కమిషన్ జారీ చేసిన సర్ ప్రక్రియలో విధుల నుంచి మినహాయింపు కావాలంటూ స్పష్టమైన కారణాలు చెప్పిన బిఎల్‌ఒల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. వారి స్థానంలో సమర్థులైన అధికారులు, ఇతర సిబ్బందిని కేస్ టూ కేస్ ఆధారంగా నియమించాలని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైతే అదనపు సిబ్బందిని కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంది. తమిళ నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ నేత విజయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారించింది. బిఎల్‌ఒలుగా తమ విధులను నిర్వర్తించడంలో విఫలమైన అధికారులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 32 ప్రకారం పని ఒత్తిడి కారణంగా విధులు నిర్వర్తించలేని బిఎల్‌ఒలపై ఎన్నికల కమిషన్ క్రిమినల్ చర్యలు తీసుకుంటుందని టివికె పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది.

# ముందు ఇండియా రండి తర్వాత మీ కేసు వింటాం

## - మాల్యాకు బాంబే హైకోర్టు చురకలు

## - విజయ్ పిటిషన్ విచారణ 23కు వాయిదా

**ముంబై, డిసెంబరు 4:** "ఎక్కడో ఉండి పిటిషన్‌పై సత్వర విచారణ చేయాలనడం కాదు, ముందు మీరు భారత్‌దేశానికి రండి. ఆ తరువాత మీ కేసును వింటాము" అని విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు చురకలంటించింది. పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించడంపై సవాల్ చేస్తూ వ్యాపారవేత్త విజయ్ మల్యా దాఖలు చేసిన పిటిషన్ గురువారం చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, పిటిషనర్ విజయ్ మాల్యా ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని పేర్కొనడంతో చీఫ్ జస్టిస్ స్పందించి... "మీరు ఇక్కడి రండి, అప్పుడు తాము మీ వాదన వింటాము. అతను ఎప్పుడు వస్తాడనే దానిపై సూచనలు తీసుకోండి. మీరు మమ్మల్ని సంతృప్తిపరిచే వరకు స్టే లేదు" అని అన్నారు. ఈ పిటిషన్ తాము విచారించగలమా లేదా అనే దానిపై తమకు సందేహాలున్నాయంటూ విచారణకు డిసెంబర్ 23కు వాయిదా వేసింది.

# గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికే టాటాల అత్యధిక విరాళాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** సార్వత్రిక ఎన్నికల సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి విరాళాలు వెల్లువెత్తాయి. ప్రముఖ టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ (పీఈటీ) నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో బిజెపికి ఏకంగా రూ.757 కోట్లు అందాయి ఈ ట్రస్ట్ మొత్తం 10 రాజకీయ పార్టీలకు రూ.914 కోట్లు పంచగా, అందులో దాదాపు 83 శాతం నిధులు ఒక్క బిజెపి ఖాతాలోకే వెళ్లడం గమనార్హం. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ప్రకారం ఇదే ట్రస్ట్ నుంచి కాంగ్రెస్ పార్టీకి రూ.77.3 కోట్లు (8.4 శాతం) మాత్రమే అందాయి. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ), శివసేన, బీఆర్ఎస్, బీజేడీ, జేడీయూ, ఎల్జేపీ, డీఎంకే పార్టీలకు పీఈటీ తలా రూ.10 కోట్ల చొప్పున విరాళాలు అందించింది. ఈ నిధులన్నీ 15 టాటా గ్రూప్ కంపెనీల నుంచే వచ్చినట్లు ట్రస్ట్ వెల్లడించింది. టాటా సన్స్ (రూ.308 కోట్లు), టీసీఎస్ (రూ.217 కోట్లు), టాటా స్టీల్ (రూ.173 కోట్లు) ప్రధాన దాతలుగా ఉన్నాయి. మరోవైపు, కాంగ్రెస్ పార్టీకి 2024-25లో వివిధ ట్రస్టులు, సంస్థల ద్వారా మొత్తం రూ.517.37 కోట్లు విరాళాలుగా అందాయి. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి అత్యధికంగా రూ.216. 33 కోట్లు అందాయి. సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేసిన నేపథ్యంలో రాజకీయ పార్టీలకు నిధులు సమ కూర్చడంలో ఎలక్టోరల్ ట్రస్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# ఐదు వేల మంది.. 40 నిమిషాల 'ఆత్మాహుతి' శిక్షణ!

## విస్తరిస్తున్న జైషే మహిళా బ్రిగేడ్

**ఇస్లామాబాద్, డిసెంబరు 4:** ఎర్రకోట పేలుడు ఘటనలో జైషే మహిళా విభాగం కుట్రలు తెరపైకి వచ్చాయి. ఈ పేలుడు కుట్రలో కీలక భాగస్వామి అయిన డా. షాహీన్ షాహిద్ జైషే మహమ్మద్ మహిళా విభాగం 'జమాత్ ఉల్ మొమినాత్' సభ్యురాలని దర్యాప్తు వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్రిగేడ్‌కు సంబంధించి మరిన్ని కీలక విషయాలు బయటికొచ్చాయి. ఇప్పటివరకు ఈ విభాగంలో 5000 మందికిపైగా చేరినట్లు తెలిసింది. దీనిపై జైషే చీఫ్ మసూద్ అజార్ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్టోబరు 8 నుంచి జైషే ప్రధాన కార్యాలయంలో ఈ బ్రిగేడ్ కోసం నియామకాలు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, కొట్లీ, ముజఫరాబాద్ ప్రాంతాల నుంచి మహిళలను నియమించుకున్నట్లు తెలిపాయి. వీరికి ప్రతిరోజూ 40 నిమిషాల పాటు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తున్నారట. ఐసిస్, హమాస్, ఎల్‌టిటిఇ తరహాలో మహిళలతో ఆత్మాహుతి దాడులకు సిద్ధమయ్యేలే వీరిని ప్రేరేపిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఒక్కో మహిళ నుంచి రూ. 500 చొప్పున విరాళాల కింద సేకరిస్తున్నట్లు సేకరిస్తున్నట్లు సమాచారం జైషేలో పురుష ఉగ్రవాదుల తరహాలోనే వీరికి కూడా కఠిన శిక్షణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ బ్రిగేడ్‌లో చేరే వారికి రూల్స్ కూడా కఠినంగా ఉన్నాయట. భర్త లేదా కుటుంబసభ్యుడు మినహా తెలియని ఏ పురుషుడితోనూ మాట్లాడొద్దని వీరికి ఆంక్షలు పెట్టినట్లు సమాచారం.



ఈ మహిళా విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నాయకురాలు. ఇక, ఆన్‌లైన్ క్లాసులకు అఫీరా బిబి నేతృత్వం వహిస్తున్నట్లు సమాచారం.

# జూట్ మిల్లుల కార్మికులకు న్యాయం చేయండి..

## కేంద్ర మంత్రికి ఏలూరు ఎంపీ విజ్ఞప్తి.



ఏలూరు... ప్రభాతవార్త : ఏలూరు, కొత్తూరులో మూతపడిన జూట్ మిల్ కార్మికులకు న్యాయం చేయాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరారు. ఏలూరు, కొత్తూరులోని శ్రీకృష్ణ జ్యూట్ మిల్స్ కు చెందిన రెండు యూనిట్లు అకస్మాత్తుగా మూసి వేయటంతో దాదాపు 5వేల మంది కార్మికులుహా నిరుద్యోగులుగా మారిపోయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కార్మిక సంఘాల నేతలు ఇటీవల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌హా దృష్టికి తీసుకువచ్చారు. కొద్ది రోజుల క్రితం ఎంపీని కలిసిన కార్మిక ప్రతినిధులు ఎంప్లాయిమెంట్ స్టేట్ ఇన్సూరెన్స్ నుంచి తమకు రావాల్సిన నిరుద్యోగ భృతిపై కేంద్రంతో మాట్లాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రంతో మాట్లాడి న్యాయం జరిగేట్లు చూస్తానని వారికి ఎంపీ హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఆనంతరం మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిసి, జూట్ మిల్లుల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. వేలాది కార్మిక కుటుంబాల ఆవేదనను, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను మానవతా దృక్పథంతో అర్థం చేసుకోవాలని కోరారు. జూట్ మిల్లులు మూసివేసిన తేదీ నుంచి ఈఎస్ఐ ద్వారా వారికి రావాల్సిన నిరుద్యోగ భృతిని వెంటనే మంజూరు చేయించవలసిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రమంత్రి కోరారు. ఎంపీ విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి మన్సుఖ్ మాండవీయ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జూట్ మిల్లు కార్మికులకు రావలసిన ఇ.ఎస్.ఐ.హా అన్‌ఎంప్లాయిమెంట్ బెనిఫిట్ కోసం ఢిల్లీ స్థాయిలో తీవ్రంగా కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కిహా ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు, ఇతర కార్మిక నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## రానున్న గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేసేలా

# దశలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.







ఏలూరు పోలవరం ప్రభాతవార్త :ఆంధ్రుల జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టును ముందుగా నిర్ణయించిన గడువు 2027 డిసెంబరు కన్నా ముందుగానే, అదే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలు నాటికే పూర్తిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు పనులను, పురోగతిని ఆయన గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పవిత్ర గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేసే విధంగా అధికారులు, ఇంజనీరింగు నిపుణులు, నిర్మాణ ఏజెన్సీలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి ముందు ప్రాజెక్టు పరిధిలోని గ్యాప్ -1 లో ప్రధాన డ్యామ్ రాక్ ఫిల్లింగ్ పనులు, గ్యాప్ -2 లో డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు, కుడి కాలువ అనుసంధానం పనుల్లో భాగంగా జంట సొరంగాల్లో జరుగుతున్న క్లిష్టమైన లైనింగ్ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన సమాధానాలకు, గడువు ఆధారంగా జరుగుతున్న పనులకు పూర్తి సంతృప్తి చెందారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించి 2027 డిసెంబరు కంటే ముందుగా పుష్కరాలకు పూర్తి చేస్తే ఒక చరిత్ర సృష్టించిన వాళ్ళమవుతామని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ డయాఫ్రంవాల్ నేటికి 950 మీటర్లు నిర్మాణం జరిగి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. 2014-2019 హయాంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిన 72 శాతం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం 17 నెలల కాలంలో పూర్తి చేసిన 12 శాతం పనులు కలుపుకొని నేటికి పోలవరం ప్రాజెక్ట్ పనులు 88 శాతం పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. పోలవరం పనులు జగన్ 5 ఏళ్లలో 2శాతం చేస్తే, నేడు మొదటి ఏడాదిలోనే 12శాతం చేసినట్లు ఆయన చెప్పారు. క్లిష్టమైన టన్నెల్స్ లైనింగ్ తో ఉన్న రైట్ కనెక్టివిటీస్ 82 శాతం, లెఫ్ట్ కనెక్టివిటీస్ 62 శాతం పనులు పూర్తి చేశామన్నారు. బట్రస్ డ్యాం పూర్తి చేసి, వర్షా కాలం లో కూడా ప్రాజెక్టు పనులు ఆగకుండా వేగవంతం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. 18

7వ పేజీలో

# క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



తణుకు, డిసెంబర్ 4 ( ప్రభాత వార్త) : క్యాన్సర్ వ్యాధి వ్యాప్తిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటూ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. తణుకు స్వర్ణ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చిట్టూరి సుజాత ఆర్థిక సాయంతో గురువారం హైదరాబాదుకు చెందిన బసవతారం ఇండో అమెరికన్ ఇనిస్టిట్యూట్ సహకారంతో చేపట్టిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. క్యాన్సర్ ప్రాణాంతకమైన భయంకమైన వ్యాధి అని ప్రపంచవ్యాప్తంగా మహమ్మారిలా వ్యాప్తి చెందుతూ అనేక మంది ప్రాణాలు తీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో తొలి దశలోనే స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని గుర్తించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చని చెప్పారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు, జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవడం ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చన్నారు. క్యాన్సర్ లక్షణాలు ఉన్నప్పటికీ లేకపోయినప్పటికీ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను జయించవచ్చని చెప్పారు. బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మంది క్యాన్సర్ రోగులకు అండగా ఉంటూ పేద ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చుతున్నారని అన్నారు. తణుకు నియోజకవర్గంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా దాత చిట్టూరి సుజాతను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, జోన్ ఛైర్‌పర్సన్ కె.ఎన్.పద్మావతి, క్లబ్ అధ్యక్షులు బూరుగుపల్లి వెంకట్రావు, కార్యదర్శి సుంకవల్లి సూర్యకుమారి, కోశాధికారి గొరస దుర్గామహేష్, కూటమి నాయకులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# దివ్యాంగ చిన్న పిల్లలను పేరెంట్స్ చాలా జాగ్రత్తగా చూడాలి

## హెూమియో వైద్యురాలు రాజ్యలక్ష్మి



నరసాపురం ప్రభాతవార్త :ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నర్సాపురం హరిపేట లోని భవిత స్కూల్ లో యునైటెడ్ కాపువనితా క్లబ్ తరుపున దివ్యాంగులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్. ఇ. ఓ లు పుష్పరాజ్యం, మరో ఎమ్. ఇ ఓ జాన్ ప్రభాకర్ మాట్లాడుతూ దివ్యాంగులయిన ఈ చిన్నారులను చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరముందన్నారు. వారు మిగతా పిల్లల వలె కాకుండా మంచి తెలివి తేటలను దేవుడు వాళ్ళకిస్తాడని వాటిని వాళ్ళు సక్రమంగా వినియోగించుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాల నివారన్నారు. ముఖ్య అతిది , రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ యునైటెడ్ కాపు వనితాక్లబ్ ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల సౌజన్యంతో దివ్యాంగులకు బహుమతులు అందచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రత్యేకమయిన చిన్నారులను ఎక్కువ జాగ్రత్త తీసుకుని పెంచవల్సిన బాధ్యత తల్లిదే అన్నారు. దివ్యాంగులలో ఉన్న ప్రత్యేకతలను గుర్తించి ఆ దిశగా పిల్లలను ముందుకు తీసుకు వెళ్ళాలన్నారు. ఈ సందర్భంగా డా. రాజ్యలక్ష్మి ఉపాధ్యయురాలు శారదని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కాపు వనితాక్లబ్ అధ్యక్షురాలు బండి స్వర్ణలత, కార్యదర్శి రంగినీడి భరణి , కోశాధికారి సలాది మణికర్ణిక, ఆర్కవ్ వాణి, లక్ష్మి, కౌన్సిలర్ భవాని, మాజీ కౌన్సిలర్ చిన్నాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారిగా ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్డు.

## కేంద్ర మంత్రికి ఏలూరు ఎంపీ విజ్ఞప్తి.

ఏలూరు ప్రభాత వార్త : ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్డును నాలుగులైన్ల జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నానని కొద్ది రోజుల కిందట ఉంగుటూరు, గొల్లగూడెంలో జరిగిన సీఎం సభలో చెప్పిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదిశగా ఢిల్లీలో తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గురువారం కేంద్ర రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ను స్వయంగా కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ రోడ్డును గ్రీన్‌ఫీల్డ్ హైవేగా లేదా నాలుగులైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయవలసిందిగా కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఢిల్లీలో పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ను ఆయన కార్యాలయంలో కలిశారు. కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖలో ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్డు ప్రాధాన్యతను ఎంపీ వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఆక్వా ఉత్పత్తులు, క్వారీ పదార్థాలు మరియు ఇతర వస్తువులను రవాణా చేయడానికిహా ప్రధాన మార్గంగా ఉన్నప్పటికి, ప్రస్తుత రహదారి చాలా ఇరుకుగా ఉండి,హా ట్రాఫిక్ పరిమాణం మాత్రం చాలా ఎక్కువగా ఉండటం వల్ల వాహనదారులకు, సమీప గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఈహా రహదారిని విస్తరించవలసిన అవసరం ఉందని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. ఈ రహదారిని గ్రీన్‌ఫీల్డ్ హైవేగా లేదా నాలుగులైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసినట్లయితే ఈ ప్రాంతం యొక్క మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి, జిల్లాలోని ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీని పెంచి, సామాజిక ఆర్థిక వృద్ధికి చాలా ఉపయోగపడుతుందన్నారు. వీలైనంత త్వరగా సాధ్యాసాధ్యాల అధ్యయనం చేసి, సర్వే మరియు డీపీఆర్ తయారీని ప్రారంభించమని సంబంధిత అధికారులను ఆదేశించాల్సిందిగా ఎంపీ కేంద్రమంత్రిని కోరారు. ఈ సందర్భంగా భారతదేశ రహదారి మౌలిక సదుపాయాలను మార్చడంలో మంత్రి నితిన్ గడ్కరీ చూపిస్తున్న దార్శనికతకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇచ్చిన విజ్ఞప్తిని పరిశీలించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించి, ఈ రహదారి నూతన ప్రతిపాదన అయినందున అధికారులతో చర్చించి వీలైనంత త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు ఎంపీ కార్యాలయ వర్గాలు తెలియచేశాయి.



# విషనాగు కాటువేయడంతో బాలుడు మృతి



వేలేరుపాడు,డిసెంబర్ 4, ప్రభాత వార్త : విసనాగు కాటు వేయడంతో ఐదేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన వేలేరుపాడు మండలం రామవరం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రామవరం గ్రామానికి చెందిన మడకం దివాకర్ దీపిక దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నారు. వీరి కుమారుడు ఐదేళ్ల హన్సిక్ అంగనవాడి కేంద్రంలో విద్యాబుధులు నేర్చుకుంటున్నాడు. ఎప్పటిలాగే అంగనవాడి కేంద్రానికి వెళ్ళిన హన్సిక్ మధ్యాహ్నం సమయంలో అంగన్వాడీ కేంద్రానికి ఆనుకొని ఉన్న ఒక పాత ఇంటి వద్ద ఆటలాడు కొనుచుండగా అక్కడే ఉన్న రంధ్రంలో కదలిక గమనించిన బాలుడు చేయి పెట్టి చూడగా బాలుడు చేతిపై మూడుసార్లు త్రాచుపాము కాటు వేసింది. అంగనవాడి టీచర్ కు బాలుడు కాటు వేసిన విషయం చెప్పడంతో హుటాహుటిన మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం హాస్పటల్ కు రిఫర్ చేశారు. అప్పటికే ఆలస్యం కావడంతో విషం బాలుడికి ఒళ్లంతా ఎక్కడంతో మార్గం మధ్యలోనే బాలుడు మృతి చెందడం జరిగింది. ఈ ఘటనతో తల్లిదండ్రులు కన్నీరు మున్నేరుగా విలపించారు. రామవరం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# బాలత్రిపుర సుందరి అమ్మవారికి రూ 10 వేలు విరాళం



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త : భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి మకర పీఠం నిమిత్తం గురువారం దాతలు రూ 10 వేలు విరాళం అందించారు. పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి దేవస్థాన అర్చకులు ఖండవల్లి కేశవ చార్యులు, లక్ష్మి దంపతులు, వారి కుమారులు భవజ్ఞ లు రూ 10 వేలు విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి దాతలకు ఆశీర్వచనాలు అందించి సత్కరించారు. వెండి పీఠానికి దాతలందిస్తున్న సహకారానికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# శిశు గృహసంరక్షణ లో పిల్లలను శ్రద్దగా సాకాలి:కలెక్టర్ నాగరాణి

పాలకోడేరు డిసెంబర్ డిసెంబర్ 4 ప్రభాతవార్త: శిశు గృహ సంరక్షణలో ఉన్న పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో సాకాలనీ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాలకోడేరు మండలంలోని విస్సాకోడేరు గ్రామంలోఉన్న శిశు గృహ సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా శిశు గృహ సంరక్షణలో ఉన్న పిల్లలను ఎత్తుకుని ముద్దాడారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు, దత్తత ప్రక్రియ ఎంతవరకు వచ్చింది తదిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిశు గృహ సంరక్షణలో ఉన్న పిల్లలను శ్రద్ధగా చూడాలని ఈ సందర్భంగా తెలిపారు. జీరో టు ఆరు సంవత్సరాల వయసు లోపు కలిగిన పిల్లలు శిశు గృహ సంరక్షణలో ఉంచడం జరుగుతుందని, ప్రస్తుతం ఇద్దరు చిన్నారులు శిశు గృహంలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి,



ఐసిడిఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేష్, జెఎస్పి నాయకులు జుత్తిగ నాగరాజు, శిశు గృహ నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాన్సర్ పరీక్షా శిబిరాలు.

అత్తిలి- డిసెంబర్ 4 (ప్రభాతవార్త):అత్తిలి మండలంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల ఐదు నుండి తొమ్మిది వరకు ప్రత్యేక క్యాన్సర్ పరీక్షా శిబిరాలను ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు సిరగాని నాగేశ్వరరావు తెలిపారు. హైదరాబాదుకు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో ఈ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5న బల్లిపాడు, 6న కొమ్మర, 7 న అత్తిలి,8న మంచిలి, 9న ఆరవల్లి గ్రామాలలో శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాదు నుండి ప్రత్యేక వాహనంలో వచ్చి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లబ్ కార్యదర్శి చిట్టాల బాల కృష్ణ, కోశాధికారి వర్ధినీడి వెంకట శివ, పి ఆర్వో యాతం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

పాలకొల్లు ప్రభాతవార్త : రాష్ట్రంలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై 55 బస్తాల పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులను గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అధిక ప్రాధాన్యతని ఇస్తుందని విజయభాస్కర్ తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో మంత్రి రామానాయుడు కృషి వల్లనే పాడి రైతులకు ప్రభుత్వ 50 శాతం సబ్సిడీపై పశువుల దాన పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు,, పాముల రజిని కుమార్, అందే కోటి వీరభద్రం, నెక్కింటి ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు




మల్లికార్జునరావు, వీరమల్లు శ్రీనివాస్, తాళం అన్నపూర్ణ, గూడవల్లి సంజీవుడు, వాస భ్రమరాంబ, అందే ఈశ్వరరావు, కుక్కల విజయ్ కుమార్, వేండ్రపు బుద్దే శ్వరరావు, కొండేటి బుద్ధుడు, తొంట సుబ్బారావు, మద్యం శెట్టి శివ, తదితరు నాయకులు పాల్గొన్నారు

# సముద్ర సరిహద్దులను కాపాడడంలో నేవీ కీలక పాత్ర



నరసాపురం ప్రభాతవార్త :శ్రీ వై.ఎన్. కళాశాల లో ఎన్‌సిసి నేవల్ యునిట్, భారత నౌకాదళ దినోత్సవాన్ని దేశభక్తి భావంతో జరుపుకుంది. కార్యక్రమంలో 1971లో జరిగిన చారిత్రక 'ఆపరేషన్ ట్రైడెంట్'ను స్మరించుకుంటూ భారత నౌకాదళ వీరోచిత సేవలు మరియు విజయాలను ప్రతిబింబించారు. సెవెన్ ఆంధ్ర నావెల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమేండర్ చిట్టి రోహిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి క్యాడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ భారత సముద్ర సరిహద్దులను కాపాడడంలో నౌకాదళం యొక్క కీలక పాత్రను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణను పెంపొందించుకొని రక్షణ దళాలలో ప్రవేశించడం పై ఆలోచించాలని ఆయన సూచించారు. ఎన్‌సిసి క్యాడెట్లకు నేవీ డే సందర్భంగా సర్టిఫికెట్స్ మెడల్స్ కాలేజీ యాజమాన్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ కనకారావు గారు, గవర్నింగ్ బాడీ మెంబర్ ఆర్ వి సుబ్బారావు గారు, హెచ్ ఆర్ టి సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సి శ్రీనివాస్, డీన్ గంధం శ్రీనివాస్, సబ్ లెక్టనేంట్ జీ సునీత, సెవెన్ ఆంధ్ర నావల్ యూనిట్ సిఐ ధర్మరాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



# నేడే మెగా పేరెంట్స్-డే

పెనుమంట్ర-ప్రభాతవార్త,: మండలంలోని అన్ని పాఠశాలలలో మెగా పేరెంట్స్-డే నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఉంగరాల నాగేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల విధిగా హాజరు కావాలని కోరారు. ఈ పేరెంట్స్-డే లో విద్యార్థుల యొక్క ప్రగతిని సమీక్ష చేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం తల్లిదండ్రుల యొక్క సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు హాజరు కావాలన్నారు.

# సమాచార హక్కు నోటీసు బోర్డును సవరించరా?.



అత్తిలి- డిసెంబర్ 4 (ప్రభాతవార్త ): అత్తిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డులో పేర్కొన్న పేర్లు గతంలో పనిచేసిన అధికారులు చెందినవి ఉండటం తో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్రస్తుతం తాసిల్దార్ గా దనిక వంశీ పని చేస్తుండగా నోటీసు బోర్డులో గతంలో పనిచేసిన రామాంజనేయులు పేరునే కొనసాగిస్తున్నారు.అదేవిధంగా రెవిన్యూ డివిజనల్ అధికారి పేరు కూడా మార్చలేదు. భీమవరం నుండి తాడేపల్లిగూడెం డివిజన్ మారిన సమాచారం కూడా నోటీసు బోర్డులో లేదు. నోటీసు బోర్డు ను సవరించాలని ప్రజానీకం కోరుతున్నారు.

## రానున్న గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేసేలా..

నెలలు శ్రమించి నిర్మాణం చేసిన డయాఫ్రం వాల్ ను జగన్ ధ్వంసం చేస్తే , నేడు 900 కోట్లు ఖర్చు పెట్టి వచ్చే ఫిబ్రవరి కల్లా కొత్త డయాఫ్రం వాల్ ను పూర్తి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు చరిత్రలో ఒక్క ఏడాదిలోనే నిర్వాసితులకు 2వేల కోట్లు ఇచ్చి వారికి అండగా నిలబడిన ఘనత కూటమి ప్రభుత్వానికి, గౌర ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రూ.600 కోట్లతోఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తిచేసి 2026 సీజన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలిస్తామని స్పష్టం చేశారు. వైసిపి పాలనలో మంత్రులు, ముఖ్యమంత్రి జగన్ సైతం, పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో కూడా చెప్పలేమని చేతులెత్తేసిన చేతకానితనాన్ని మంత్రి నిమ్మల ఈ సందర్భంగా గుర్తు చేసి ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో విధ్వంసం మైన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏ రకంగా ట్రాక్ లో పెట్టారో కళ్లకు కట్టినట్లు వివరించారు. ప్రాజెక్ట్ లో ప్రధాన విభాగాల పనులు ఒకదాని తర్వాత ఒకటి కాకుండా సమాంతరంగా చేయటం,సమయం ఆదా చేయడం, సమర్థంగా చేయడం తమ ప్రభుత్వ ప్రత్యేకతగా రామానాయుడు స్పష్టం చేశారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా 2026 డిసెంబర్ నాటికి పూర్తి పరిహారం చెల్లించడం, కాలనీలు నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుని వడివడిగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. అలాగే పోలవరం ప్రాజెక్టు ఆధారంగా నిర్మిస్తున్న హైడల్ పవర్ ప్రాజెక్ట్ పనులు కూడా ప్రాజెక్టుతో పాటు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం చారిత్రక ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఎంతో సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, గౌరవ ప్రధాని మోడీకి, మాకు అనుక్షణం వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రామానాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రాజెక్టు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం ప్రాజెక్టు పనుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణ, పునరావాసంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ఘనంగా హనుమద్ వ్రతం

అత్తిలి- డిసెంబర్ 4 (ప్రభాత వార్త) అత్తిలి మండలంలో గల ఆంజనేయస్వామి వారి దేవాలయాలలో హనుమద్ వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అత్తిలి సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వద్ద గల పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆలయ అర్చకులు వాడపల్లి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు అల్లబాని అప్పారావు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం, పానకం వితరణ జరిపారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి-నాలి శ్రీను,



జీలుగుమిల్లి, డిసెంబర్-04, (ప్రభాతవార్త), మండలంలోని పి అంకంపాలెం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని స్థానిక ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు, సర్పంచ్ బుద్దా జ్యోతిరావు ప్రజలను కోరారు. గురువారం గ్రామంలోని ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని దుకాణాల యజమానులకు నోటీసులు సచివాలయం సిబ్బందితో కలిసి అందించారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగిస్తే కచ్చితంగా అపరాధ రుసుము విధిస్తామని పంచాయతీ సెక్రెటరీ కృష్ణమూర్తి తెలిపారు. పర్యవరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ సంచులను అందరూ విడనాడి, గుడ్డ సంచులను వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ కృష్ణ, మహిళ పోలీస్ సుబ్బలక్ష్మి, అన్నవరపు దుర్గారావు, టిడిపి పార్టీ సెక్రటరీ టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ వెంకటరావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, యూత్ లీడర్ దగ్గుమిల్లి ఆంజనేయులు, తోట బాలు, బుద్ధ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం,



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండలంలో ఆలమూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఉంగరాల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ప్రత్యేకంగా చూడవద్దని తెలిపారు. మనలో ఒకరిగా భావించి వారిలో మనోధైర్యాన్ని కలిగించినట్లయితే అన్ని రంగా ల్లో రాణిస్తారని తెలిపారు. దివ్యాంగులను చులకనగా చూడకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహిస్తే వారు సమాజంలో ఉన్నత శిఖరాలను అధిష్టిస్తారని తెలిపారు. భవిత నందు పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సునీతలను ఆయన అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత ప్రధానోపాధ్యాయులు జె రామలక్ష్మణరావు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లోకనాథ్ రెడ్డి, లక్ష్మీ, విజయలక్ష్మి, సునీత, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అత్తిలి– డిసెంబర్ 4( ప్రభాతవార్త ):అత్తిలి మండలం లక్ష్మీనారాయణ పురం ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ లో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఎన్. రమేష్ కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం వీరికి నెలకు 12,500 చెల్లిస్తారని తెలిపారు. ఐదు నెలలు కాలపరిమితికి పని చేయాల్సి ఉంటుందని అన్నారు. అర్హులైన వారు ఈనెల 5వ తేదీలోగా తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త :ఈనెల 13 తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ క్రిమినల్ కేసుల రాజీకి తీసుకున్న చర్యల గురించి చర్చించుటకు గురువారం 3వ అదనపు జిల్లా జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డా. బి.లక్ష్మీ నారాయణ అధ్యక్షతన పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంజరిగింది. కక్షిదారులకు రాజీ ప్రాముఖ్యత వివరించి స్వచ్ఛందంగా కేసులు రాజీ చేసుకునేలా ప్రయత్నం చేయమన్నారు. ఎక్సైజ్ కేసుల్లో నిబంధనలకు లోబడి కాంపౌండింగ్ ఫీజు కట్టి కేసు రాజీ చేసుకునే సౌకర్యం కల్పించిన విషయాన్ని కక్షిదారులకు తెలియజేసి కేసులు రాజీ అయ్యేలా చూడమన్నారు. అలాగే బెంచ్ కోర్టుల్లో పెండింగు కేసుల్లో కూడా రాజీకి కృషి చేయమన్నారు. పోలీసు అధికారులు తమ స్టేషన్ల పరిధిలో వున్న కేసుల రాజీకి ప్రయత్నం చేస్తామన్నారు. కేసు రాజీ చేసేటప్పుడు క్షేత్ర స్థాయిలో వున్న ఇబ్బందులను పోలీసు అధికారులు న్యాయమూర్తి దృష్టికి తీసుకు వచ్చారు. న్యాయమూర్తి ఆ ఇబ్బందులను అధిగమించడానికి సూచనలు చేసారు. ఈ సమావేశంలో సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్ బాబు, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.హనీష, బెంచ్ కోర్టు మేజిస్ట్రేట్ నాగరాజు, పోలీసు అధికారులు, కోర్టు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## అత్తిలి ఇన్చార్జి హెచ్ఎం గా రామారావు



అత్తిలి –డిసెంబర్ 4 (ప్రభాతవార్త ):మానవత అత్తిలి శాఖ కోశాధికారి ఉద్యోగరీత్యా ఉపాధ్యాయుడు కె.వి.రామారావు అత్తిలి మండలం నుండి విద్యార్థులను తీసుకునివెళ్ళి అమరావతి లోజరిగిన విద్యార్థుల మాక్ అసెంబ్లీ లో ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ నుండి ప్రశంసలు,జిల్లా కలెక్టర్ చే సత్కారం పొందారు.ఆయన మంచిలి ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అత్తిలి మానవత కార్యవర్గం మంచిలి హైస్కూల్ కు వెళ్ళి రామారావు కి అభినందనలు తెలియజేశారు.

## మావుళ్లమ్మ ఆలయంలో చాండీహెూమం



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతావార్త : భీమవరం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో శ్రీ మహాలక్ష్మి ప్రద మాసం లో వచ్చిన మార్గశిర పౌర్ణమి సందర్భంగాశ్రీ మహాలక్ష్మి అనుగ్రహం తో భక్తులు .సిరి సంపదలు పొందాలి అన్న సంకల్పంతోవిశేషమైన చండీహెూమం దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేదపారాయణ దారులు ఘనంగా నిర్వహించారు. ఈ హెూమం లో వందమంది పైగా పాల్గొన్నారని, పరోక్ష పద్ధతిలో కూడా మరి కొంతమంది పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ద మహాలక్ష్మి నగేష్ తెలి పారు. తీర్థ ప్రసాదాలు అందించిన అనంతరం మేళ తాళాలుతో చండీ హెూమం చేయుంచుకున్న భక్తులకు ప్రత్యేక దర్శనం చేయించామని చెప్పారు. అనంతరం అన్న సంతర్పణలో ప్రసాదాలు అందచేశారు.

## నందమూరు గురువులో ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవాలు



వీరవాసరం డిసెంబర్ 4 ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రసిద్ధి శ్రీరామ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానం వీరవాసరం మండలం నందమూరి గరువు గ్రామంలో ఉత్సవాలు డిసెంబర్ 3 నుంచి 15వ తారీకు వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ 13 రోజులు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన కళాకారులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడును. పౌరాణిక నాటకాలు కనుమారుగుతున్న సమయంలో నందమూరుగరువు ఉత్సవాలలో రాష్ట్రంలో ఎంతో కీర్తి పొందిన కళాకారులచే నాటకాలు నిర్వహిస్తారు. 15వ తేదీన లక్ష మందికి పైగా అఖండ అన్న సమారాధన నిర్వహిస్తామని కమిటీ వారు తెలియజేశారు. ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రత భంగం కలగకుండా వీరవాసరం పోలీసు వారు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ప్రేక్షకులకి, భక్తులకి అత్యవసర సమయాల్లో వైద్యం అందించడానికి భీమవరం వినాయక హాస్పిటల్ వారు ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. 13 రోజులపాటు విద్యుత్ అలంకరణలతో, వివిధ రకాల దుకాణాలతో తీర్థం నిర్వహిస్తారు. విద్యుత్ అలంకరణ చూడ్డానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి, పట్టణాల నుంచి భక్తులు వస్తారు. మొదటి రోజు ఉదయం స్థానిక శాసనసభ్యులు శ్రీ పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు ) ఊరేగింపు ప్రారంభిస్తారు. ఊరేగింపులో పలు రకాల వేషధారణలతో కళాకారులచే గుడి దగ్గర నుంచి వీరవాసరం సెంటర్ వరకు శృంగ వృక్షం గ్రామం వరకు ఊరేగిస్తారు. కొప్పినీడి శ్రీనివాసరావు, మేకల కొండ, ముద్రగడ ఏసు, దామోదర్ రావు, ఏపీఎస్ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ తెలియజేసింది.

# మానవతా ఆత్మీయ పలకరింపు



పెనుమంట్ర–ప్రభాతవార్త : మానవతా సభ్యులు పులవర్తి బాబ్జి పెద్ద కుమారుడు శ్రీ రంగనాథ్ ఆకస్మికంగా మృతి చెందారు. మానవతా సభ్యులు వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పులవర్తి శ్రీరంగనాథ్ మంచి స్నేహశీలి దాన హృదయుడు ఇతని మృతి మాకు వారి కుటుంబానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో మానవత జిల్లా కమిటీ సభ్యులు కొత్త సత్యనారాయణ మూర్తి, మండల ప్రెసిడెంట్ శీరం విశ్వనాథం, మండల చైర్మన్ కడలి సుబ్రహ్మణ్యం, రీజనల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, పూర్వపు అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి, పడాల జగన్నాథరెడ్డి, చిర్ల సూర్యనారాయణ రెడ్డి, సైకిల్ షాప్ కృష్ణారెడ్డి మొదలైన వారు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## మినీ షిరిడి మందిరానికి రూ 2 లక్షల విరాళం



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త :భీమవరం 14వ వార్డులోని శ్రీఅభయ సాయి ధ్యాన మందిరం (మినీ షిరిడి) అభివృద్ధి నిమిత్తం గురువారం దాతలు రూ 2 లక్షల విరాళాన్ని అందించారు. విశాఖపట్టణంకు చెందిన నిమ్మల సుబ్బారావు, నాగరత్నం జ్ఞాపకార్థం వారి మనవడు నిమ్మల గణేష్ సాయి సుబ్బారావు, శ్రావణి దంపతులు (లండన్) తరపున తండ్రి వెంకట రమణ, శారద సాయి దంపతులు రూ 2 లక్షల విరాళాన్ని అందించారు. మందిర అభివృద్ధికి సహకరించిన దాతలకు బాబావారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీషిరిడి సాయి సత్సంగ సేవా శ్రమం ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

# రాబోయే ఐదేళ్లలో రైతే రాజు



చాట్రాయి, డిసెంబర్ 4,ప్రభాతవార్త రైతులు పండించే ప్రతి పంట, ప్రతి గింజ మన రాష్ట్రానికి బలం అని రాబోయే ఐదేళ్లలో రైతును రాజునురాబోయే ఐదేళ్లలో రైతును రాజును చేసే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు.బుధవారం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతును రాజు ను చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే 5 విధానాలతో కూటమి ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోందని చెప్పారు. రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను వినియోగించుకొని వ్యవసాయాన్ని లాభసాటి చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల లోపు రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్న మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.కృష్ణా రావు పాలెం ఎం పీ టీ సీ చింతగుంట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులందరూ పాస్ బుక్ కు ఆధార్ ను తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ నాగమణి,డీ ఎం ఎం టీ కన్నమ్మ, ఐ సీ ఆర్ పీ మాధవి, పరసా శ్రీనివాస రావు, గవర వెంకటేశ్వర రావు, కంచు నరసింహారావు, బాల్ద రామకృష్ణ, కటకం రాంబాబు,చేనుబోయిన అప్పారావు, అచ్చన మల్లిఖార్జునరావు, బొట్టు దుర్గారావు, బన్నే శ్రీను, రైతులు, పీపీసీ సిబ్బంది, పీ ఏ సీ ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతి గర్వించదగిన గాయకుడు ఘంటసాల



భీమవరం డిసెంబర్ 4 ప్రభాతవార్త :జాతి గర్వించదగిన గాయకుడు ఘంటసాల అని, తెలుగు జాతి ఆరాధ్య గాయక సార్వభౌమ ఘంటసాల అని కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. సంగీత దర్శకుడు, నేపథ్య గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం భీమవరం మారుతీ టాకీస్ సెంటర్ లోని ఘంటసాల విగ్రహం వద్ద నిర్వహించారు. ముందుగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. త్రిమూర్తులు మాట్లాడుతూ తెలుగు పాటకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన ఘనత ఒక్క ఘంటసాలకు చెందుతుందన్నారు. బిజెపి సీనియర్ నాయకులు అల్లూరి సాయి దుర్గరాజు, శ్రీదాసాంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ త్రివిక్రమ్ మాట్లాడుతూ ఘంటసాల గానమృతం యుగాంతం వరకు చిరస్మరణీయమని, ఒకప్పటి సినీ రంగానికి ఘంటసాల గానం మరింత శోభనిచ్చిందని అన్నారు. కార్యక్రమ కన్వీనర్ అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఘంటసాల సినీ సంగీత ప్రవేశానికి మార్గ దర్శకులు అని, ఆనాటి అగ్రనటుల నటనతోపాటు ఘంటసాల గానం జీవం పోసిందని, ఘంటసాల జీవితం ధన్యమన్నారు. ఘంటసాల తన గానమృతంతో పండిత పామరులను పారవశ్యం చేసేవని, విదేశాలలో కూడా ఈనాటికీ ఘంటసాల పాటలను ఆదరిస్తున్నారన్నారు. అనంతరం అల్లూరి బంగారాజు వారి బంధువుల సహకారంతో యాత్రికులకు దుప్పట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో కంతేటి వెంకట్రాజు, మాజీ కౌన్సిలర్ విజ్జురోతి రాఘవులు, తామిరీ సాంబమూర్తి, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కొప్పర్తి విజయ్ కుమార్, గౌరమ్మ, గంధం రాధ, ఇయ్యపు మాధవి, తోనంగి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను.
ఫోన్:9704502377

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు



మొగల్తూరు డిసెంబర్ 4 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామంలో ఉన్న మండల విలీన విద్య వనరుల కేంద్రమునందు గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఉన్నమట్ల శామ్యూల్ జాన్ పాల్గొని, దివ్యాంగుల వేడుకలు యొక్క ఆవశ్యకత గురించి ఆయన తెలియజేశారు, కార్యక్రమంలో భవిత స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హనుమద్ వ్రత మహోత్సవములు




మొగల్తూరు డిసెంబర్ 4 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలం జగన్నాధపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయమునందు బుధవారం హనుమద్ వ్రత మహోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి, ప్రతిరోజు స్వామి వారికి ఉదయం సాయంత్రం కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు, ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు స్వీకరిస్తారు


## వైభవంగా కనకదుర్గమ్మ శోభనగిరి గట్టు ప్రదక్షణ



ఆగిరిపల్లి డిసెంబర్ 4 ప్రభాతవార్త : స్థానిక స్వయంభు కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారంఉదయం శోభనగిరి గట్టు ప్రదక్షణ భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు అర్చనలు అలంకరణ అష్టోత్తర శత నియమావళి పూర్తిచేసిన అనంతరం భవానీలు అయ్యప్పలు గోవింద మాలధారులు భక్తులు పెద్దఎత్తున పాల్గొని పల్లకీ సేవలో శోభనగిరి గట్టు ప్రదర్శన చేసి గ్రామోత్సవాన్ని జరిపారు. సాయంత్రం వీరభద్ర విన్యాసాలతో భవానీలు అయ్యప్పలు కలశ జ్యోతులు చేపట్టి ఉత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై శుభశేఖర్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయగా ఆలయ కార్యనిర్వహనాధికారిసిహెచ్ సాయి పర్యవేక్షించారు. గురు భవాని ఎన్ వెంకటేశ్వరరావు గురు స్వామినక్కనబోయిన శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో భవానీలు అయ్యప్పలు శివ స్వాములు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఏ ఆర్ అదనపు ఎస్పీగా మునిరాజు





ఏలూరు ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఏలూరు జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీగా జి. ముని రాజా గురువారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన గురువారంకార్యాలయంలో తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జి. ముని రాజా తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఏఆర్ వ్యవస్థలో ముందుగా ఆర్ఎస్ఐ గా 1992 లో ఎంపిక కాబడినట్లు, గ్రే హ్యాండ్స్ కర్నూలు, 2000 సంవత్సరములు రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందినట్లు కడప, అనంతపురం, టిటిడి విజిలెన్స్ అనంతపురం, 2010లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతిని పొంది తిరుపతి ఏఆర్, అనంతపురం, ఎస్.టి .ఎఫ్, మరియు కళ్యాణ్ డ్యాం పిటిసి నందు పనిచేసినట్లు, అదనపు ఎస్పీ ఏఆర్ గా పదోన్నతిని పొంది ఏలూరు జిల్లాలో పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు వారి యొక్క స్వస్థలం చిత్తూరు జిల్లా అని వారి యొక్క విద్యా అర్హత ఎంఏ అని, ఆర్ ఎస్ ఐ గా పోలీస్ వ్యవస్థ లో చేరి అంచెలంచెలుగా పదోన్నతి పొందుతూ ఉన్నత స్థానానికి చేరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ యొక్క ఆలోచనలకు అనుగుణముగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం (ఏఆర్) పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చారు. సిబ్బంది సమస్యలను ఎప్పటి కప్పుడు ఎస్పీ గారి యొక్క దృష్టి కి తెలియ చేసి సదరు సమస్యలను పరిష్కరించి, సిబ్బంది యొక్క పని తీరును మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు నీ ముని రాజా మర్యాద పూర్వకంగా కలిసినారు. ముని రాజా కి ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ ఆర్ ఐ సతీష్ ఆర్.ఎస్. ఐ లు నరేంద్ర, భాస్కర రావు, సత్యనారాయణ, వెంకటేశు మరియు అమరేశ్వర రావు లు ఏ ఆర్ ఎస్ ఐ లు పుష్పగుచ్ఛములు అందించి కలిసి జిల్లాలోని ఆధికారులు మరియు ఏఆర్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏ.ఆర్ అదనపు ఎస్పీ గా పదవి బాధ్యతలను స్వీకరించిన జి.ముని రాజా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ గౌరవ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఏలూరు జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీగా జి. ముని రాజా ఈరోజు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జి. ముని రాజా తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఏఆర్ వ్యవస్థలో ముందుగా ఆర్ఎస్ఐ గా 1992 లో ఎంపిక కాబడినట్లు, గ్రే హ్యాండ్స్ కర్నూలు, 2000 సంవత్సరములు రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందినట్లు కడప, అనంతపురం, టిటిడి విజిలెన్స్ అనంతపురం, 2010లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతిని పొంది తిరుపతి ఏఆర్, అనంతపురం, ఎస్.టి .ఎఫ్, మరియు కళ్యాణ్ డ్యాం పిటిసి నందు పనిచేసినట్లు, అదనపు ఎస్పీ ఏఆర్ గా పదోన్నతిని పొంది ఏలూరు జిల్లాలో పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు వారి యొక్క స్వస్థలం చిత్తూరు జిల్లా అని వారి యొక్క విద్యా అర్హత ఎంఏ అని, ఆర్ ఎస్ ఐ గా పోలీస్ వ్యవస్థ లో చేరి అంచెలంచెలుగా పదోన్నతి పొందుతూ ఉన్నత స్థానానికి చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ యొక్క ఆలోచనలకు అనుగుణముగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం (ఏఆర్) పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చారు. సిబ్బంది సమస్యలను ఎప్పటి కప్పుడు ఎస్పీ గారి యొక్క దృష్టి కి తెలియ చేసి సదరు సమస్యలను పరిష్కరించి, సిబ్బంది యొక్క పని తీరును మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు నీ ముని రాజా ను మర్యాద పూర్వకంగా కలిసినారు. ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ ఆర్ ఐ సతీష్ ఆర్.ఎస్. ఐ లు నరేంద్ర, భాస్కర రావు, సత్యనారాయణ, వెంకటేశు మరియు అమరేశ్వర రావు లు ఏ ఆర్ ఎస్ ఐ లు పుష్పగుచ్ఛములు ఆయనకు అందించి జిల్లాలోని అధికారులు మరియు ఏఆర్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# రెండేళ్ల 'గ్యారంటీ' ప్రజాపాలన

## ఉచిత బస్సు ప్రయాణం: రూ.8,402 కోట్లు, రూ.500కు గ్యాస్ సిలిండర్: రూ. 700 కోట్లు

## 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు: రూ.3,438 కోట్లు

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు: రూ.15,600 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4:** మార్పు దిశగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి గ్యారంటీ ఇచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించింది. ఈ మేరకు వివరాలను తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలన్నీ రాష్ట్రంలో కోటికిపైగా కుటుంబాలకు గ్యారంటీగా ఆర్థిక చేయూతను అందించాయి. ఫ్రీ బస్ పథకంతో మహిళల సాధికారతకు అడుగులు పడ్డాయి. గ్యాస్ సిలిండర్స్‌పై సబ్సిడీతో మహిళలకు బండ భారం తగ్గింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచడంతో పేదల ఆరోగ్యానికి మరింత భరోసా లభించింది. 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ అందించటంతో పేద కుటుంబాలు కరెంటు బిల్లుల భారం నుంచి ఉపశమనం పొందారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. గడిచిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజాపాలన కొనసాగుతుంది. ఆర్థికపరమైన కష్టనష్టాలున్నా ఇచ్చిన మాటను నిలుపుకునేందుకే ప్రాధాన్యతను ఇస్తోంది. ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని మహిళలు, ఆడబిడ్డలు, ట్రాన్స్ జెండర్లు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తు న్నారు. సగటున రోజుకు ఏకంగా 34.32 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించు కుంటున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ నాటికి రూ.8,402 కోట్లు మహిళలు ఆదా చేసుకున్నారు. చదువు కోసం దూర ప్రాంతా లకు వెళ్లే బాలికలకు ఈ పథకం ఎంతో ఊరటనిచ్చింది. బాలికల స్కూల్, కాలేజీల్లో డ్రాప్ అవుట్ అయ్యే శాతాన్ని తగ్గించింది. ఉపాధి కోసం ఊర్లు దాటి వెళితే సగం జీతం బస్ ఛార్జీలకే పోతుందనుకునే సగటు మహిళకు ఫ్రీ బస్ పథకం వెన్నుదన్నుగా నిలిచింది. రోజువారీగా పనులకు వెళ్లి సంపాదించుకునే మహిళలకు డబ్బులు ఆదా చేసుకుంటున్నారు. పని చేసుకునే మహిళల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తో ంది. పేదింటి మహిళలకు గ్యాస్ ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సిడీ గ్యాస్ పథకాన్ని ప్రారంభించింది. రూ.500లకే గ్యాస్ సిలిండర్ను అందిస్తుంది. మిగతా మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తోంది.

ఇప్పటివరకు రాష్ట్రంలో 42.90 లక్షల కుటుంబాలు గ్యాస్ సబ్సిడీతో లబ్ధి పొందుతున్నారు. వీరి పేరిట చెల్లించాల్సి న దాదాపు రూ.700 కోట్ల సబ్సిడీని ప్రభుత్వమే భరిస్తోంది. అంతమేరకు నెలనెలా భారం తగ్గి సదరు పోగు చేసుకున్న డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే గృహ వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేసింది. దీంతో దాదాపు 52.28 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గింది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు రూ. 3438 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి భారీ పథకాలు అమలు చేసింది. ఎకరానికి రూ.12 వేల చొప్పున రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు పంపిణీ పంపిణీ చేసింది. మొత్తం 1,57,51,000 ఎకరాలకు 69,86,548 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నిధులు జమ చేసింది. ఈ ఏడాది వానాకాలం పంటలకు రికార్డు వేగంతో రైతు భరోసా నిధులు పంపిణీ చేసింది. గతంలో ఎన్నడూ లేనంత వేగంగా కేవలం 9 రోజుల్లోనే రూ.8,744 కోట్లు జమ చేసింది.

తెలంగాణ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద, లబ్ధిదారుల ఖాతాల్లో రెండు విడతల్లో రూ.6,000 చొప్పున డబ్బు జమ చేసింది. 2025 జనవరి 26 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది. సన్న ధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు ప్రతి క్వింటాల్ కు రూ. 500 అదనంగా బోనస్ రూపంలో ప్రభుత్వం అందిస్తుంది. కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు అమ్మిన రైతులకు మద్దతు ధరకు అదనంగా బోనస్ చెల్లించింది. దీంతో రాష్ట్రంలో సన్నరకాల వరిసాగు విస్తీర్ణం పెరిగింది. ఈ సీజన్లో ఇప్పటికే సన్నాలు అమ్మిన రైతులకు రూ.314 కోట్ల బోనస్ చెల్లించింది. రైతులకు ఒకేసారి రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసింది. ఏకంగా 25.35 లక్షల మంది రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. తొలి ఏడాదిలోనే రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసింది. ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమల్లోకి తెచ్చింది. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపడుతుంది. ఇండ్లు మంజూరైన వారికి మహిళ సంఘాల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. నిధులను నేరుగా దశలవారీగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తుండటంతో నిర్మాణాలు పుంజుకుంటు న్నాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏండ్ల నుంచి కలలగన్న తమ సొంత ఇండ్లలోకి గృహ ప్రవేశాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఈ ఏడాది ప్రతి శాసనసభా నియోజకవర్గానికి 3,500 చొప్పున రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని లక్ష ్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే మూడు లక్షలకు పైగా ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇండ్లకు రూ.3,200 కోట్లకు పైగా నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. ఏళ్ల తరబడి అడవుల్లో ఉంటూ గూడు సరిగాలేని ఐటీడీఏల్లోనూ ఇందిరమ్మ సొంతింటి కలలు నెరవేరాయి. చెంచులు నివసించే ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారంలోని నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల పరిధిలోని 10 వేల మంది చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయటం చారిత్రాత్మక నిర్ణయం. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచింది. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ధైర్యంగా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకుంటున్నాయి. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా గుర్తించిన 1835 రకాల జబ్బులకు వైద్యం చేయించుకునే వెసులబాటు ప్రభుత్వం కల్పించింది. గుండె, కాలేయం, కిడ్నీ జబ్బులు, అవయవ మార్పిడి లాంటి ఖరీదైన చికిత్సలు ఇప్పుడు పేదలకు అందుబాటులోకి వచ్చాయంటే ప్రజా పాలన వల్లనే సాధ్యమైంది. మునుపటిలా వైద్యం కోసం బాధితులు ఎక్కువ సమయం నిరీక్షి ంచ కుండానే దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోపే ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా ఆమోదం పొందే వ్యవస్థను తయారు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించడమే లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం 78 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటికి ప్రభుత్వం రూ.15,600 కోట్ల బడ్జెట్ కేటాయించింది.

# మేడిగడ్డ ఏడో బ్లాక్ పూర్తిగా తొలగించాల్సిందే

## మూడు బ్యారేజీల డిజైన్లు, టెస్టుల రిజల్ట్స్‌కు అనుగుణంగానే కాళేశ్వరం పునరుద్ధరణకు ప్రీబిడ్ సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు4,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజిలో కుంగిపోయిన ఏడవ బ్లాక్‌తోపాటు, భవిష్యత్‌లో కుంగిపోయేందుకు అవకాశం ఉన్న బ్లాక్‌లను తొలగించి పునర్నిర్మాణం చేయాలని గురువారం ఇఎన్‌సి జనరల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రిబిడ్ సమావేశంలో తెలంగాణ ఇరిగేషన్‌శాఖ, ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటీ నిర్ణయానికి వచ్చారు. టెస్టుల రిజల్స్‌కు అనుగుణంగా డిజైన్లు కాళేశ్వరం బ్యారేజీల రిపేర్లపై సంస్థలతో ప్రీబిడ్ మీటింగ్ టెస్టులను సీడబ్ల్యూపీఆర్‌ఎస్ చేస్తుందని అధికారులలో స్పష్టత వచ్చింది. ఐఐటీతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పడే సంస్థకు మరమ్మతు బాధ్యతలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికారసంస్థ సూచనలకు సాంకేతిక ఫైనాన్సియల్ బిడ్స్ దాఖలుచేసిన ఆర్వీ అసోసియేట్స్ ఐఐటీ మద్రాస్ జెవికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కూడా చర్చజరుగుతోంది. మేడిగడ్డ ఏడో బ్లాక్‌పైనా చక్కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి ప్రైస్‌బిడ్లను దాఖలు చేసిన సంస్థలతో ఇఎన్‌సి జనరల్ కీలక సమావేశం నిర్వహించారు. బ్యారేజీల రిపేర్లకు సంబంధించిన సాంకేతిక అంశాల చిక్కుముడులను సంస్థలు లేవనెత్తాయి. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి పునరుద్ధరణ డిజైన్లను ఇచ్చేందుకు నీటిపారుదలశాఖ 'ప్రయోజనవ్యక్తీకరణ' ఇవో ద్వారా మరమ్మతులు చేయడానికి టెండర్లు పిలిచారు. ఐదు సంస్థలు తమ ప్రయోజన వ్యక్తీకరణ కోసం బిడ్స్‌వేయగా అందులో నుంచి మూడు సంస్థలు ఆర్వీ అసోసి యేట్స్ ఐఐటీ మద్రాస్ స్ప్రెయిన్‌కు చెందిన ఐప్రీసస్ జాయింట్ వెంచర్, పోలవరం డయాఫ్రమ్ వాల్ డిజైన్ చేసిన ఆఫ్రీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డీఎంఆర్ ఆర్టీఎం ఇంట్రప్లాన్ సిగ్మా జేవీలకు ఇరిగేషన్ శాఖ ప్రైస్= బిడ్లను ఆహ్వానిస్తూ నిర్ణయం తీసుకుంది. డిజైన్లతో పాటు ఆయా బ్యారేజీలకు టెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ కూడా చేయాలా అని సంస్థలు ప్రశ్నించాయి. అయితే, టెస్టులు చేయాల్సిన అవసరం లేదని, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ కావాల్సిన పరీక్షలను చేస్తుందని అధికారులు సంస్థలకు సూచించారు. ఆ ఇన్వెస్టిగేషన్స్ ఫలితాలకు అనుగుణంగా బ్యారేజీలకు పునరుద్ధరణ డిజైన్లు ఇవ్వాల్సి ఉంటుందని సంస్థలకు క్లారిటీ ఇచ్చారు. ఈవోఐ నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టుగా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ డిజైన్లు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. టెక్నికల్ క్వాలిఫికేషన్ ఉంటేనే, ప్రైస్‌బిడ్లతో రిక్వెస్ట్‌ఫర్‌ప్రపోజల్ బిడ్లను ఈ నెల 12న ఓపెన్ చేయనున్నారు. అయితే, ప్రైస్ బిడ్లు తక్కువ రేటుకు కోట్ చేసిన సంస్థలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా.. అన్ని సాంకేతిక అర్హతలు ఉన్న సంస్థకే రీహాబిలిటేషన్ డిజైన్ల బాధ్యతలను అప్పగించాలని అధికారులు భావిస్తున్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం తగదు

## లోక్‌సభలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు 2010 ఆగస్టు 23కు ముందు నియమితులైనవారు టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలని ఆదేశించడం తగదని లోక్‌సభలో ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉపాధ్యాయుల సమస్యలను గురువారం పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు. 2010 ఆగస్టు 23కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అకస్మాత్తుగా టెట్ పరీక్షను తప్పనిసరి చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. దీని వల్ల లక్షలాది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం పూర్తిగా అన్యాయం, వారి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉందని అన్నారు. అలాగే వేలాది సీనియర్ ఉపాధ్యాయుల భవిష్యత్ సంక్షోభంలో పడుతుందని సభదృష్టికి తీసుకొచ్చారు. ఉపాధ్యాయుల హక్కులను రక్షి ంచడానికి కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే ఆర్‌టిఇ చట్టం- 2009, ఎన్‌సిటిఇ చట్టం -1993 లలో తగిన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు.


సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు

# ప్రజావసరాలకే పరిశ్రమ భూములు

## సనత్‌నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పర్యటన

**సంజీవరెడ్డినగర్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పరిశ్రమ భూములను ప్రజల అవస రాలకే ఉపయోగించాలని, మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీని వాస్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం సనత్‌నగర్‌లోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఎమ్మెల్సీ నవీన్‌రావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వేంకటేష్ యాదవ్‌లో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ కాలక్రమేణా జనాభా పెరగడం, నగరం విస్తరిస్తున్న క్రమంలో పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించడం జరిగిందన్నారు. అయితే ఆయా పరిశ్రమల భూములను అతి తక్కువ ధరలకు బడా వ్యక్తులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు.

ఒక్కో ఎకరం 6.31 కోట్ల రూపాయలకే దత్తం చేయాలని చూస్తుందని ఆరోపించారు. నగర పరిధిలో 21 ప్రాంతాల్లో ఉన్న 9,292 ఎకరాల ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పేరుతో తక్కువ ధరకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ పాలసీ వెనుక సుమారు 5 లక్షల కోట్ల రూపాయల కుంభ కోణం దాగుందని చెప్పారు. పరిశ్రమ లకు చెందిన భూములలో 50 శాతం ప్రజల అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.

# తెలంగాణ గోశాల సంపర్క్ ప్రముఖ్‌గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి నియామకం

**హైదరాబాద్,డిసెంబరు4,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్ ప్రముఖ్‌గా ఊట్కూరి రాధాకృష్ణారెడ్డిని నియమించారు. ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి గత మూడు దశాబ్దాలకు పైగా గోమాత సేవలో పూర్తి సమయాన్ని తన జీవి తాన్ని కేటాయించారనీ ఆయనను తెలంగాణ ప్రాంత గోశాల సంపర్క్‌గా నియమిస్తే దేశీయ గోసంతతి కాపాడేందుకు మార్గం సుగమం అవుతోందని జాతీయ గోరక్ష సహప్రముఖ్ కేశవ్ ప్రతిపాదించారు. హైదరాబాదులో రాష్ట్ర స్థాయి సమావేశంలో క్షేత్ర సంఘటన మంత్రి యాదగిరి రావు, తెలంగాణ ప్రాంత విశ్వహిందూ పరిషత్ సహకార దర్శి రమేష్, తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ ఈసంపల్లి వెంకన్న, ఇతర ముఖ్య గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు రాధాకృష్ణారెడ్డిని గోశాల సంపర్క్‌గా బలపరిచారు. ఉత్తర తెలంగాణలోని దాదాపు ఆరు ఉమ్మడి జిల్లాలో పర్యవేక్షణ ఎన్నో వేల గోమాత లను కబేళాల నుంచి కాపాడి ఎంతోమంది ఆసక్తి కలిగిన రైతులకు ఇస్తూ గో సేవను ప్రోత్సహిస్తూ, దేశీయ గోమాత సంతతిని కాపాడాలని రాధకృష్ణారెడ్డి కంకణం కట్టుకున్నారని కేశవ్ పేర్కొన్నారు.

# సాఫీగా పంచాయతీ ఎన్నికల కోసం పటిష్ట భద్రత

## ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్‌పిలతో డిజిపి శివధర్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొదలైన పంచాయతీ ఎన్నికల నగారా నేపథ్యం లో డిజిపి శివధర్‌రెడ్డి క్షేత్రస్థాయిలో భద్రతను నేరుగా పర్య వేక్షించసాగారు. ఇందులో భాగంగా గురువారం ఉమ్మడి నిజామాబాద్, ఆదిలా బాద్ జిల్లాల ఎస్‌పిలతో పాటు ఇతర ఉన్నతాధికా రులతో ఆయన నేరుగా భేటీ అయ్యారు. మొదట గురువారం ఉదయం కామారెడ్డిలో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించిన ఎన్నికలపై డిజిపి శివధర్‌రెడ్డి సమీక్షించారు. ఆ తరువాత సా యంత్రం ఆదిలాబాద్‌లో ఆదిలాబాద్, మంచి ర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల ఎస్‌పి లతో సమీక్షిం చారు. ఈ సమావేశాలకు ఆయా జిల్లాల ఎస్‌పిలు రాజేష్ చంద్ర, సాయి చైతన్యతోపాటు నిఖితాపంత్, సహా ఇతర అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నిలు సాఫీగా జరిగేందుకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలలో కట్టుదిట్టంగా బందోబస్తు వుండేలా చూడాలని ఆయన ఆదేశించారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా వుంచి వారి పట్ల కఠినంగా వుండాలని కోరారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని డిజిపి కోరారు. బందోబస్తు ఏ ర్పాటుపై డిజిపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల నేపథ్యంలో నేరగాళ్లను బైండోవర్ చేయాలని, సరిహద్దుల్లో చెక్ పోస్టు లను ఏర్పాటు చేయాలని, తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్న వస్తువు లను కోర్టులకు అప్పగించాలని డిజిపి కోరారు. పోలింగ్ రోజున మొబైల్ బృందా లు, క్విక్ రెస్పాన్స్ బృందాలు ఎలా వ్యవహరించాలనే దానిపై డిజిపి జిల్లాల ఎస్‌పిలకు వివరించారు. పంచాయితీ ఎన్నికలను ఆయా గ్రామాల ప్రజలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారని, ఈ సమయంలోనే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసులు భద్రతను ఏర్పాటు చేయాలని డిజిపి కోరారు. పోలింగ్ రోజున సున్నితమైన కేంద్రాల వివరాలను డిజిపి అడిగి తెలుసుకుని అక్కడ ఎలా వ్యవహరించాలనే దానిపై కు లంకుశంగా వివరించారు. ఎన్నికలను ఎవరైనా ప్రభావితం చేయాలని చూస్తే కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు. ఎన్నికల తరువాత విజయోత్సవ ర్యాలీలు గొడవలకు దారితీసే అవకాశం వుండడంతో వీటిని అనుమతించరాదని ఆయన కోరారు. జిల్లాలలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో వున్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎవరూ ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించకుండా చూడాలని ఆయన కోరారు. కాగా అంతకు ముందు నిర్మల్ జిల్లాలో ఎల్లంపల్లి వద్ద పోలీసు అధికారుల కోసం నిర్మించిన భవనాలను డిజిపి శివధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ఎస్‌పి జానకీ షర్మిల, కలెక్టర్ మహేశ్వర్ రెడ్డి, పి అండ్ ఎల్ ఐజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గురువారం ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎస్‌పిలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి తదితరులు

# బిసి రిజర్వేషన్ల కోసం యువకుని ఆత్మహత్యయత్నం

## ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న యువకుడు

**హైదరాబాద్ (మేడిపల్లి), డిసెంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో అన్ని రాజకీయ పార్టీలు విఫల మయ్యాయని ఆవేదనతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ముద్దం నగర్ జగద్గిరిగుట్టకు చెందిన సాయి ఈశ్వర్ (30) అతనికి భార్య కవిత ముగ్గురు పిల్లలు ఉన్నారు. అతను డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయానికి వచ్చాడని, మల్లన్నను కలవాలని సిబ్బందికి తెలియజేశాడు. ప్రస్తుతం మల్లన్న అందుబాటులో లేడని, రేపు ఉదయం రావాలని చెప్పి పంపించారు. దీంతో కిందకు వచ్చిన యువకుడు క్యూ న్యూస్ కార్యా లయం ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పం టించుకున్నాడు.

వెంటనే స్థానికులు మంటలు ఆర్పేందుకు యత్నించడంతో పాటు ఫైర్ ఇంజన్, స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణమే గాయ పడిన యువకుని గాంధీ ఆస్పత్రికి తరలిం చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మల్లన్న యువకుడిని పరామర్శించేందుకు గాంధీ ఆస్పత్రికి వెళ్లి, ఆత్మహత్య యత్నానికి గల కార ణాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలు తెలి యా ల్సి ఉందని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రూపాయి విలువ పతనం బిజెపి పాలన వైఫల్యానికి నిదర్శనం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మహాధర్నా చేయడం విడ్డూరం: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** రూపాయి విలువల పతనం చెందడం బిజెఇ పాలన వైఫల్యా నికి నిదర్శనమని మూడుసార్లు దేశంలో పాలన చేపట్టిన మోడీ ఏదైనా ఒక్కటంటే ఒక్క మంచి అభివృద్ధి పథకం రూపొందిచారా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. రుపాయి విలువ డాలర్‌తో పోల్చితే 90 రూపా యలకు చేరిందనీ బిజెపి పాలన వల్ల అంతర్జా తీయగా దేశం పరువు పోతుందనీ ప్రభుత్వ విప్ ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి మహా ధర్నా చేస్తుందని రామచందర్ రావు చెపుతు న్నాడం విడ్డూరంగా ఉందని అభవర్ణించారు. మహా ధర్నా ఎందుకు చేస్తుంది?ఏ మొహం పెట్టు కొని బిజెపి నాయకులు ధర్నా చేస్తారు?తెలంగాణ కు కేంద్రం నుంచి ఏం తీసుకొచ్చారని ధర్నా చేస్తారు? మెట్రోకు అనుమతి ఇచ్చారా? రీజనల్ రింగ్ రోడ్డుకు నిధులు ఇచ్చారా? మూసీకి నిధులు ఇచ్చారా? తెలంగాణ కు అదనం గా మీరు చేసిన సాయం ఏమిటి? అని ఆయన బిజెపి రాష్ట్ర అధ్య క్షుడిని ప్రశ్నించారు. మా ముఖ్యమంత్రి ప్రధాని మోడీతో పాటు కేంద్ర ప్రభు త్వం పెద్దలను ఎన్నోసార్లు కలిశారు, కానీ ప్రయో జనం ఏమిటి? అని ఆవేదన చెందారు. బిజెపి కి తెలంగాణ పైన ప్రేమ ఉంటే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు మోడీని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రాజెక్ట్‌లను బిజెపి పాలిత రాష్ట్రాలకు తరలించుకు పోతుంటే నోరెత్తని మీరు మా ముఖ్యమంత్రి పైన ధర్నాలు చేస్తారా? అని అడిగారు. తెలంగాణ కు నిధులు ఇవ్వని మోడీ ఇంటి ముందు ధర్నా చేయండని హితవు చెప్పారు. మూడోసారి కేంద్రం లో అధికారం లోకి వచ్చి ఇప్పటివరకు దేశానికి ఏం చేశారు?మీ చేత కాని తనం వల్లే తెలంగాణ కి నిధులు రావడం లేదు. బిసి బిల్‌ను ఢిల్లీలో అడ్డుకున్నది బిజెపినే అని నిందించారు. మీ చిల్లర ధర్నాలు ఆపి తెలం గాణకు నిధులు తీసుకువచ్చి మాట్లాడాలని కోరారు.

# కిరికిరిరెడ్డిగా మారిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## రాష్ట్రం అభివృద్ధి కాకుండా కాళ్లలో కట్టెలు పెడుతున్నారు

## పిసిసి మీడియా సామ రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కిరికిరి రెడ్డిగా మారారని టిపిసిసి మీడియా కమిటీ ఛైర్మన్ సామ రాంమోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కిషన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి కాకుండా కాళ్ళల్లో కట్టెలు పెడుతున్నారనీ నిందించారు.

కెటిఆర్ మాట్లాడే చిట్టీలను చూసి కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని అప హాస్యం చేశారు. కెటిఆర్ చెప్పిందే కాపీ పేస్ట్ చేసి మక్కికి మక్కీ కిషన్ రెడ్డి చెపుతు న్నాడని అన్నారు. ఒకటే స్క్రిప్ట్‌ను కెటిఆర్, కిషన్ రెడ్డి జిరాక్స్ చేసి చదువు తున్నారని దుయ్య బట్టారు. రాష్ట్రానికి కిషన్ రెడ్డి తెచ్చింది ఏమైనా ఉందా?ఢిల్లీలో గాలిని కొనుక్కొని బతికే పరిస్థితి వచ్చింది హైదరాబాద్‌ను కూడా ఢిల్లీగా మార్చాలని ప్రయత్నం చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

కిషన్‌రెడ్డి గాలికి మాట్లాడతా అంటే ఒప్పుకునేది లేదు మహేశ్వర్ రెడ్డికి చిట్టీలు అందించేది ఎవరో తెలియదా? హిల్ట్ పాలసీ కింద ఉన్నవి ప్రయివేట్ భూములు ప్రయివేట్ ఓనర్ల నిరుపయోగమైన భూములపై వాలంటరీగా వెసులుబాటు ఇస్తే కెటిఆర్ కి నొప్పి ఏంటి? అని నిలదీశారు. హిల్ట్ పాలసీలో ప్రభుత్వ భూమి లేదు అని చెప్పారు.

దేవాలయాలపై జిఎస్‌టివేస్తే బిజెపి నాయకులు మౌనంగా ఎందుకున్నారు?అంటూ ప్రశ్నించారు. తెలంగాణ దేవాయలపై వేసిన జిఎస్‌టి తగ్గించే దాకా పోరాడడానికి కిషన్ రెడ్డి వస్తాడా?అని అడిగారు.

బిజెపి నాయకులకు నరేంద్ర మోడీ ఒక్కడే దేవుడు నిజమైన హిందువులకు ముక్కోటి దేవుళ్ల ఉన్నారని ఆయన అన్నారు.

# ముత్తంగి, ఇస్నాపూర్‌లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లోని ముత్తంగి, ఇస్నాపూర్ ప్రాంతాల్లో బుధవారం అర్ధరాత్రి నుంచి గురు వారం తెల్లవారుజాము వరకు, ఆర్.సి. పురం యూనిట్ విజిలెన్స్ అధికా రులు తనిఖీ చేపట్టి రూ. 6.40 లక్షల జరిమానా అక్రమార్కులపై విధించారు. విజిలెన్స్ అధికారులు, గనుల శాఖ, జిఎస్‌టి, రవాణా శాఖ అధికా రులతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా ఇటుకలు, మట్టి, కంకర రాయల్టీ చెల్లించకుండా బిల్లులు లేకుండా రవాణా చేస్తున్న పది వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసి, సీనరేజ్ రుసుము జరిమానాగా రూ. 1,80,000 విధించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘించి రోడ్డుపై సంచరిస్తున్న 23 వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ. 2,30,000 జరిమానా విధించారు. జిఎస్టి చట్టం నిబంధనలను ఉల్లంఘించి సరుకులు రవాణా చేసే 9 వాహనాలపై కేసులు నమోదు చేశారు. రూ. 2,30,000 జరిమానా విధించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడటం, ప్రభుత్వ నిధులు మరియు సహజ వనరుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ కట్టుబడి ఉందని. ప్రభుత్వ నిధులు లేదా వనరుల దుర్వినియోగం లేదా అక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ 14432 ద్వారా విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖకు తెలియజేయ వలసిందిగా విజిలెన్స్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ షీకాగోయల్ తెలిపారు.

# ఎపిపి పోస్టుల భర్తీ

## రేపటి నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ (ఎపిపి) పోస్టులకు ఈ నెల 14వ తేదీన రాత పరీక్షలు జరగనున్నాయి. ఈ రాత పరీక్షలకు అర్హత సాధించిన అభ్య ర్థులు డిసెంబరు ఆరవ తేదీ నుంచి టిజిపిఆర్‌బి.ఇన్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు తెలంగాణ పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు గురువారం ఒక ప్ర కటనలో తెలిపారు. ఈ విషయంలో ఎవరికైనా సహాయం కావాలంటే 9391005006కు ఫోన్ చేయాలని, దీంతో పాటు సపోర్ట్ టిజిపిఆర్‌బి.ఇన్ కు మెయిల్ చేయాలని ఆయన కోరారు. రాత పరీక్షలకు అర్హత సాధించిన వారు పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగానే చూసుకోవాలని ఆయన కోరారు. పరీక్షలకు హాజరయ్యే వారు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.

**పరీక్షలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ**

ఇదిలా ఉండగా ఎపిపి పోస్టులకు సంబంధించి ఈ నెల 14వ తేదీన జరగనున్న పరీక్షలు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయాలని కొంద రు అభ్యర్థులు హైకోర్టును కోరారు. దీనిపై స్టే ఇవ్వాలని వారు కోరగా దీనిపై విచారించిన న్యాయస్థానం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై అభ్యర్థులు పోలీసు నియామక మండలిని సంప్రదించాలని కోరింది.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# రిజర్వేషన్‌ల సాధన కోసం 15న పార్లమెంట్ ముట్టడి

## బిసి జెఎసి ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 4, ప్రభాతవార్త:** బిసిలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ పేరిట ఈ నెల 15, 16 తేదీల్లో పార్లమెంట్ ముట్టడి, అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నా మని బిసి జాక్ ఛైర్మన్ జాజులు శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. పార్టీలకు అతీ తంగా వేలాది మంది బిసిలు ఢిల్లీకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన ఆయన 'చలో ఢిల్లీ' పార్లమెంట్ ముట్టడి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిల రిజర్వేషన్‌ల విష యంలో చికటి ఒప్పందాలు చేసుకున్నాయని ధ్వజమెత్తారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకివెళ్లి ప్రధానమంత్రి, ఎఐసిసి నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గేను కలిసి రిజర్వేషన్‌ల ప్రస్తావన ఎత్తకుండా మోసం చేశారని ఆరోపించారు. సమావేశంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్, కుందారం గణేషాచారి, నరసింహా, జగనా ్నథం, తారకేశ్వరి, సంధ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అయిదు నిమిషాల సూత్రం



మా ఊరెళ్లొస్తాం... ఆ బ్యాగునలా పక్కన పెడతాం. అది రోజూ కళ్లముందు కనిపిస్తోంటే సర్దాలి. సర్దాలి అనుకుంటాం. కానీ చేయం. మంచం నిండా మడతపెట్టాల్సిన దుస్తులే. వారంతా చేద్దామనుకుంటాం. ఫోన్‌తో గడిపేస్తాం కానీ వాటివైపే వెళ్లాలనిపించదు. రేపటికల్లా ఆఫీసు పనొకటి పూర్తిచేయాలి. చాలా ఉంది. గడువు తరుముకొస్తుంది... కానీ మనసు మాత్రం చేయనని మారం చేస్తుంది. ఒకటా, రెండా చెప్పుకోవాలేగానీ ఇలాంటివి బోలెడు కనిపిస్తుంటాయి కదూ! అన్నీ తప్పక చేయాల్సినవే అలసట, అనాసక్తి, తీరిక లేకుండా పనిచేయడం... ఇలా ఎన్నో కారణాలు వాయిదా వేసేలా ప్రోత్సహిస్తుంటాయి. కానీ తరవాత ఎదురయ్యే తిప్పలూ తక్కువేమీ కాదు. వాటినుంచి తప్పించుకోవాలంటే 'అయిదు నిమిషాల' సూత్రాన్ని పాటించమంటారు నిపుణులు. మొతానతనికి పట్టుకోవడానికే ఆలోచిస్తున్న పనిని కదిలించగలిగే శక్తినిస్తుంది. ఈ సూత్రం. బాగుంది కదూ ఈ సారి ప్రయత్నించి చూడండి.

# తక్కువ టైంలోనే అందంగా ..

సౌందర్య పోషణపై శ్రద్ధ పెట్టాలని ఉన్నా.. అంత సమయం చాలామందికి ఉండదు.. కానీ తైవాన్ మహిళలు కేవలం నాలుగే నాలుగు దశల్లో.. తక్కువ సమయంలోనే తమ అందానికి ద్విగుణీకృతం చేసుకుంటారట!

**క్లెన్సింగ్..** ఇందులో భాగంగా.. చర్మంపై పేరుకున్న దుమ్ము ధూళి, చెమట, జిడ్డుదనాన్ని తొలగించుకోవడానికి సహజసిద్ధమైన క్లెన్సర్లను ఉపయోగిస్తుంటారు. సోయా పాలు, వైట్ టీ, వెదురు ఎక్స్‌ట్రాక్ట్ ముందు తమ చర్మాన్ని శుభ్రం చేసుకుంటారు.



**టోనింగ్..** ఇక రెండో దశలో.. టీట్రీ ఆయిల్, హైఅల్యురోనికామ్లం, మొక్కల ఎక్స్‌ట్రాక్ట్స్ వంటి వాటితో టోనింగ్ చేసుకుంటారు. ఇది పిగ్మెంటేషన్ సమస్యకు చెక్ పెట్టడంతో పాటు చర్మంలో సిబమ్ ఉత్పత్తిని క్రమబద్ధీక రిస్తుంది. చర్మం తాజాగా మారుతుంది.

**మాయిశ్చరైజింగ్...** చర్మం ఎంత తేమగా ఉంటే అందం అంతగా ఇనుమడిస్తుంది. ఈ కోరిక చరా మాయిశ్చరైజ్ చేయడం చాలా ముఖ్యం. తైవాన్ మహిళల తరిగిపోని అందానికీ కారణమంటున్నారు నిపుణులు. మూలికలు, వృక్ష సంబంధిత పదార్థాలతో తయా మాయిశ్చరైజర్ని వారు రోజూ ఉపయోగిస్తుంటారు. దీంతో పాటు నీళ్ల ఎక్కువ శాతం ఉన్న పదార్థాలను తినడం.. ఇవన్నీ అక్కడి మహిళలు క్రమ పాటిస్తుంటారట.



**షీట్ మాస్క్..** తైవాన్ మహిళల బ్యూటీ రొటీన్ షీట్‌మాస్‌తోనే పూర్తవుతుందంటున్నారు నిపుణుడు మొక్కల ఆధారిత పదార్థాలతో తయారు చేసిన షీట్‌మాస్క్‌లను పావుగం ముఖంపై వేసుకొని సేదదీరుతార! ఆపై వాటిని తొలగించుకొని తక్షణ మెరుపు చేసుకుంటారట.


# శిష్యుడి అద్భుత కానుక !

జపాన్ క్యోటో నగరంలో జెన్ మాస్టర్‌ను అందరూ గౌరవించేవారు. ఆయన ఉపదేశాలు ఆకట్టుకునేవి. ఒక పూర్వ విద్యార్థి ఆయనకు ఓ అందమైన పింగాణీ కప్పును బహుకరించాడు. అంతే మనోహరంగా ఉందంటే. లౌకిక ఆశలూ, భౌతిక కోరికలూ లేని జెన్ మాస్టర్‌ను సైతం ఎంతగానో ఆకర్షించింది. ఆ కళాత్మక పాత్రను వెతికి తెచ్చి, తనకు ప్రేమగా ఇచ్చినందుకు కృష్ణా తెలియజేశారు. అప్పటి నుంచీ ఆయన ఆ పింగాణీ కప్పులోనే టీ తాగసాగారు. ఎవరొచ్చినా చూపిస్తూ.. కప్పు అందాన్ని, శిష్యుడి దయా హృదయాన్ని ప్రశంసించేవారు. అలాగే మనసులో పాత్ర పగిలి పోయింది అనుకునే వారు. ఒకరోజు గురువు నివాసానికి ఓ సందర్శకుడు వచ్చాడు. ఆ సమయంలో జెన్ మాస్టారు లేరు. మీద ఉన్న అందాల కప్పును చేతిలోకి తీసుకుని 'ఎంత బాగుంది' అంటూ యథాస్థానం లో పెట్టబోయాడు. కానీ చెయ్యి జారింది. కప్పు ముక్కలుచెక్కలయ్యింది. దన్నెంతో ఇష్టంగా చూసుకునే గురువుకు కోపమొస్తుందని అందరూ భయపడి పోయారు. కాసేపటికి జెనగురువు వచ్చారు. పగిలిన కప్పును చూసి.. ఆశ్చర్య పోలేదు, ఆందోళన చెందలేదు. 'అయితే.. అనుకు జరిగింది' అంటూ తనే స్వయంగా విరిగిన కప్పు ముక్కలను ఊడ్చేస్తూ.. 'మనం పొంది నవారై చూసినప్పుడు సగం సంతోషం దొరుకుతుంది. కోల్పోయినవాటిని తలచుకుని కుమిలిపోకు సరిపెట్టు కోవడంలో మిగిలిన సంతోషం ఉంటుంది. అద్భు తం చేజిక్కి నందుకు ఆనందించి, అందించినవారి పట్ల కృతజ్ఞత చూపాలి. అలాగే అవేవీ ఎల్ల కాలం నిలిచిఉండవని తెలుసుకుని ప్రకారం నడచుకోవాలి' అనరెంతో సౌమ్యంగా.

# ఉప్పుతో జీన్స్ ఉతికేయండి

**ఈ తరం అమ్మాయిలు క్యాజువల్ జీన్స్‌నే. కుర్తీ వేసుకున్నా, టీ ప ఇలా ఏది జతగా ధరించినా ఫ్యాషన్ వావ్ అనిపిస్తుంది. ఇంతలా వాడే జి ఎక్కువకాలం మన్నాలంటే...**

✦ జీన్సు వేసుకున్న ప్రతిసారి ఉతకొద్దు. గాలికి ఆరనిచ్చి ఐదారుసార్లు వేసుకున్నాకే చేయండి. అంతేకాదు, ఉతికేటప్పుడు దాన్ని తిరగేసి వాషింగ్ మెషీన్లో వేస్తే సరి. బయటివైపు రంగు పోకుండా ఉంటుంది. ✦ మురికి త్వరగా వదులుతుందన్న ఆలోచనతో జీన్స్‌ని వేణ్నీళ్లతో ఉతికితే రంగు పోతా, కఠిన రసాయనాలనూ వాడకూడదు. రంగు పోకుండా అది ఉతికేటప్పు వైట్ వినెగర్ లేదా కప్పు ఉప్పు వేయాలి. ✦ మరకలు పడితే రెండు చెంచాల వంటసోడాలో కాస్త వినెగర్ కలిపి పావుగంటయ్యాక బ్రష్‌తో మృదువుగా రుద్దితే ఉతికితే సరి. మరక త్వరగా వదిలిపోతుంది.



వాషింగ్ మెషీన్లో జీన్స్‌ని ఉతుకుతుంటే దానికి ఉన్న జిప్‌లను పైకి లాగండి. బటన్స్ కూడా పెట్టేయండి. వాటివల్ల వేరే దుస్తులు చిరిగిపోకుండా ఉంటాయి. దీన్ని డ్రైయర్‌లో వేస్తే కుచించుకుపోయే ప్రమాదం ఉంది. బదులుగా నీడలో హ్యాంగర్కి వేలాడదీస్తే సరి. స్ట్రెచ్ జీన్స్‌ని నేలపైన ఆరేస్తేనే మేలు. దాని ఆకృతి దెబ్బతినకుండా ఉంటుంది.



# విద్యార్థులకు నైతిక పాఠాలు నేర్పుతూ..

**బడిని ప్రకృతి బడిగా తీర్చిదిద్ది, పచ్చని కలను చేస్తున్నారు నంబూరి మనోజ. నేల విలువ తెలిసిన ఈమె రైతుకష్టం అందరికీ తెలియాలనుకున్నారు. పాఠశాల విద్యార్థులకి విద్యతోపాటు తోటపనీ నేర్పిస్తున్నారు. ఇందుకుగానూ ఎపి విద్యాశాఖ మంత్రి అభినందనలు పొందారు.**

**ఆమె గురించి తెలియాలంటే..**

తనకీ, తన విద్యార్థులకూ వ్యవసాయం ఎంతో ఇష్టమంటారు మనోజ. సాధారణంగా పిల్లలు ఇంట్లో తల్లిదండ్రుల తర్వాత ఎక్కువ సమయం గడిపేది గురువుతోనే. అందుకే తన విద్యార్థులకి నైతిక పాఠాలూ నేర్పాలనుకున్నారు మనోజ. ఈమె విజయవాడలోని మంగళాపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయని. 28ఏళ్లుగా చిన్నారులకు వ్యవసాయం నేర్పిస్తున్నారు. ఆ అంశాలనే మనబడి విద్యా మాస పత్రికలో 'మా తోట' పేరుతో కథగా రాసి ఎపి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మన్ననలూ పొందారారు. ఈమె తండ్రి ఉద్యోగంతో పాటు వ్యవసాయం కూడా చేసేవారు. చిన్నప్పటి నుంచి అన్నదాతల కష్టాలను దగ్గర నుంచి చూసి తనూవ్యవసాయం చేయాలనుకున్నారట. అందుకే చిన్నవయసులోనే నాన్నని అనుసరిస్తూ దొండ, మొక్కజొన్న, వంట వంటివి పండించే వారీమె. ఇప్పటివరకూ విశాఖలోని రావికమతం, కృష్ణాలోని అగిరిపల్లి, గూడవల్లి ప్రాంతాల్లో ఉద్యోగం చేశారు మనోజ. ప్రతి చోటా విద్యార్థులకు కిచెన్ గార్డెనింగ్ అలవాటు చేస్తున్నారు. ఈ పనిని పాఠాలు మాన్పించి కాదు తరగతులు అయ్యాక ఖాళీ సమయాల్లోనే చేయిస్తుంటారు. ఎక్కువ వంగ, బెండ, అరటి, పాలకూర వంటి వాటిని సేంద్రియ పద్ధతిలో సాగుచేయిస్తారు. వీటిని మధ్యాహ్న భోజనంలో వాడతారు. 'నేను వెళ్లిన ప్రతిచోటా స్థలం దొరకడం నా అదృష్టం. ఇందుకు పిల్లల ఆసక్తీ తోడయ్యింది. అందుకే ఇన్నేళ్ల నుంచీ ఈ పని చేయగలుగుతున్నా. ప్రభుత్వం కిచెన్‌గార్డెన్‌కు నిధులను కొనసాగించాలి. ఇది ఎంతోమంది విద్యార్థులకి రైతుల కష్టాలు తెలుసుకునేలా చేస్తోంది' అంటున్నారీమె.

**టర్ల్ జాబితాలో మంగళాపురం పాఠశాల..**

రెండేళ్ల క్రితం టర్ల్ కార్యక్రమంలో భాగంగా పరిశీలన నిమిత్తం నైజీరియన్లు మంగళాపురం వచ్చారు. 'టర్ల్' 'టీచింగ్ ఎట్ రైట్ లెవల్) ఇది ఒక ఎన్జీవో. ప్రపంచవ్యాప్తంగా వెనకబడిన పిల్లలకు ఫండింగ్ ఇస్తుంటుంది. విద్యార్థుల్ని రైతుల్ని చేయాలనుకునే ఈమె ఆలోచన వారికి నచ్చి ఈ స్కూలుకి నిధులు ఇస్తున్నారు. అంతేకాదు, మనోజ విధానాలు నచ్చి వాళ్ల దగ్గరి స్కూళ్లలోనూ అమలుచేస్తున్నారు.

# ఎండు దానిమ్మ ఎంతో శ్రేష్ఠం ..

**ఈ కాలంలో మనల్ని తరచుగా ఏవో అనారోగ్యాలు వేధిస్తుంటాయి. దానికి ప్రధాన కారణం రోగనిరోధక శక్తి తగ్గడం, అలా కాకూడదంటే సి విటమిన్ ఎక్కువగా ఉండే ఆహారం తినాలి. అందులో దానిమ్మది మొదటి స్థానం. తీపికి కాస్త పులుపు జోడించినట్లుండే దానిమ్మ ఎంత రుచిగా** ఉంటుందో అంత ఆరోగ్యకరం కూడా. అందుకే ఇవి దొరికే కాలంలో తాజా పండ్లను ఎటూ తింటాం, అన్సీజన్‌లోనూ ఎండు తినడం చేసుకోమంటున్నారు నిపుణులు, పిస్తా, బాదం, జీడిపప్పు, కిస్మిస్, అంజీరా తదితర డ్రై ఫ్రూట్స్‌కు మల్లే ఎండుదానిమ్మ ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో సోడియం, కాపర్, పొటాషియం, మెగ్నీషియం, పీచు, ఐరన్, సి, కె, బి6 విటమిన్లు విస్తారంగా ఉంటాయి. ఎండు దానిమ్మ గింజలు విడిగానూ తినొచ్చు. పెరుగు, సలాడ్స్ లోనూ వేసుకోవచ్చు. మొలకెత్తిన పెసలు, శనగల్లో పల్లీలు, మిరియాలపొడితో బాటు కొంచెం డ్రై అనార్ పౌడర్ వేస్తే ఆ రుచి వేరు. ఎండుద్రాక్ష కంటే ఎండు దానిమ్మ శ్రేష్ఠం. టొమాటో, బంగాళదుంప తదితర కూరల్లో ఎండు దానిమ్మ గింజల పొడి వేయడం వల్ల పోషకాలు అందడమే కాకుండా అదనపు రుచి తోడవుతుంది. రెండు కప్పుల నీళ్లలో చారెడు ఎండు దానిమ్మ గింజలు వేసి అరకప్పు అయ్యేదాకా ఉడికించి ఉదయాన్నే తాగితే అనేక ఆరోగ్య సమస్యలు అరికట్టినట్టే. ఈ గింజలకు ఒక చిన్న బీట్రూట్ కలిపి ఉడికించి గ్రైండ్ చేసి తాగితే హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. ఎర్రరక్త కణాల వృద్ధిచెందుతాయి. రక్తపోటు రాదు, ఎండు దానిమ్మలో ఎక్కువ విటమిన్లు, తక్కువ కాలరీలు ఉండటాన కొలెస్ట్రాల్ పెరగదు. గుండె సంబంధ వ్యాధులు రావు. రక్తలేమికి ఇది దివ్యౌషధం. కీళ్ల



నొప్పులు, అర్థరైటిస్ తగ్గుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఊబకాయం రాదు. జీర్ణప్రక్రియ మెరుగ వుతుంది. వంతులు, వికారం తగ్గుతాయి. ఎండు దానిమ్మ గింజల పొడిలో చిటికెడు మిరియాల పొడి కలిపి పళ్లు, చిగుళ్లకు మర్దన చేస్తే పంటి సమస్యలు తలెత్తుతాయి. దంతాలు దృఢంగా ఉంటాయి.

# 'కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్' ట్రైలర్ రిలీజ్



..సుమలీల సినిమా బ్యానర్ పై ఎన్ హెచ్ ప్రసాద్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్న "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమా ట్రైలర్ రిలీజ్ , ఈ నెల 12న గ్రాండ్‌గా విడుదల.. వినయ్ వర్మ, తమేశ్వరయ్య అక్కల, చంద్రకళా ఎస్, అర్జున్, సురభి లలిత, శ్రీకాంత్, బుగత సత్యనారా యణ, దినేష్, జోగారావు కీలక పాత్రల్లో నటించిన సినిమా "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్". ఈ చిత్రాన్ని సుమలీల సినిమా బ్యానర్ పై ఎన్ హెచ్ ప్రసాద్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు మంచి సందేశాత్మక కథా కథనాలతో రూపొందిన "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమాను ఈ నెల 12న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు బాపిరాజు. బుధవారం హైదరాబాద్ ఫిలించాంబర్ లో "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు..నటుడు దినేష్ మాట్లాడుతూ గతంలో ప్రసాద్ గారి దర్శకత్వంలో బంగారు పాదం సినిమాలో నటించాను. నటి చంద్రకళా మాట్లాడుతూ "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమా స్క్రిప్ట్ చదివినప్పుడు ఈ మూవీ నేను చేయగలనా అని భయ ఎపడ్డాను. దర్శక నిర్మాత ఎన్ హెచ్ ప్రసాద్ మాట్లాడుతూ నేను పూణె ఫిలిం ఇనిస్టిట్యూట్ లో డైరెక్షన్ కోర్స్ చేశాను. గతంలో బంగారు పాదం అనే చిత్రాన్ని రూపొందించాను. ఇప్పుడు "కామ అండ్ ది డిజిటల్ సూత్రాస్" సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నా. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ మనం బయట సమాజంలోని మృగాళ్లను శిక్షి స్తున్నాం. కానీ మన కుటుంబాల్లో, ఇంటిలో ఉండే మృగాళ్లను శిక్షి ంచలేకపోతున్నాం, గుర్తించలేకపోతున్నాం.

# 'ఓ..! సుకుమారి' పోస్టర్ రిలీజ్



తిరువీర్, ఐశ్వర్య రాజేష్, భరత్ దర్శన్, మహేశ్వర రెడ్డి మూలి, గంగా ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నంబర్ 2 టైటిల్ 'ఓ..! సుకుమారి', ఆకట్టుకునే టైటిల్ పోస్టర్

రిలీజ్‌యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తమ తమ చిత్రాలు ప్రీ వెడ్డింగ్ షో, సంక్రాంతికి వస్తున్నాంతో బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరూ కలిసి ఓ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్‌లో రూపొందుతన్న చిత్రమిది. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'మన శంకరవరప్రసాద్ గారు' కోసం



మెగాస్టార్ చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు కోసం తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి విక్టరీ వెంకటేష్ మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ స్క్రీన్ షేర్ చేసుకోవడం ఫ్యాన్స్‌కి బిగ్గెస్ట్ ట్రీట్ కానుంది. తాజాగా విక్టరీ వెంకటేష్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని తెలియజేస్తూ.. సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టు పెట్టారు. మన శంకర వర ప్రసాద్ గారు సినిమా కోసం నా భాగం ఈరోజుతో పూర్తయ్యింది. ఇది ఎంతో అద్భుతమైన అనుభవం! నాకు ఎంతో ఇష్టమైన మెగాస్టార్ చిరంజీవి గారితో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది. ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఎంతోకాలంగా ఎదురుచూశాను. ఆ అవకాశాన్ని ఈ ప్రత్యేక మైన సినిమాతో ఇచ్చినందుకు డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు .మనం అందరం కలిసి 2026 సంక్రాంతిని థియేటర్స్‌లో ఘనంగా సెలబ్రేట్ చేద్దాం.2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ప్రేక్షకులు ముందుకు రానుంది.

# భారీ బడ్జెట్‌తో 'నాగబంధం'



యంగ్ హీరో విరాట్ కర్ణ, అభిషేక్ నామా దర్శకత్వం దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న పాన్‌ఇండియా ఎపిక్ మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నాగబంధంతో అలరించబోతున్నారు. నాగబంధం డివైన్, యాక్షన్, అద్భుతమైన విజువల్ ఫీస్ట్ తో ఒక మ్యాసీవ్ సినిమాటిక్ వండర్ గా రూపొందుతోంది. ప్రస్తుతం టీం నానక్‌రామగూడ లోని రామానాయుడు స్టూడియోలో గూస్‌బంప్స్ పుట్టించే క్లైమాక్స్ సీక్వెన్స్ చిత్రీకరిస్తోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించేందుకు మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారు. నాగబంధంలో నభా నటేష్ , ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తున్నారు, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ,బి.ఎస్. అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.నాగబంధం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల కానుంది. అభిషేక్ నామా క్రియేటివ్ విజన్, అద్భుతమైన నటీనటుల, టెక్నికల్ టీంతో రూపొందుతున్న నాగబంధం మైల్ స్టోన్‌గా నిలవనుంది,

# హారర్ థ్రిల్లర్ 'ఈషా'

**హార్ట్ వీక్‌గా ఉన్నవాళ్లు ఈసినిమా చూడొద్దు : బన్నీ వాస్, వంశీ నందిపాటి**



డిసెంబరు 12న ప్రపంచ వ్యాప్తంగా 'ఈషా' విడుదల ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుక రాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేవీల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా చిత్ర సమర్పకుడు ప్రముఖ నిర్మాత కేవీల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నిసినిమాలు చేసినా, నా ప్రతి సినిమా తొలిసినిమాలా భావిస్తాను. ఈషా దర్శకుడు శ్రీనివాస్ నాకు పదిహేను సంవత్సరాల నుంచి తెలుసు. సినిమా అంటే ఎంతో పాషన్ ఉన్న వ్యక్తి, ఎంతో ఓపిక, ప్రతిభ ఉన్న దర్శకుడు. 24 క్రాఫ్ట్స్‌పై పట్టు ఉన్న వ్యక్తి. వాసు, వంశీ నాకు సోదరుల లాంటి వారు. . ఆయన పెట్టుకున్న నమ్మకానికి తగినట్లుగానే ఈసినిమాను జనాల్లోకి తీసుకవెళ్లడానికి కృషిచేస్తాం. డిసెంబర్ 12న అందర్ని భయపెడుతున్నాం. మాకు ఈ సినిమాను విడుదల చేసే అవకాశం ఇచ్చిన దామోదర ప్రసాద్, నిర్మాతలకు నా థాంక్స్. మా సినిమా విజయంపై మరింత నమ్మకం పెరిగింది అన్నారు.

# కుంభమేళా ఫేమ్ మోనాలిసా 'లైఫ్' షూటింగ్ పూర్తి



కుంభమేళా ఫేమ్ మోనాలిసా కథానాయికగా నటిస్తున్న చిత్రం లైఫ్. సాయిచరణ్ హీరోగా వెంగమాంబ క్రియేషనర్స్ బేనర్ పై రూపొందుతున్న ఈ సినిమాకి శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్నారు. అంజన్న నిర్మిస్తున్నారు ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంది. త్వరలోనే రెండో షెడ్యూల్ ప్రారంభించనున్నారు మేకర్స్.ఈ చిత్రంలో సయాజీ షిండే, సీనియర్ నటుడు సురేష్, ఆమని, తులసి, రచ్చ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మురళీ మోహన్ రెడ్డి డీవోపీగా పని చేస్తున్నారు. సుకుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. బేబీ సురేష్ ఆర్ట్ డైరెక్టర్.



## పట్టుబిగించిన న్యూజిలాండ్

### వెస్టిండిస్‌పై 481 రన్స్ ఆధిక్యం

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ 3వ రోజు 481 పరుగుల ఆధిక్యాన్ని పెంచుకుంది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టుబిగించింది. టామ్ లాథమ్ (145), రచిన్ రవీంద్ర (176) భారీ శతకాలతో కదంతొక్కడంతో మూడో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి 481 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు స్కోర్ 4 వికెట్లు కోల్పోయి 417గా ఉంది. విల్ యంగ్ (21), బ్రేస్‌వెల్ (6) క్రీజులో ఉన్నారు. విండీస్ బౌలర్లలో రోచ్, షీల్డ్స్‌కు తలో 2 వికెట్లు దక్కాయి. అంతకు ముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 167 పరుగులకే ఆలౌట్ అయింది. చంద్రపాల్ (52), హోప్ (56) మాత్రమే అర్ధ సెంచరీలతో రాణించారు. జేకబ్ డఫీ 5 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను కుప్పకూల్చాడు. హెన్రీ 3, ఫౌల్క్స్ 2 వికెట్లు తీశారు. దీనికి ముందు న్యూజిలాండ్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే (231) ఆలౌట్ అయింది. కేన్ విలియమ్సన్ (52), బ్రేస్‌వెల్ (47) ఓ మోస్తరు స్కోర్లు చేయడంతో న్యూజిలాండ్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. విండీస్ బౌలర్లు తలా చెయి వేసి న్యూజిలాండ్‌ను తక్కువ స్కోరుకు పరిమితం చేశారు.




## రూట్ వీరోచిత సెంచరీ

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఆస్ట్రేలియా గడ్డపై తన టెస్టు సెంచరీ నిరీక్షణకు తెరదించాడు. గత 12 ఏళ్ల ప్రయత్నాన్ని ఎట్టకేలకు నెరవేర్చుకున్నాడు. యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా గురువారం ఆసిస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రూట్ సెంచరీతో చెలరేగాడు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన రూట్ జట్టు బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. ఓపెనర్ జాక్ క్రాలీతో కలిసి స్కోర్ బోర్డును పరుగులెట్టించాడు. ఈ క్రమంలో రూట్ 181 బంతుల్లో తన 40వ టెస్టు సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా ఇది అతడికి 59వ అంతర్జాతీయ సెంచరీ. యాషెస్ రెండో టెస్టు తొలి రోజు ఆటలో కంగారుల జట్టుపై ఇంగ్లండ్ పై చేయి సాధించింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 329 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో రూట్‌తో పాటు, ఆర్చర్ (32 నాటౌట్) ఉన్నాడు. వీరిద్దరూ పదో వికెట్‌కు 61 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. మిచెల్ స్టార్క్ నిప్పులు చెలరేగడంతో ఇంగ్లండ్ తొలి రోజే ఆలౌట్ అయినట్లు కన్పించింది. కానీ రూట్, ఆర్చర్ ఆఖరి వికెట్ కోల్పోకుండా పోరాడారు. ఆసిస్ బౌలర్లలో స్టార్క్ మరోసారి 6 వికెట్లు పడగొట్టగా, నసీర్, బోలాండ్ తలా ఒక వికెట్ సాధించారు.

### మహిళల వరల్డ్ కప్‌లో..

## భారత్ ఓటమి

### 1-3 తేడాతో జర్మనీ విజయం

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల ప్రపంచ కప్ 2025 లో భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. శాంటియాగోలో మహిళల ప్రపంచ కప్ క్యాంపెయిన్‌లో భారత హాకీ జట్టు తమ రెండో మ్యాచ్‌లో జర్మనీతో 1-3 తేడాతో ఓటమి పాలైంది. భారత్ తరఫున హీనా బానో (58వ నిముషం) ఏకైక గోల్ చేసింది. జర్మనీ తరఫున లీనా ఫ్రెరిచ్స్ (5), అన్నీకా స్కోన్‌హాఫ్ (52), మార్టినా రీసెనెగర్ (59) స్కోర్‌షీట్‌లో నిలిచారు. ఈ పోటీలో జర్మనీ తొలి గోల్స్‌లో భారత్‌ను వెనుకకు నెట్టి 5 వ నిమిషంలోనే పెనాల్టీ స్ట్రోక్‌ను అందుకుంది. లీనా ఫ్రెరిచ్స్ (5) జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ రెండవ క్వార్టర్‌లో సమం చేసే దిశగా భారత్ యత్నించింది. మరో పెనాల్టీ స్ట్రోక్‌తో, రెండవ అర్ధభాగం ముగిసే సమయానికి జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. తీవ్రమైన మూడు క్వార్టర్ల తర్వాత, ఆట వేగం కొద్దిగా తగ్గింది, చివరి క్వార్టర్‌లోకి అడుగుపెట్టే సమయానికి భారత్ 1 గోల్ చేసినా వెనుకబడి ఉంది. స్కోర్‌లను సమం చేసే గోల్ కోసం భారత ఆటగాళ్లు ప్రయత్నించి మరో పెనాల్టీ కార్నర్ నుండి దగ్గరగా వచ్చారు. కానీ గోల్ చేయలేకపోయారు. చివరికి అన్నీకా స్కోన్‌హాఫ్ (52) ట్యాప్‌ఇన్ చేయడంతో జర్మనీ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. సమయం ముగియడంతో, పెనాల్టీ కార్నర్ నుండి సకాలంలో గోల్‌ను గోల్‌గా మార్చిన హీనా బానో (58) సహాయంతో భారత్ స్పందించింది. అయితే, మార్టినా రీసెనెగర్ (59) జర్మనీ తరపున మూడో గోల్ చేయడంతో, ఈ పోటీలో జర్మనీకి మూడు పాయింట్లు లభించి విజయం సాధించింది.




ఆట




### ఇండియన్ టూర్ స్క్వాష్‌లో..

## సెమీస్‌కు భారత్

**న్యూఢిల్లీ:** ఇండియన్ టూర్ 4 స్క్వాష్‌లో నలుగురు భారతీయులు సెమీస్ చేరుకున్నారు. హెచ్‌సిఎల్ స్క్వాష్ ఇండియన్ టూర్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో మాజీ ప్రపంచ 10వ ర్యాంకర్ జోష్నా చిన్నప్ప ఈజిప్టు రెండవ సీడ్ నార్డిన్ గరాస్‌ను ఓడించింది. దీంతో నలుగురు భారతీయులు చివరి నాలుగు దశకు చేరుకున్నారు. ప్రస్తుత పురుషుల, మహిళల ఛాంపియన్లు వేలవన్ సెంథిల్‌కుమార్, అగ్రశ్రేణి అనాహత్ సింగ్ వరుస గేమ్‌ల విజయాలు నమోదు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. పురుషుల రెండవ సీడ్ వీర్ చోత్రాని నిష్క్రమించాడు. ప్రపంచ 46వ ర్యాంకర్ సెంథిల్‌కుమార్ శ్రీలంకకు చెందిన రవిందు లక్షి ని 11-7, 11-8, 11-7 తేడాతో ఓడించగా, ప్రపంచ 29వ ర్యాంక్‌లో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, భారత టాప్ సీడ్ జట్టుకు మొదటి రౌండ్ బైలు లభించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తమరా హోల్జ్‌బౌరోవా (చెక్ రిపబ్లిక్)ను 11-7, 11-7, 11-7 తేడాతో ఓడించింది. మహిళల మాజీ ప్రపంచ 10వ ర్యాంక్ క్రీడాకారిణి జోష్నా చిన్నప్ప, మహిళల ఆరో సీడ్ తన్వి ఖన్నా, పురుషుల రెండో సీడ్ వీర్ చోత్రాని కూడా చివరిఎనిమిది స్థానాల్లోకి ప్రవేశించిన ఇతర భారతీయులుగా ఉన్నారు.

## ఇద్దరి వల్లే భారత్‌కు ఓటమి

### చెత్త ఫీల్డింగ్.. లోయరార్డర్ బ్యాటింగ్ విఫలం

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండో వన్డేలో టీమిండియా ఓటమిని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. 358 పరుగుల భారీ స్కోర్ చేసిన తర్వాత కూడా ఓడిపోవడం ఏంటని మండిపడుతున్నారు. విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమై శతకాలతో చెలరేగినా, తొలి వన్డే కంటే 9 పరుగులు అదనంగా చేసినా విజయం దక్కకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్యూ ఫ్యాక్టర్‌తో పాటు లోయరార్డర్ బ్యాటింగ్ వైఫల్యం, చెత్త ఫీల్డింగ్, టాస్ ఓడిపోవడం టీమిండియా ఓటమికి ప్రధాన కారణాలని బిసిసిఐ విశ్లేషించింది. ఇందుకు స్పిన్ ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లపై విమర్శలు కురుస్తున్నాయి. చివర్లో ఈ ఇద్దరూ దూకుడుగా ఆడి పరుగులు చేయకపోవడం వల్లే టీమిండియా ఓడిపోయింది. జడేజా, సుందర్ దూకుడుగా ఆడి ఉంటే భారత్ 380, 400 పరుగుల లక్ష్యం నమోదు చేసేదని అప్పుడు భారత విజయవకాశాలు మెరుగయ్యేవి.. అలాగే పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా లేకపోవడం టీమిండియాకు నష్టం చేసింది. 39 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ 3 వికెట్లకు 284 పరుగులతో బలమైన స్థితిలో నిలిచింది. భారత బ్యాటింగ్ జోరును చూసి ఈజీగా 400 పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే చివరి 11 ఓవర్లలో భారత్ కేవలం 74 పరుగులు మాత్రమే చేసింది. ఫినిషర్ పాత్ర పోషించాల్సిన జడేజా 27 బంతుల్లో 24 పరుగులే చేశాడు. వాషింగ్టన్ సుందర్ 8 బంతుల్లో 1 పరుగే చేసి వెనుదిరిగాడు. రాహుల్ ఒక్కడే 43 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జడేజా కూడా అతనికి సహకారం అందించి ఉంటే భారత్ 20, 30 పరుగులు అదనంగా చేసి ఉండేది. లోయార్డర్ వైఫల్యం ఓటమికి కారణమైంది. లోయరార్డర్‌లో ఆడింది జడేజా, సుందర్‌లు మాత్రమే. ఈ మ్యాచ్‌లో విపరీతమైన మంచు ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం చాలా కష్టంగా మారింది. దీంతో అంపైర్లు బంతిని మార్చారు. ఇక టాస్ కీలక పాత్ర పోషించింది. కోహ్లీ, రుతురాజ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. మంచి టెంపో అందించారు. అయినా టాస్ ఓడటం, ఫీల్డింగ్‌లో కూడా తప్పిదాలు చేయడం, కొన్ని పరుగులును ఆపలేకపోవడం కూడా మరికొన్ని కారణాలుగా ఉన్నాయి.



## యుఎఇ నుంచి భారత్‌కు భారీ జమలు!

**అబూదాబి, డిసెంబరు 4:** డాలరుతో రూపాయి చెలామణి గణనీయంగా పతనం కావడంతో గల్ఫ్‌దేశాల్లోని భారతీయులు స్వస్థలాలకు నగదు జమలు ఒక్కసారిగా పెంచేసారు. మారకంలో రూపాయిలు ఎక్కువ స్తుండటంతో ప్రముఖ గల్ఫ్ దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచే ఎక్కువ జమలు అందుతున్నాయి. భారత రూపాయి విలువలు భారీగా పతనం కావడంతో, అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే డబ్బు (రెమిటెన్స్‌లు) ఏకంగా మూడింతలు పెరిగినట్లు గల్ఫ్‌పత్రిక ఒకటి వెల్లడించింది. ప్రస్తుతం ఒక యుఎఇ దిర్హామ్‌కు 24.5 భారత రూపాయల మారకం విలువ లభిస్తుండటంతో, ఇదే సరైన సమయమని భావించి ఎన్నారైలు పెద్ద మొత్తంలో డబ్బు పంపుతున్నారు. యుఎఇ కరెన్సీ అయిన దిర్హామ్‌ను రూపాయితో మార్చుకున్నప్పుడు గతంలో కంటే ఎక్కువ మొత్తం చేతికి వస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని అక్కడి భారతీయులు చెబుతున్నారు. షార్జాలో నివసించే ఆరిఫ్ ఖాన్ అనే వ్యక్తి మాట్లాడుతూ, ప్రతినెలా 1,200 నుంచి 1,500 దిర్హామ్‌లు పంపేవాడినని, కానీ రూపాయి పతనం కారణంగా ఈసారి 4,500 దిర్హామ్‌లు పంపినట్లు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయివిలువ రికార్డు కనిష్ఠా నికి పడిపోయింది. విదేశీ పెట్టుబడులు వెనక్కివెళ్లడం, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితివంటి కారణాలతో రూపాయి బలహీనపడుతోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో రూపాయి విలువ 28 పైసలు క్షీణించి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి చేరింది. ఈ పతనం మరికొంత కాలం కొనసాగవచ్చని, రూపాయి విలువ 91 మార్కునుకూడా తాకే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.




## కొనసాగుతూనే ఉన్న రూపాయి పతనం!

**ముంబయి, డిసెంబరు 4:** అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ పతనం కొనసాగుతూనేఉంది. ముందురోజు చరిత్రలో తొలిసారిగా 90 మార్కును దాటిన రూపాయి, ఇవాళ్టి ట్రేడింగ్‌లో మరో 22 పైసలు నష్టపోయి మరింత బలహీనపడింది. గత ముగింపు 90.19తో పోలిస్తే, గురువారం ఉదయం 90.41 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐలు) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి వరుసగా పెట్టుబడులను ఉపసంహరించుకోవడం, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం వంటి కారణాలు రూపాయిపై తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయని మార్కెట్ నిపుణులు అంచనావేసారు. బుధవారం ఒక్కరోజే ఎఫ్ఐఐలు రూ. 3,692 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇదే సమయంలో దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు (డీఐఐలు) రూ. 4,730 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. రూపాయి విలువ ఇంతలా పడిపోతున్నప్పటికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఇప్పటివరకు పెద్దగా జోక్యం చేసుకోకపోవడం కూడా పతనానికి ఒక కారణంగా కనిపిస్తోంది. రాబోయే ద్రవ్యపరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ ఈ విషయంపై దృష్టి సారించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. స్వల్ప కాలంలో ప్రతికూలతలు ఉన్నప్పటికీ, దేశంలో బలమైన ఆర్థిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం, కంపెనీల ఆదాయాలు మెరుగుపడటం వంటి సానుకూల అంశాలు మధ్యకాలంలో మార్కెట్‌కు మద్దతుగా నిలుస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

### ఐటిషేర్ల కొనుగోళ్ల మద్దతు..



**ముంబయి, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు నాలుగు రోజుల వరుస నష్టాలనుంచి రికవరీ అయ్యాయి. గురువారం జరిగిన ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు, అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడటం మార్కెట్లకు కలిసొచ్చింది. శుక్రవారం వెలువడనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయం నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో లాభాలు పరిమితంగానే ఉన్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 158.5 పాయింట్లు లాభపడి 85,265.32 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 47.75 పాయింట్లు పెరిగి 26,033 వద్ద ముగిసింది. సెక్టార్ల వారీగా చూస్తే నిఫ్టీ ఐటీ సూచీ అత్యధికంగా 1.4 శాతం లాభపడింది. రియల్టీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, ఫార్మా రంగాలు కూడా రాణించాయి. మరోవైపు, నిఫ్టీ మీడియా సూచీ 1.45శాతం నష్టపోయింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. బ్రాడర్ మార్కెట్లలో మాత్రం బలహీనత కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 స్వల్పంగా నష్టపోగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.24 శాతం క్షీణించింది. సెన్సెక్స్ షేర్లలో టిసిఎస్, భారత్ ఎలక్ట్రానిక్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధానంగా లాభపడగా రిలయన్స్ ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్ నష్టపోయాయి. ఇక ఫారెక్స్ మార్కెట్లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 28 పైసలు బలపడి 89.91 వద్ద ట్రేడ్ అయింది. ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై కొత్త ఆశలతో ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించిందని విశ్లేషకులు తెలిపారు.




## సిబ్బంది కొరతతో 170కిపైగా ఇండిగో సర్వీసులు రద్దు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** దేశంలోని అతిపెద్ద బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగోకు సిబ్బందికొరత కారణంగా సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గురువారం కూడా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో పెద్ద సంఖ్యలో విమానాలను రద్దు చేయడంతో వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో ఇండిగో కార్యకలాపాలు స్తంభించాయి. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరాల్సిన 30కి పైగా విమానాలు, హైదరాబాద్‌లో సుమారు 33 విమానాలు రద్దయ్యాయి. నేడు దేశవ్యాప్తంగా 170కిపైగా ఇండిగో విమానాలు రద్దయినట్లు తెలుస్తోంది. అవకాశం ఉంది. ముందురోజు కూడా నాలుగు ప్రధాన నగరాల్లో కలిపి దాదాపు 200 సర్వీసులను నిలిపివేశారు. విమానాల రద్దుపై స్పందించిన ఇండిగో సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగిందని అంగీకరిస్తూ, ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఊహించని కార్యాచరణసవాళ్లు, సాంకేతికలోపాలు, శీతాకాలం షెడ్యూల్ మార్పులు, సిబ్బంది రోస్టరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలు కారణాలు తమ కార్యకలాపాలపై ప్రభావం చూపాయని తెలిపింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రాబోయే 48 గంటల పాటు షెడ్యూళ్లలో సర్దుబాట్లు చేస్తున్నామని, త్వరలోనే సేవలను సాధారణ స్థితికి తీసుకొస్తామని పేర్కొంది. విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) రంగంలోకి దిగింది. విమానాల రద్దుకు గల కారణాలపై పూర్తి నివేదిక సమర్పించాలని, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించాలని ఇండిగోను ఆదేశించింది. నవంబర్ నెలలో ఏకంగా 1,232 విమానాలను ఇండిగో రద్దు చేసినట్లు డీజీసీఏ తెలిపింది. వీటిలో 755 విమానాలు సిబ్బంది కొరత, ఎఫ్‌డిటిఎల్ నిబంధనల వల్లే రద్దయ్యాయని పేర్కొంది. 84.1 శాతంగా ఉన్న ఇండిగో ఆన్ టైమ్ పనితీరు నవంబరుకు 67.7 శాతానికి పడిపోయింది.




## 341% రిటర్నులు తెచ్చిన గోల్డ్‌బాండ్స్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పసిడిబాండ్లలో పెట్టుబడులు పెట్టినవారికి ఇటీవలి కాలంలో పెరుగుతున్న పసిడిధరలు కనకవర్షం కురిపిస్తోంది. 8 ఏళ్లక్రితం పసిడిబాండ్లు కొన్నవారికి రికార్డుస్థాయి లాభాలు అందించాయి. రిడింప్షన్‌కు వచ్చిన అన్నిబాండ్లదీ అదే తీరులోఉంది. 2017 డిసెంబరు 4న జారీచేసిన 2017-18 సిరీస్-10కు సంబంధించిన తుది రిడింప్షన్ ధరను ఆర్బీఐ ప్రకటించింది. అప్పట్లో పెట్టుబడి పెట్టినవారికి 341శాతం రిటర్నులు వచ్చాయి. ఈ సిరీస్ బాండ్లు 2017 నవంబరు 27,28 తేదీల్లో కొనుగోలుకుతెచ్చారు. డిసెంబరు 4తేదీని సెటిల్‌మెంట్‌తేదీగావెల్లడించారు అప్పట్లో గ్రాము బంగారంధర రూ.2961గా నిర్ణయించారు. ఎనిమిదేళ్ల కాలపరిమితి పూర్తికావడంతో తాజాగా మెచూరిటీకి వచ్చిన ఈ బాండ్లు భారీ రిటర్నులు తెచ్చాయి. 999స్వచ్ఛత కలిగిన గ్రాము బంగారం రూ.12,820గా నిర్ణయించింది. కొనుగోలు ధరను మినహాయిస్తే ఒక్కో గ్రాముపై రూ.9901 రిటర్నులువచ్చాయి. అప్పట్లో రూ.1లక్ష పెట్టుబడిపెడితే వారికి ఇపుడు రూ.4.41 లక్షలు అవుతున్నది. భౌతికంగా బంగారం కొనుగోళ్లను తగ్గించే లక్ష్యంతో 2015 నవంబరులో కేంద్రం ఈ గోల్డ్‌బాండ్‌స్కీం తెచ్చింది. కాలపరిమితి 8 ఏళ్లు.గ్రాముధర నిర్ణయించేందుకు రిడెంప్షన్ ముందు వారం చివరిమూడు రోజులు ఇండియా బులియన్ అండ్ జ్యూయెలర్స్‌అసోసియేషన్ సగటుధరను పరిగణనలోనికి తీసుకుంటారు.

## అత్యంత సురక్షిత బ్యాంకుల్లో ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ!

### జాబితాను ప్రకటించిన రిజర్వుబ్యాంకు




**ముంబయి, డిసెంబరు 4:** ప్రస్తుతం ఆర్థికసంవత్సరంలో అత్యంత సురక్షితంగా పనితీరుకనబరిచిన బ్యాంకుల జాబితాను ప్రకటించింది. మరోసారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ ఈ జాబితాలో చోటుసాధించాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకులుగా దీనిని ఆర్బీఐ ధ్రువీకరించింది. అంటే వీటినే అత్యంత సురక్షితమైన బ్యాంకులుగా గుర్తించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవని ఎలాంటి వైఫల్యాలు సంభవించినా,సమస్య తలెత్తినా అప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపించగలదు. ఈ బ్యాంకుల స్థిరత్వం నిర్ధరించేందుకు, ఆర్థిక పరంగా అన్ని ఆటంకాల్ని తట్టుకునేందుకు రెగ్యులేటరీ నిబంధనలు కూడా వీటిల్లో కాస్త కఠినంగానే ఉంటాయి. 2014లో తొలిసారిగా ఆర్బీఐ ఈ డీసిబ్ ఫ్రేమ్‌వర్క్ ప్రవేశపెట్టింది. 2015 నుంచి దేశంలోని కీలక సంస్థల్ని గుర్తిస్తూ వస్తోంది. బ్యాంకుల నుంచి సేకరించిన డేటా ఆధారంగా దీనిని ఆర్బీఐ రూపొందిస్తుంటుంది. మొదటిసారిగా ఇందులో ఎస్బీఐనే అదే సంవత్సరం చేరింది. తర్వాత 2016లో ఐసిఐసిఐ బ్యాంక్ చేరింది. 2017లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఈ లిస్టులో చేరింది.

ఇవి అధిక స్థాయి మూలధనాన్ని కలిగి ఉండాలి. ఇంకా ప్రత్యేకంగా అదనపు కామన్ ఈక్విటీ టైర్ 1 (సిఇటి1) మూలధనం నష్టాల్ని సమర్థంగా నిర్వహించేందుకు, రిస్క్‌ను తట్టుకునేందుకు ఉండాలి. అంటే సురక్షిత బ్యాంకులుగా ఉండాలంటే ఎలాంటి ఆర్థిక పర ఇబ్బందులు లేకుండా తగినంత మూలధనం కలిగి ఉండాలి. ఈ సిఇటి 1 ను బట్టే ఆర్థిక ఒత్తిళ్లను తటుకోగలిగి సురక్షితమైనవా కావా అనేది తెలుస్తుంది. ఆర్బీఐ డేటా ప్రకారం ఎస్బీఐ 0.80 శాతంతో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 0.40 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.20 శాతంతో ఉంది. ఇక ఈ బ్యాంకులే అత్యంత సురక్షితమైనవిగా నమ్మొచ్చు. దాని ప్రకారమే ఆ బ్యాంకుల్లో డబ్బు దాచొచ్చా వద్దా అనేది నిర్ణయించుకోవాలి. ఈ బ్యాంకులకే దేశవ్యాప్తంగా ఎక్కువగా కస్టమర్లు ఉంటారని చెప్పొచ్చు. కొన్ని బ్యాంకులు దివాలా తీస్తుంటాయి. అప్పుడు డబ్బు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.